

గమ్మ గణపతి



కొలువుదీరిన గణనాథుడు

- మధ్య పేజీల్లో

www.andhrajyothy.com viziayanagaram

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16

విజయనగరం

ఆదివారం 27 ఆగస్టు 2017

వేధింపుల మంటల్లో...



కాలిపోతున్న రాజేశ్వరి

- పెళ్లైన ఆరునెలలకే!
- అత్తింట కోడలి అనుమానాస్పద మృతి
- నెల్లిమర్లలో దారుణం

ఆనందంగా ఆరు నెలల కాపురం సాగకుండానే నవ వధువు అగ్ని కీలల్లో మసైపోయింది. అత్తింటి ఆరిళ్లకు బలైపోయింది. కన్నవారింటి నుంచి అత్తింట అడుగుపెట్టిన రెండు గంటల్లోనే కానరానిలోకాలకు తరలిపోయింది. వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడిందా... లేక అత్తింటి వారే హత్య చేసి కాల్చి వేశారా అన్నది తేలాల్సి ఉంది. ఈ దారుణ సంఘటన నెల్లిమర్లలో శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.



14

భర్తతో రాజేశ్వరి (ఫైల్)



దాలమ్మ మృతదేహాన్ని తెస్తున్న గ్రామస్థులు

బడుగులపై పిడుగు



సన్యాసినాయుడి మృతదేహం, చనిపోయిన పాడి గేదె

- ఎల్.కోట, జామి మండలాల్లో ముగ్గురి దుర్మరణం
- పొలం పనుల్లో ఉండగా సంభవించిన ప్రమాదాలు
- శోక సంద్రంలో మూడు గ్రామాలు

బడుగుజీవిపై పిడుగు పడింది. పొలం పనుల్లో ఉండగా కుప్పకూలిపోయేలా చేసింది. చినుకు రాలకుండానే ఒకచోట, భారీ వర్షంతో మరో రెండుచోట్ల పడిన పిడుగులు మూడు నిండు ప్రాణాలను బలిగొన్నాయి. వీరితో పాటు ఓ మూగజీవి కూడా పిడుగుపాటుకు మృత్యువాత పడింది. జిల్లాలోని లక్కవరపుకోట, జామి మండలాల్లో శనివారం మధ్యాహ్నం ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి.

(లక్కవరపుకోట/జామి)

బడుగులపై పిడుగుల వర్షం పడుతోంది. రెండురోజుల కిందట లక్కవరపుకోట మండలం ఖాసాపేటలో ఇద్దరు, శృంగవరపుకోట మండలంలో ఒక రైతును బలితీసుకున్న పిడుగులు మరోసారి శనవారం అన్నదాతపై మృత్యు పంజాను విసిరాయి. దీంతో లక్కవరపుకోట మండలం ఖాసాపేటలో బాడిత బోయిన ఎర్నాయుడు (46) కుర్మవరంలో కెల్ల దాలమ్మ(54)తో పాటు జామి మండలం కలగాడకు చెందిన బాదిరెడ్డి సన్యాసినాయుడు (51), పాడిగెదె మృతిచెందాయి. లక్కవరపుకోట మండలం ఖాసాపేటకు చెందిన వ్యవసాయ కూలీ బాడితిబోయిన ఎర్నాయుడు, భార్య దేవుడమ్మ, ఇద్దరు కుమార్తెలు తిరుమల, - మిగతా 14 లో



ఎర్నాయుడు మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబసభ్యులు

సెస్.. తుస్

- గ్రంథాలయాలకు పంచాయతీల నుంచి అందని సాయం
- జిల్లాలో పదేళ్లుగా ఇదే పరిస్థితి
- దైవాధీనంగా మారిన నిర్వహణ



జిల్లా గ్రంథాలయం

యువతలో జ్ఞాన సముపార్జనకు దోహదం చేస్తూ చక్కని భవితకు మార్గం చూపాల్సిన గ్రంథాలయాలు బిక్కుబిక్కుమంటున్నాయి. నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రభుత్వం సాయం అంతంతమాత్రంగా ఉండడంతో మొక్కుబడిగా నడుస్తున్నాయి. వీటి ఆర్థిక పరిపుష్టి కోసం ప్రభుత్వం పంచాయతీల నుంచి ఎనిమిది శాతం సెస్ వసూలు చేయాలని ఏళ్లుగా చెబుతోంది. అయితే ఎక్కడా అమలు జరిగిన పరిస్థితి లేదు. వెరసి జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాలు పేరుకే అన్నట్టు నడుస్తున్నాయి.

(విజయనగరం, ఆంధ్రజ్యోతి)

విజ్ఞాన భాండాగారాలుగా విలసిల్లాల్సిన గ్రంథాలయాలు ఆర్థిక సమస్యలతో బిక్కుబిక్కుమంటున్నాయి. పుస్తకాల కొరత, మౌలిక సౌకర్యాల లేమితో దైవాధీనంగా మారాయి. చదువుకునేందుకు వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. పదేళ్లుగా చాలీచాలని నిధులతో - మిగతా 14 లో



ఉత్తమంగా రాణించండి

- క్రీడాకారులకు జడ్పీ చైర్‌పర్సన్ స్వాతీరాణి పిలుపు
- కొత్తవలసలో హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం

16




కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలకు హాజరైన వారినుద్దేశించి మాట్లాడుతున్న ఏయూ వీసీ నాగేశ్వరరావు. చిత్రంలో 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

మన సంస్కృతిలో భాగం కన్యాశుల్కం

మహాకవి గురజాడను స్మరించిన సాహితీలోకం

విశాఖలో ఘనంగా ప్రారంభమైన 'కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలు'

విశాఖపట్నం, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): నూటపాతికేళ్లు గడిచినా తరగని ఆదరణ ఆ నాటకం సొంతం. తెలుగువారి నరనరాల్లో జీర్ణించుకున్న 'కన్యాశుల్కం' తెలుగు సంస్కృతిలో ఓ భాగం అయిపోయింది. దీనికి ఓ చారిత్రక గౌరవాన్ని కల్పిస్తూ ఏపీ భాషా, సాంస్కృతిక శాఖ, మొజాయిక్ సాహిత్య సంస్థ సంయుక్తంగా 'కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలను' శనివారం విశాఖలోని ఏయూ ప్లాటినమ్ జూబ్లీ హాల్‌లో ఘనంగా ప్రారంభించారు. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన సాహితీవేత్తలు గురజాడ గొప్పతనాన్ని.. ఆయన సాహిత్య విలువలను ప్రస్తావిస్తుంటే.. తెలుగువాడిగా పుట్టినందుకు గర్వపడుతున్నాననే భావం అనేకమంది సభికుల్లో ప్రస్ఫుటించింది. భావితరాలను, నేటి సమాజాన్ని 125 ఏళ్ల కిందటే ఆవిష్కరించిన ఆయన మేధస్సును ప్రతిఒక్కరూ కొనియాడారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా పలు సదస్సులు నిర్వహించారు.

తొలిరోజు ప్రారంభ సభను ఏయూ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు గురజాడకు పూలమాల వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాస్తవికత కంటే లోతైన భావం కన్యాశుల్కంలో ఉందన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో పలువురు రచయితలు కన్యాశుల్కం గురించి తమ స్పందనలు తెలియజేశారు.

తులనాత్మక పరిశోధన పత్రాలు 9842



ఆచార్య మృణాళిని

ఈ సదస్సులో భాగంగా తులనాత్మక పరిశోధన పత్రాలను పలువురు ప్రవేశపెట్టారు. ఆచార్య మృణాళిని 'పలుకులు పోకడలు' అనే అంశంపై ప్రసంగించారు. గురజాడ రచనలు జాతీయస్థాయి గుర్తింపు తెచ్చుకునేలా ఇప్పటికే కేంద్ర సాహిత్య అకాడమీ దృష్టికి తీసుకువెళ్లినట్టు పేర్కొన్నారు. ఆయన రచనలతో కూడిన 400 పేజీల పుస్తకానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఒక పాత్ర మాట్లాడుతుంటే ఏం వుంటాయో.. వాటి గురించి ఆమె అందరినీ ఆకట్టుకునేలా వివరించారు. అదేవిధంగా కొయిలాడ బాబు గురజాడ గొప్పతనాన్ని సభకు వివరించారు. ఒరియా-తెలుగు తులనాత్మక పత్రాన్ని అనిమేశ్ మహాపాత్ర ప్రవేశపెట్టి సభలో వినిపించారు. మరో రచయిత పేరి రవికుమార్ సంస్కృతాంధ్ర సూక్తి మూలాలపై చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. నాటకంలోని సూక్తుల మూలాలను వివరించిన తీరు సభికుల మన్ననలు అందుకుంది. వీటిన్నింటినీ తప్పకుండా అచ్చు వేయించాలని రచయితలు కోరారు.

దూరదర్శన్‌లో ప్రసారం కావాలి

-చాగంటి తులసి, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత



ప్రజల బతుకుని... ప్రజల కోసం రాసిన నాటకం అది. ఆ పాత్రలు మనవే కాబట్టి 'నిన్ను నువ్వు చూసుకో..' అంటుంటాయి. ప్రజాస్వామికంగా అప్పటినుంచి మనం మారకపోవడం వల్లే నేటికీ అంతటి ప్రభావం చూపగలుగుతోంది ఈ నాటకం. గురజాడ వంటి మహానుభావుడిని జాతీయ రచయితగా నిలబెట్టలేకపోవడం దురదృష్టకరం. ఈ నాటకాన్ని హిందీలో విస్తృతం చేయాలి. ఆ బాధ్యత ఇక్కడకు వచ్చిన రచయితలపై వుంది. అక్కడి సాధారణ ప్రజలకు చేరువ చేయడం లక్ష్యం కావాలి. ప్రేమ్‌చంద్ పరిశోధన కేంద్రాన్ని ఆయన ఊళ్లోనే పెట్టారు. ఇక్కడా పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. దూరదర్శన్‌లో కన్యాశుల్కం నాటకాన్ని హిందీలో ప్రసారం చేయగలిగితే నాకంటే.. ఆనందించే వ్యక్తి మరొకరు వుండరు. అప్పుడు ఆయన కోసం మనం చేస్తున్న కృషికి ఫలితం దక్కినట్టు అవుతుంది. అధ్యయన కేంద్రానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి.

ఊటబావిలాంటిది..



ఈ కార్యక్రమం ఓ చారిత్రక అవసరం. కన్యాశుల్కం చరిత్రలో... తెలుగు సంస్కృతిలో ఓ భాగమైపోయింది. ఆయన భాష నేటికీ పలుకుతున్నారు. ఇన్నేళ్లైనా గురజాడ రచించిన నాటకం సజీవంగా వుం దంటే.. ఆయన రచనలోని గొప్పతనాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయన సృష్టించిన పాత్రలు, డైలాగులు నేటికీ సమాజాన్ని ప్రభావితం చేస్తూనే వున్నాయి. కథ అడ్డం తిరిగింది, తాంబూలాలు ఇచ్చేశాం.. తన్నుక చావండి.. వంటివి నిరంతరం వినిపిస్తూనే వున్నాయి. అగ్రహార జీవితాకు ప్రతీకగా కన్యాశుల్కం వుంటుంది. అదొక ఊటబావి లాంటిది. ఎంత వెతికినా ఇంకా కొత్త అర్థాలు, భావాలు స్ఫురిస్తూనే వుంటాయి.

-ఎల్ఆర్ స్వామి, సాహితీవేత్త

వందశాతం లక్ష్యాన్ని సాధించారు



తన రచనల ద్వారా అనుకున్న లక్ష్యాన్ని నూరు శాతం పొందగలిగిన మహా రచయిత గురజాడ అప్పారావు. అందరిలాగే ఆయన రచనలు నన్నెంతగానో ప్రభావితం చేశాయి. ఒకముక్కలో చెప్పాలంటే ఆయన రచనలకు ప్రభావితం కానివారుండరు. కన్యాశుల్కం ఎందుకు రాయాల్సి వచ్చిందనే ప్రశ్న వెదుక్కుంటూ వెళ్లిన నాకు ముందు మాటలో దాని అర్థం దొరికింది.

ఐదేళ్ల లోపు, పుట్టని పిల్లలకు సైతం కన్యాశుల్కం కింద లెక్కకట్టిన వైనం వల్ల ఆ దురాచారాన్ని పారద్రోలేందుకు నడుం బిగించారనిపించింది. అలాగే వ్యవహారిక భాష ఆయన నుంచే విస్తృతంగా వాడుకలోకి వచ్చింది. ఏం ఉద్దేశించి రాశారో వాటిని నూరు శాతం సాధించిన కవి ప్రపంచంలో ఆయన తప్ప మరొకరు లేరు.

-ఆకెళ్ల రవిప్రకాశ్, జీసీసీ ఎండీ, రచయిత

శబ్దశక్తి వున్న కవి గురజాడ



చిన్నతనంలో కన్యాశుల్కం చదివా. కానీ ఇరవై ఏళ్లు ఎవరూ ఆయన గొప్పతనాన్ని పట్టించుకోలేదు. చాలా తొందరగా కన్యాశుల్కం కనుమరుగైందని చెప్పాలి. చెడును అంతమొందించేవాడు కవి. జీవితంలో అన్ని సందర్భాలకు సరిపోయే రచన కన్యాశుల్కం ద్వారా గురజాడ చేశారు. అందులోని పాత్రలు సృష్టించినవి కావు. శబ్దశక్తి వున్నవి. అందుకే ఇన్నేళ్లైనా చెక్కుచెదరలేదు. నేటి తరానికి ప్రభుత్వం వాటిని అచ్చువేసి నామమాత్రపు ధరకు అందివ్వాలి. అన్ని భాషల్లోకి అనువదించాలి. ఏయూలో ఓ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. సాహిత్య ప్రపంచంలో కన్యాశుల్కం, మహాప్రస్థానం ఈ రెండే గొప్పవి. మంచి చేసేవాడిని చూసి వాడికి వెర్రి అంటారు. కానీ పట్టించుకోకూడదు. ఇప్పటికైనా గురజాడ కోసం విశేష కృషి చేస్తుండడం అభినందనీయం.

-రచయిత, కడియాల రామమోహన్‌రాయ్

రచనల్లో వివక్ష తగదు



ఏ రచయితైనా తనకు తెలిసిన తన ప్రాంతానికి చెందిన దాన్ని బలంగా రాయగలడు. అలాంటి రచనల పట్ల వివక్ష చూపడం ఎంతవరకు సమంజసం? అది సరైన తీరు కాదు. సమాజ హితం కోసం చేసే రచనలను ఓన్ చేసుకుంటేనే జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేరుతాయి. కన్యాశుల్కం ప్రభావం నేటికీ ముస్లిం సమాజంలో వుంది. మెహర్ రూపంలో అరబ్ షేక్‌లకు చిన్నపిల్లలనిచ్చి పెళ్లి చేస్తున్నారు. దానిని సంస్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

-సలీం, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత

నాటి సమస్యలకు ప్రతిరూపమే కన్యాశుల్కం

రెండో సదస్సులో డాక్టర్ తూమాటి సంజీవరావు

భాషను సుసంపన్నం చేసుకోవాలి : అబ్దుల్ వాహెద్

విశాఖపట్నం, ఆగస్టు 26, (ఆంధ్రజ్యోతి): నాటి సమాజంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలకు ప్రతిరూపమే 'కన్యాశుల్కం' అని ప్రముఖ రచయిత డాక్టర్ తూమాటి సంజీవరావు అన్నారు. గురజాడ కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలను విశాఖలోని ఏయూ ప్లాటినమ్ జూబ్లీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించారు. మొదటి రోజు రెండో సదస్సుకు అధ్యక్షత వహించిన సంజీవరావు మాట్లాడుతూ అప్పటి సమాజంలో ప్రధానంగా ఉన్న సమస్యలను, నాటి పరిస్థితులను, భవిష్యత్ పరిణామాలను ఊహిస్తూ అద్భుతంగా కన్యాశుల్కం నాటకాన్ని గురజాడ అప్పారావు తీర్చిదిద్దారన్నారు. అదే సమయంలో వ్యవహారికి భాషను సృష్టించాలన్న ఉద్దేశంతోనే ఈ నాటకంలో జొప్పించారన్నారు. సాహిత్య, స్వరూప, స్వభావాలను తెలుసుకోవడానికి నాటకమే కీలకమన్న విషయాన్ని ఈ నాటకం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. వ్యవహారిక భాషతోనే సాధారణ ప్రజల్లోకి తీసుకెళ్లగలమన్న విషయాన్ని ఆయన ముందే గ్రహించారన్నారు.

ప్రముఖ రచయిత అబ్దుల్ వాహెద్ కన్యాశుల్కంలో ఉర్దూ పదాలపై పత్ర సమర్పణ చేసి మాట్లాడారు. సంతలో సామాన్లు అన్న పదం నుంచే కన్యాశుల్కంలో ఉర్దూ పదాలు మొదలయ్యాయన్నారు. కిరస్థానం వంటి అనేక పదాలు ఉర్దూ నుంచి తీసుకున్నవేనన్నారు. భాషను భాషగానే భావించి వినియోగించుకోవాలన్న విధానానికి గురజాడ ఆజ్యం పోశారన్నారు. ఎన్ని పదాలనైనా చేర్చుకోగలిగే అన్నింటినీ చేర్చుకుని భాషను సుసంపన్నం చేసుకోవాలన్నారు. వివిధ సముదాయాల మధ్య సత్సంబంధాలకు భాష ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ఆ రోజుల్లోనే గురజాడ ఇటువంటి విధానానికి ఆజ్యం పోశారన్నారు. గుజరాత్-తెలుగు తులనాత్మకపత్రం సమర్పించిన మహేశ్ చంపక్‌లాల్ మాట్లాడుతూ 1888లో కన్యావిక్రయ పేరుతో ఆనాటి రోజుల్లో ప్రధానంగా ఉన్న చిన్నారుల వివాహాలపై కేశవలాల్ హరి విఠల్‌దాస్ రాశారన్నారు. వృద్ధులకు చిన్నారులను విక్రయించి వివాహం జరిపించడంపై ఆయన అందులో తన వాగ్బాణాలను ఎక్కుపెట్టారన్నారు. కన్యాశుల్కం నాటకాన్ని ఇతర భాషాల్లోకి అనువదించేటప్పుడు అదే రిథమ్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు మాట్లాడుతూ ఆధునిక సాంస్కృతిక, సాహిత్య భావజాలం పరిచయమయ్యాక గురజాడ అందుకున్నారన్నారు. అధునికత వేయబోయే వెర్రితలలను కూడా ఆయన ముందుగానే గ్రహించి వాటిని కూడా కన్యాశుల్కంలో సవివరంగా ప్రస్తావించారన్నారు. గురజాడ ఆధునికతను అర్థం చేసుకోకపోవడం వల్ల కొంతమంది ఆయనపై విమర్శలు చేశారన్నారు. వ్యవస్థలో మార్పు రానంత వరకు ఎంతకాలమైనా కన్యాశుల్కం బతికే ఉంటుందన్నారు. గుండాన జోగారావు మాట్లాడుతూ కొత్తతరం రచయితలపై గురజా డ ప్రభావం ఎంతగానో ఉందన్నారు. రచయిత మంచి పాఠకుడిగా ఉండాలన్నది ఆయన కథల్లో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వీఎస్ఆర్ఎస్ సోమయాజులు మాట్లాడుతూ వ్యవహారిక భాషా వికాసానికి గిడుగు, గురజాడ, కందుకూరి వంటివారు ఎంతగానో ప్రయత్నించారన్నారు. నవయుగ వైతాళికుడు అన్న గౌరవాన్ని పొందడం సాధారణ విషయం కాదన్నారు. వ్యవహారిక భాషను తల్లితో పోల్చిన ఏకైక వ్యక్తి గురజాడ అని కొనియాడారు. అభివృద్ధికి, సామాజిక చైతన్యానికి వేగుచుక్కగా గురజాడ చరిత్రలో నిలిచిపోతారన్నారు. డాక్టర్ శిరీషకుమార్ మాట్లాడుతూ సామాజిక సమస్యలను కన్యాశుల్కం నాటకంలో ఎత్తిచూపడమే కాకుండా, భవిష్యత్ మార్పులను కూడా అందులో చూపించారన్నారు. మానాపురం రాజా చంద్రశేఖర్ మాట్లాడుతూ అభ్యుదయవాదిగా, ఆదర్శవాదిగా, స్త్రీవాదిగా బహుముఖాల్లో గురజాడ తన రచనల్లో దర్శనమిచ్చాడన్నారు. అభ్యుదయ, ఆదర్శభావాలకు ప్రతీకగా తీసుకుని పలు పాత్రలను కన్యాశుల్కంలో విశ్లేషణాత్మకంగా పెట్టారనన్నారు. గురజాడ కలం బలమైనదని, ఆయన బాట ప్రపంచస్థాయి రచయితలపై కూడా ఎంతగానో ప్రభావం చూపిందన్నారు. 125 ఏళ్లైనా కన్యాశుల్కం నాటకం బతికే ఉందంటే ఆయన వేసిన బాటే కారణమన్నారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తలను మొజాయిక్ సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు.



సదస్సులో మాట్లాడుతున్న తూమాటి సంజీవరావు

సంక్షేమ పథకాలు అందుతున్నాయా?

● జిల్లా జడ్జి గిరిధర్ ఆరా
● గిరిజన గ్రామాల్లో పర్యటన

గంట్యాడ: మండలంలోని తాటిపూడి రిజర్వాయర్ ఆవల ఉన్న గిరిజన గ్రామాల్లో జిల్లా న్యాయమూర్తి గిరిధర్ శనివారం పర్యటించారు. గిరిజనులకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. డీకే పర్తి పంచాయతీ పరిధిలోని నక్కలవలస, డీకే పర్తి గ్రామాల్లోని గిరిజనులతో ఆయన మాట్లాడారు. రేషన్ సరుకులు, అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు రోజూ పాఠశాలకు వస్తున్నారా? అని ప్రశ్నించారు. వైద్య సిబ్బంది సేవలపై ఆరా తీశారు. డీకే పర్తి గ్రామానికి బైక్‌పై వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. లా కళాశాల విద్యార్థులు ఇంటింటా సర్వే నిర్వహించారు. తమ గ్రామానికి సరైన రహదారి లేదని గిరిజనులు జడ్జి దృష్టికి తీసుకుని వచ్చారు. తాగునీటికి కూడా ఇబ్బంది ఉందని వివరించారు. వైద్య సిబ్బంది సక్రమంగా రావడం లేదని వెల్లడించారు. వైశె పర్తిలో పని చేసే ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకుండా విద్యా వలంటీర్‌తో బోధన సాగిస్తున్నారని వివరించారు. నక్కలవలసలో ఇస్తున్న నిత్యావసర సరుకులకు అడ్డతీగకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నామని అక్కడి గిరిజనులు వెల్లడించారు. వచ్చిన సమస్యలు ఆయన స్వీకరించారు. జిల్లా ఫ్యామిలీ కోర్టు జడ్జి భీమారావు, ఎస్.కోట కోర్టు సివిల్ జడ్జి విజయ్ గౌతం, అటవీ శాఖ అధికారి లక్ష్మీ నర్సు, విజయనగరం రూరల్ సీఐ లక్ష్మణరావు, తహసీల్దార్ నీలకంఠరావు, ఎస్. నారాయణరావు, సర్పంచ్ పల్లి తిరుపతి, సీనియర్ అసిస్టెంట్ పిట్టా అప్పారావు, సిబ్బంది ఉన్నారు.





గ్రామాల్లో పర్యటిస్తున్న న్యాయమూర్తి గిరిధర్, గిరిజనులతో మాట్లాడుతున్న దృశ్యం..

రోడ్ల మరమ్మతులు చేపట్టండి

● సాలూరు మున్సిపల్ అధికారులకు కలెక్టర్ ఆదేశం

సాలూరు: పట్టణంలో అధ్వానంగా ఉన్న రహదారులను తక్షణం మరమ్మతు చేపట్టాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో పాడైన రోడ్లతో పట్టణవాసులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఈనేపథ్యంలో ఈ నెల 21న 'ఆంధ్రజ్యోతి'లో రాళ్లు తేలినా పట్టదా? అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన కలెక్టర్ మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిధులున్నా, అభివృద్ధి పనులు చేపట్టకపోవడంపై వివరణ కోరారు. రోడ్లను మరమ్మతు చేపట్టాలని ఆదేశించారు.



ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనం

వాహనం ఢీకొని మహిళ మృతి

గరివిడి: స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా ఆదమ్మ అనే ఆమె గుర్తు తెలియని వాహనం శనివారం ఢీ కొనడంతో మృతి చెందింది. మృతురాలిది పార్వతీపురం ప్రాంతానికి చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. కొన్ని నెలలుగా పట్టణంలో భిక్షాటన చేసుకుని ఆమె జీవనం సాగిస్తున్నది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అట్రాసిటీ కేసు దర్యాప్తునకు నిరాకరణ

● సీఐడీ అధికారులతో చేపట్టాలి: బాధితుడు
● వెనుదిరిగిన పోలీసులు

అరిగిపాలెం (వేపాడ): కొత్తవలస కోర్టు ఆదేశాల మేరకు మండలంలోని అరిగిపాలెంలో ఎస్సీఎస్టీ అట్రాసిటీ సెల్ డీఎస్పీ టి.త్రినాథ శనివారం దర్యాప్తునకు వచ్చారు. అయితే, బాధితుడు గాలి ఈశ్వరరావు వాగ్మూలం ఇచ్చేందుకు నిరాకరించాడు. ఈసందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ, తాను ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ సీసీఆర్ సెల్ సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేశానని, సంబంధిత అధికారులు వచ్చి దర్యాప్తు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తాను చేసిన ఫిర్యాదులో పోలీసు అధికారులున్నందున, వారు చేపట్టే దర్యాప్తుపై నమ్మకం లేదని డీఎస్పీకి స్పష్టంచేశారు. ఈమేరకు బాధితుడినుంచి వాంగ్మూలం తీసుకోని పోలీసులు వెనుదిరిగారు. అనంతరం బాధితుడు ఈశ్వరరావు విలేఖరులతో మాట్లాడుతూ... దళితుడినైన తనపై అక్రమంగా కేసులు బనాయించిన ఎంపీడీవో వి.లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి పి.ఎ.ఎన్. వర్మ, జి.వి.ఎస్. ప్రసాదుపై 2015లో కేసు పెట్టానన్నారు. ఫిర్యాదు తీసుకొని రసీదు ఇచ్చిన వల్లంపూడి ఎస్ఐ బాలాజీరావు కేసు నమోదు చేయలేదన్నారు. ఎస్పీ కూడా స్పందించకపోవడంతో కోర్టును ఆశ్రయించానన్నారు. కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తునకు వచ్చారని చెప్పారు. వీరి దర్యాప్తుతో న్యాయం జరగదన్న నమ్మకంతో సహకరించలేదన్నారు. సీఐడీ అధికారులు చేపడితేనే న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఎస్.కోట సీఐ బండారు రమణమూర్తి, వల్లంపూడి ఎస్ఐ కృష్ణమూర్తి, వీఆర్వో అప్పారావు, గ్రామ కార్యదర్శి కన్నంనాయుడు, దళిత నాయకులు తాడి అచ్చారావు, బోని కృష్ణ, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.



కేసు దర్యాప్తునకు వచ్చిన డీఎస్పీ, తదితరులు

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

గజపతినగరంరూరల్: మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలోని పెట్రోల్ బంక్ వద్ద శనివారం వేకువ జామున అదుపుతప్పి లారీ బోల్తా పడింది. సాలూరు నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వెళ్తున్న ఈ లారీ అదుపుతప్పి జాతీయ రహదారినుంచి పెట్రోల్ బంక్ సమీపంలో బోల్తా పడింది. ఈప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. మరో 10 అడుగుల దూరంలో బోల్తా పడితే, పెట్రోల్ బంక్‌నకు ముప్పు వాటిల్లేదని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.



పెట్రోల్ బంక్ సమీపాన బోల్తా పడిన లారీ

ఖైనీ, గుట్కాల స్వాధీనం



స్వాధీనం చేసుకున్న ఖైనీ, గుట్కా లారీతో సీఐ చంద్రశేఖర్

విజయనగరం క్రైం: కలెక్టరేట్ జంక్షన్ సమీపంలో రూ. 2 లక్షల విలువైన ఖైనీ, గుట్కాలు స్వాధీనం చేసుకున్నారు. వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్ అందించిన వివరాలివి... శనివారం కలెక్టరేట్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా లారీలో రవాణా చేస్తున్న ఖైనీలు, గుట్కాలు పట్టుబడ్డాయి. వీటిని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విశాఖకు చెందిన సన్యాసిరావు, రమేష్ అనే వ్యాపారులు రాయగడనుంచి లారీలో 35 బ్యాగుల్లో ఖైనీ, గుట్కా ప్యాకెట్లు తరలిస్తున్నారు. వీరితోపాటు లారీ డ్రైవర్ ఎస్. ముల్లునాయుడు, క్లీనర్ సింహాద్రినాయుడు కేసు మోదుచేసి రిమాండ్‌కు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు, గుట్కాలు రవాణాచేసినా, విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

పట్టణంలో భారీ వర్షం

పార్వతీపురం టౌన్: పట్టణంలో శనివారం సాయంత్రం 4 గంటల నుంచి భారీ వర్షం కురిసింది. గత మూడు రోజుల నుంచి ఎండలు ప్రతాపాన్ని చూపిస్తుండడంతో పట్టణ ప్రజలు అల్లాడిపోతున్నారు. సుమారు రెండు గంటల సేపు కురిసిన వర్షానికి పట్టణం లోని వీధులు, ప్రధాన రహదారులు వర్షం నీటితో నిండిపోయాయి. ఆర్టీసీ కాంప్లెక్స్, మేదరవీధి, పాతబస్టాండ్ కూడళ్ల వద్ద వర్షపు నీరు చేరుకోవడంతో పాదచారులు, వాహనచోదకులకు ఇబ్బందులు తప్ప లేదు. ఇప్పటి వరకు ఉభాలు కాకుండా ఉన్న ప్రాంతాలు ఈ వర్షంతో ఊభాలు పూర్తికావస్తాయని వ్యవసా యశాఖాధికారులు చెబుతున్నారు. రైతులు ముదిరిపోయిన నారుతో ఉభాలకు సిద్ధమవుతున్నారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా యువత

• కేరింతలుకొడుతూ వాహనాల్లో విగ్రహాల తరలింపు

పార్వతీపురం టౌన్: పట్టణంలో బొజ్జ గణపయ్య విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవాలు అంబరాన్ని అంటాయి. పట్టణ ప్రధాన రహదారిలోని వినాయకుని ఆలయం నుంచి ఉత్సవ కమిటీల సభ్యులు విగ్రహాలను తీసుకువెళ్లారు. ఉదయం ప్రధాన రహదారి గుండా మేళతాళాల మధ్య విగ్రహాలను తీసుకువెళ్లడంతో ఎక్కడికక్కడ రాకపోకలు నిలిచిపోయాయి. ఉత్సవ కమిటీ సభ్యులు గణపతి బొప్పా మోరియా అంటూ పురవీధుల్లో తీసుకువెళ్లడం ప్రజలను ఆకట్టుకుంది.

పట్టణంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రధాన రహదారిలోని సంపత్ వినాయక ఆలయ ప్రధాన అర్చకుడు చరణ్ పాలో వేద మంత్రాల మధ్య భక్తులు ప్రత్యేక అర్చనలు చేశారు. పార్వతీదేవి ఆలయం లోను ఇతర ఆలయాల్లో బొజ్జగణపయ్యకు ఉండ్రాల నేవైద్యం పెట్టి భక్తులు పూజలు చేశారు.

కుందేలుపై బొజ్జ గణపతి

పట్టణంలోని కొత్తవలస మొండివీధిలో యువజన సంఘ సభ్యులు వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కుందేలు వాహనంపై గజాననుని వి గ్రహం పలువురిని ఆకర్షిస్తుంది. మొండి వీధిలోని జగన్నాథస్వామి ఆలయ అర్చకుడు సంతోష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో పూజలందుకుంటున్న కుందేలు వాహను డైన బొజ్జగణపతిని చూసేందుకు పట్టణంలోని ప్రజలు తరలివస్తున్నారు.


కుందేలు వాహనంపై గణపతి

పోషక విలువల గణపతి



పార్వతీపురం టౌన్: పట్టణంలోని జగదీష్ ఇంజనీరింగ్ కార్మికులు యజమాని జగదీశ్వరరావు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పోషక విలువల గణపతికి పూజలు చేశారు. పోషక విలువల గణపతి అని ఎందుకు పేరు పెట్టారంటే మెకానిక్ జగదీష్‌స్వామి వారిని మొక్కజొన్న పిక్కలు, తవుడు, అటుకులు, నూకలు తదితర వాటితో మట్టిలో కలిపి తయారు చేశారు. మట్టి వినాయకుడిలో ఉన్న చిరుధాన్యాలను నీటిలో ఉన్న జీవరాశులు ఆహారంగా తీసుకోవడం వల్ల పర్యావరణానికి ఎలాంటి హానీ కలగదని జగదీష్ చెబుతున్నారు.

ఫ్లెక్సీ తొలగింపు

పార్వతీపురం టౌన్: పట్టణంలో ప్రభుత్వ పథకాలకు సం బంధించి వేసిన శిలాఫలకంపై ఉన్న ఫ్లెక్సీని మున్సిపల్ అధికారులు శనివారం తొలగించారు. గురవారం టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే రహదారిలో శిలాఫలకంపై ఫ్లెక్సీలు ఏర్పాటుపై 'వాడుకున్న వారికి.. వాడుకున్నంత' అన్న కథనం ఆంధ్రజ్యోతిలో వెలువడింది. ఈ కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించి ఫ్లెక్సీని తొలగించారు. మళ్లీ ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తే జరిమానా విధించడం తప్పదని సంబంధింత యజమానికి హెచ్చరించారు.



గురువారం ఫ్లెక్సీతో ఉన్న శిలాఫలకం, శనివారం ఫ్లెక్సీని తొలగించిన దృశ్యం

ఒప్పంద కార్మికుల సమస్యలు పట్టవా?

పార్వతీపురం టౌన్: మున్సిలిటీలో ఒప్పంద కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జీవీ రమణ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద 151 జీవో ప్రకారం జీతాలు చెల్లించాలని కోరుతూ ఒప్పంద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దారుణమన్నారు. 2016 ఆగస్టు నుంచి కార్మికులకు బకాయిలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు గాంధీ పాల్గొన్నారు.


మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

రైతుల సంక్షేమానికి పెద్ద పీట

● ఎమ్మెల్సీ జగదీష్


విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జగదీష్

పార్వతీపురం/టౌన్: రైతు సంక్షేమానికి ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నట్టు ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. శనివారం స్థా నిక పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మా ట్లాడుతూ 2022కి రైతుల ఆదాయాన్ని పెం చాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సంక ల్పస్ సిద్ధి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింద న్నారు. సోమవారం గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర సమీపంలో ఉద్యానవన విశ్వవి ద్యాలయంలో కృషి విజ్ఞాన కేంద్రం రస్తా కుంటుబాయి ఆధ్వర్యంలో రైతులకు ఆవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పా రు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి అశోక్‌గ జపతిరాజు, రాష్ట్ర మంత్రి సుజయకృష్ణ రంగారావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొం టారన్నారు. వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు అని అత్యున్నత ధర్మాసనం తీర్పును ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఆధార్ కార్డు అనుసంధానం అనేది మంచిదే కాని. మన సమాచారం భారతదేశ హద్దులు దాటకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఓబీసీ వర్గీకరణతో సామాజిక, ఆర్థిక, రాజకీయ పరంగా న్యాయం జరుగు తుందన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలను అందజేసేందుకు పక్కా ప్రణాళికతో ముందు కు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, ఆసుపత్రి అ భివృద్ధి కమిటీ చైర్మన్ దొగ్గ మోహన్, టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు కోలా వెంకటరా వు, జి.రామ్మూర్తి, ఎఎంసీ మాజీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, కౌన్సిలర్‌లు బార్నాల సీతా రాం, రెడ్డి రవికుమార్, చొక్కాపు వెంకటర మణ, మండల టీడీపీ యువజన సంఘ నాయకులు జాగాన రవిశంకర్ పాల్గొన్నారు.

సామాజిక సేవలో యువత ముందుకు రావాలి

పార్వతీపురం టౌన్: సామాజిక సేవలో యువత ముందుకు రావాలని చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి అన్నారు. శనివారం స్థానిక దంగిడివీధిలో వినాయక ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత పాల్గొని మరొకరికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రెడ్డి రవికుమార్, బార్నాల సీతారాం, కోమటి వెంకటరావు, టీడీపీ నాయకులు మజ్జి కృష్ణమోహన్, గుంట్రెడ్డి రవికుమార్ పాల్గొన్నారు.


అన్నదానంలో పాల్గొన్న చైర్‌పర్సన్

ఉపాధి కల్పనకు ప్రత్యేక చర్యలు

తోటపల్లి (గరుగుబిల్లి): గిరిజన మత్స్యకార కుటుంబాలు ఉపాధి కల్పనకు చర్యలు చేపడుతున్నామని మత్స్యశాఖ అదనపు డైరెక్టర్ కోటేశ్వరరావు అన్నారు. శనివారం తోటపల్లి ప్రాజెక్టు పరిదిలోని కుడి మట్టికట్ట ప్రాంతంలో సుమారు 200 మంది గిరిజన కుటుంబాలకు ఈత, వల విసరడం, వలలు అల్లికలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల పట్టడంపై మెలకువల, పరీక్షలు నిర్వహించి అర్హులకు సంఘం ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించనున్నట్టు చెప్పారు. ఈ ప్రాంతంలో వనరులు అధికంగా ఉన్నాయని, ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఇప్పటికే 72 కుటుంబాలకు సంబంధించి తెప్పలు, వలలు, లైఫ్ జాకెట్లు అందించామన్నారు. వీటి కొనుగోలుకు ఒక్కొక్కరికి రూ. 30 వేలు చొప్పున వెచ్చించినట్టు చెప్పారు. ప్రభుత్వపరంగా 80 శాతం, లబ్ధిదారులు 20 శాతం వెచ్చించుకోవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డీడీ కె.కనకరాజు, ఏడీలు దివాకర్, శ్రీనివాసరావు, ఎఫ్‌డీవో మురళీ పాల్గొన్నారు.


నదిలో ఈత పరీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో శనివారం వరకు బుక్ చేసుకున్న కొమరాడ మండలం, పార్వతీపురం మండలం, పార్వతీపురం పట్టణ వినియోగదారులకు సోమవారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయ దలచిన వారు 9666023456 నెంర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాల కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్‌లైన్ 08963- 221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్: ఆనందో-బ్రహ్మ
పద్మశ్రీ -------- జయ జానకీ నాయక
సౌందర్య ------ నేనే రాజు నేనే మంత్రి

గ్రీన్ పార్వతీపురానికి సహకరించండి

పార్వతీపురం టౌన్: పట్టణాన్ని గ్రీన్ పార్వతీపురంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ కోరారు. శనివారం స్థానిక కొత్తవలస సత్యనారాయణస్వామి ఆలయ సమీపంలో మొక్కలు నాటేందుకు చదును చేసిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్‌లో కోటి మొక్కలను నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. అందులో భాగంగానే పట్టణంలోని ప్రధాన రహదార్లు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మొక్కలు నాటనున్నట్టు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సభ్యులు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంపై విస్తృతం ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కోలా వెంకటరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దొగ్గ మోహన్, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.


మొక్కలు నాటే స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

విశ్రాంత ఎస్ఐకి సన్మానం

శృంగవరపుకోట : ఎస్.కోట ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత ఎస్ఐ దయానంద్‌కు శనివారం సుబ్బిరామిరెడ్డి కల్యాణ మంటపంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అబ్దు ల్‌మారూఫ్ మాట్లాడుతూ దయానంద్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ దయానంద్ ఈ ప్రాంతవాసులతో కుటుంబసభ్యునిలా వ్యవహరిస్తూ ఎంతో చక్కటి సేవలనందించారన్నారు. ఇటువంటి వారు నూటికొక్కరు ఉంటారని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ దరఖాస్తులు వెంటనే అప్‌లోడ్ చేయండి

● తహసీల్దార్లకు ఆర్డీవో సుదర్శనదొర

పార్వతీపురం/టౌన్: రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలని ఆర్డీవో బి.సుదర్శనదొర అన్నారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో తహసీల్దార్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జన్మ భూమి, మీకోసం, సోమవారం గ్రీవెన్స్, ఆన్‌లైన్ గ్రీవెన్స్‌లు, ముఖ్య మంత్రి పీసీ గ్రీవెన్స్, డ యల్ యువర్ కలెక్టర్ గ్రీవెన్స్‌లు, పరిష్కార వేదికలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పెండింగ్ లేకుండా చేయాలన్నారు. వన్ టైమ్ కన్వర్షన్, వెబ్‌ల్యాండ్ సర్వీసెస్‌లో వివాద రిజిస్టర్‌లో పెండింగ్ కేసులు న మోదు చేసుకుని ఉంచాలన్నారు. ప్ర తి రోజూ వచ్చే ఈ మెయిల్స్‌ను పక్కాగా పరిశీలించి భద్రపర్చాల న్నా రు. మీసేవ సర్వీసులను పెండింగ్ లేకుండా ఉం చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

సోమవారం గ్రీవెన్స్‌కు కలెక్టర్

స్థానిక గిరిమిత్ర సమావేశ మందిరంలో సోమ వారం గ్రీవెన్స్‌కు కలెక్టర్ వివేక్‌యాదవ్ పాల్గొం టారని ఆర్డీవో బి.సుదర్శనదొర తెలిపారు. గ్రీవెన్స్ కు ముందు గంట సేపు డయల్ యువర్ కలెక్టర్ కా ర్యక్రమంలో కలెక్టర్ పాల్గొంటారని తెలిపారు. డయల్ యువర్ కలె క్టర్ ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ఉంటుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సుదర్శనదొర

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

పార్వతీపురం/టౌన్: వెంకంపేటకి చెందిన గ్రామ పెద్దలు జాగాన రవిశంకర్, తీళ్ల శివున్నాయుడుతో పాటు యువజన సంఘ సభ్యులు వినాయక నిమజ్జనంలో చెరువుల్లో ప్లాస్టిక్‌కు సంబం ధించిన వస్తువులను కలపకుండా చూడాలని శనివారం అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి తీసుకువచ్చే పూజా సామగ్రిని త్వరగా నీటిలో కరిగే సంచులతో తీసుకురావాలని కోరారు. ప్లాస్టిక్ వస్తువులను నిమ జ్జనం సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు తీసుకు రాకూడదని సూచించారు.



ప్లాస్టిక్‌పై అవగాహన కల్పిస్తున్న రవిశంకర్

అక్రమ కేసులు పెట్టి బాధిస్తున్నారు

● పీవో వద్ద గిరిజనుల మొర

పార్వతీపురం/టౌన్: పల్లపు భూములను 20 సంవత్సరాలగా సాగు చేసుకుంటున్నామని, ఇప్పుడు బిడ్డిక భీమయ్య అనే గిరిజనేతరుడు అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని గుమ్మ లక్ష్మీపురం, కురుపాం మండలాల్లోని లక్కగూడ, పులిగూడ, లప్పటి, కురాసింగి, కొండవాడ, తదితర గ్రామాల గిరిజనులు శనివారం ఐటీడీఏ పీవో డాక్టర్ జి.లక్ష్మీశకు ఫిర్యాదు చేశారు. వేధిస్తున్న వ్యక్తిపై సమగ్ర దర్యాప్తుచేసి చర్యలు చేపట్టాలని పీవోను కోరారు. దీనిపై ఐటీడీఏ పీవో స్పందిస్తూ ఎల్విన్‌పేట ఎస్‌డీసీ మనోరమకు సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.



భీమయ్యపై పీవోకు ఫిర్యాదు చేస్తున్న గిరిజనులు

పైప్‌లైన్‌తో పూడుకుపోయిన కాలువ

●రైతుల ఆందోళనతో సరిచేసిన కాంట్రాక్టర్

శృంగవరపుకోట : పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎస్.కోటలో నిర్మి స్తున్న పైప్‌లైన్ తో కుల్లికోనేరు నుంచి పొలాలకు వెళ్లే సా గునీటి కాలువ పూడికపోవడంతో శనివారం రైతులు ఆందోళనకు దిగారు. కాలువ సరిచేసిన తర్వాతే పైప్‌లైన్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇలాగే ఉంటే ఖరీఫ్‌కు నీరు రాదని ఆవేదన వ్యకం చేశారు. దీనితో రైతులందరూ ఏకీభవించి ఆందోళనకు దిగారు. ఎంతో కష్టపడి నాట్లు వేస్తే ఇప్పుడు నీరు రాకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఎంపీపీ రెడ్డి వెంకన్న, వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కాంట్రాక్టర్ శేషు పైప్‌లైన్ నిర్మాణం వద్దకు వచ్చారు. సాగునీరు వెళ్లకుండా అడ్డుకున్న ప్రదేశాన్ని పరిశీలించారు. పొలాలకు సాగునీరు వెళ్లేలా జేసీబీతో సరి చేశారు. కార్యక్రమంలో రైతులు కొటాన రాము, దామోదర సూరిబాబు, గనివాడ లక్ష్మణ, మోపాడ కృష్ణంరాజు పాల్గొన్నారు.

మధర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోండి

బొబ్బిలి: ప్రముఖ సంఘ సేవకురాలు మధర్ థెరిస్సాను ప్రజలంతా ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బేబినాయన అన్నారు. శనివారం మధర్‌థెరిస్సా జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి స్వగృహంలో థెరిస్సా చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి, బేబినా య నలు పూలమాలలు వేసి నివాళర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న బేబినాయన మాట్లాడుతూ మధర్‌థెరిస్సాది భారతదేశం కానప్పటికి ఆమె భారతదేశంలోని దీర్ఘకాలిక రోగులకు అనేక సేవలు అందించారన్నారు. ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం దేశ పౌరసత్వం ఇవ్వడమే కాకుండా ప్రతి ష్ఠాత్మకమైన నోబుల్‌శాంతి బహుమతి అందజే శారన్నారు. రోగులను సొంత బిడ్డలగా చూసు కున్నారన్నారు. అందుకే ఆమె దేశ ప్రజలు గుండెల్లో దాసుకొని ఎప్పటికి మరువలేరన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి తూమలు భాస్కరరావు, మున్సిపల్‌వైస్ చై ర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు రాంబార్కి శరత్, కౌన్సిలర్‌లు రౌతు రామ్మూర్తినాయుడు, పువ్వల శ్రీనివాసరావు, సుం కరి సాయిరమేష్, ఏగిరెడ్డి శ్రీధర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి తెంటు శివప్పలనాయుడు, బొబ్బాది తవిటినాయుడు పాల్గొన్నారు.



మధర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పిస్తున్న చైర్‌పర్సన్ అచ్యుతవల్లి

గొలుసు దుకాణాలపై కొరడా

బొబ్బిలి: ప్రభుత్వం గొలుసు దుకాణాలను నిషేధించిందని అయినా కొంతమంది అక్రమంగా విక్రయిస్తున్నారని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని బొబ్బిలి పట్టణ సీఐ వై.రవి హెచ్చరించారు.

ఘనంగా గణనాథుని పూజలు

సీతానగరం: మండలంలోని ప్రతీ గ్రామంలో గణ నాథులు కొలువు దీరి పూజలందుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గణనాథుల్ని చూ సేందుకు భక్తులు తరలివెళ్లారు. మండపాలను విద్యుత్ కాంతులతో నింపారు. పోలీసుల నిబంధనలను కొన్ని గ్రామాల యువత తోసిపుచ్చి తమదైన శైలిలో మండ పాల వద్ద లౌడు స్పీకర్లను ఏర్పాటు చేసి కేరింతలు కొడుతున్నారు. వరుసగా మూడురోజులు సెలవులు రా వడంతో గ్రామాల్లోని మండపాల వద్ద యువత ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు.

విద్యా గణపతికి ప్రత్యేక పూజలు

పార్వతీపురం టౌన్: స్థానిక సూర్యపీఠంలో బ్రహ్మశ్రీ వేమకోటి నరహరిశాస్త్రి ఆధ్వర్యంలో విద్యా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరుని పూజతో పాటు పుణ్యాహవాచనం, పరిషత్, రక్షా సూత్రాధారణ, అఖండ దీప స్థాపన, పాలిక స్థాపన, యోగినీ క్షేత్ర పా లిక, నవగ్రహ, వాస్తు, మండలార్చనలు, అగ్ని ప్రతిష్ఠ హోమాలు, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 32 గణపతి అవ తారాల్లో ఒక్కొక్క అవతారం ప్రతి రోజూ మనమంతా పూజిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో సన్‌రే స్కూల్ కరస్పాండెంట్ బోటు అప్పలనరసయ్య, రు త్వికులు వి.వి వేకానంద, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



సీతానగరం, పార్వతీపురం మండలాల్లో వినాయక పూజలు

సమస్యల పరిష్కారానికే సదస్సులు

ఉల్లిభద్ర (గరుగుబిల్లి): గ్రామాల్లో రెవెన్యూ స మస్యలు పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహి స్తున్నామని తహసీల్దార్ సీహెచ్ రాధాకృష్ణమూర్తి చెప్పారు. శనివారం ఉల్లిభద్రలో రైతు సేవలో రెవె న్యూశాఖ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల భూవి వరాలు వెబ్‌ల్యాండ్‌లో నమోదు కాకపోతే సమస్య తెలియజే యాల న్నారు. ఈ సదస్సులో 44 విన తులు అందాయన్నారు. వీటిలో అధికంగా 34 అడంగల్ సరిచేతకు, మ రో 6 దరఖాస్తులు సర్వేకు, 4 దరఖా స్తులు మ్యూటేషన్లకు వచ్చాయన్నారు. వీటిని ప రిశీలించి రైతులకు మేలు చేస్తామన్నారు. సదస్సులో మరడాన తవిటినాయుడు మాట్లాడుతూ గ్రామ పరి ధిలో అధికంగా సమస్యలు ఉన్నా యని, పూర్తిస్థాయిలో దృష్టి సారించి పరిష్కారం చేస్తే రైతులకు ఉప యోగకరంగా ఉంటుందన్నారు. రైతులు ఇటవంటి సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్‌వోలు సుశీల, శకుంతల పా ల్గొన్నారు.



రైతుల సమస్యలు తెలుసుకుంటున్న తహసీల్దార్ రాధాకృష్ణమూర్తి

ఒడిశా

పర్లాకిమిడిలో భారీ వర్షం

● ఇళ్లలోకి చేరిన వరదనీరు

పర్లాకిమిడి : ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి పట్టణంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా భారీ వర్షం ఉరుములు, మెరుపులతో కుడిన వర్షం పడడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రోడ్లన్నీ చెరువులను తలపించాయి. స్థానిక 15,16,10, 6వవార్డుల్లో నీరు ఇళ్లలోకి చొరబడడంతో ప్రజలు అవస్థలపాలయ్యారు. కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో కాలువ నీరంతా రోడ్డుపైకి చేరడంతో మెయిన్ రోడ్డు చిన్నపాటి చెరువను తలపించింది.



ఇంటిలోకి చేరిన వర్షం నీరు..



రోడ్డుకు అడ్డంగా పడిన గండి

రోడ్డుకు గండి.. ప్రజల ఇక్కట్లు..

గుమ్మా సమితి జీవ జంక్షన్ వద్ద శుక్రవారం పడిన భారీ వర్షానికి రోడ్డుకు గండి పడింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పాదచారులు నడిచేందుకు వీలుగా రోడ్డుపై బల్లలు ఏర్పాటు చేయడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గండిని పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

గణపతి మహారాజ్‌కి జై..

● పట్టణంలో ఘనంగా వినాయక ఉత్సవాలు

పర్లాకిమిడి : వినాయకచవితిని పురష్కరించుకొని శుక్రవారం పర్లాకిమిడి పట్టణంతో పాటు పలు వీధుల్లో గణనాధుని ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పర్యావరణానికి అనుగుణంగా అనేక ప్రాంతాల్లో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేశారు. స్థానిక రావిచెట్టు జంక్షన్‌లో ఏర్పాటు చేసిన ఏనుగు తలల మధ్య వినాయక విగ్రహం చూపరులను ఆకట్టుకుంటోంది. దీనిని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. పట్టణంలో సుమారు వందకు పైగా మండపాలు ఏర్పాటు చేశారు. భారీగా విద్యుద్దీపాలంకరణ చేశారు.



ఆకట్టుకున్న అరటి వినాయకుడు

పడాల వీధిలో అన్నదానం

రాజకోట సమీపంలోని పడాల వీధిలో వినాయక పూజల సందర్భంగా అన్నదానం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 5వేల మంది భక్తులు పాల్గొనట్టు నిర్వాహకులు తెలిపారు.



ఆకట్టుకుంటున్న రావిచెట్టు జంక్షన్‌లోని ఏనుగుతలల మధ్య వినాయక విగ్రహం



హైస్కూల్ జంక్షన్‌లో వినాయక విగ్రహం

ఇళ్ల నిర్మాణం వేగవంతం

● రాష్ట్రంలో జిల్లా చివరి స్థానంలో ఉండడం బాధాకరం ● కలెక్టర్ వివేక్ యాదవ్

కలెక్టరేట్: జిల్లాలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో మంజూరైన ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. గృహ నిర్మాణ శాఖ అధికారులతో శనివారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశించినంత స్థాయిలో ఇళ్ల నిర్మాణం జరగలేదని, రాష్ట్రంలోని జిల్లా చివరి స్థానంలో ఉండడం బాధకరమన్నారు. అందుకు గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన లబ్ధిదారులు ముందుకు రావడం లేదని, కొండ శిఖర ప్రాంతంలో నిర్మాణం సమస్యగా ఉందని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టరు దృష్టికి తీసుకు వచ్చారు. లబ్ధిదారులకు సొంత గృహాల పట్ల గిరిజనులకు అవగాహన కల్పించాలని



మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

చెప్పారు. గిరిజన గ్రామాల్లో అంగన్‌వాడీ, పాఠశాల భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని కలెక్టరు వివరించారు. ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణం పథకం కింద 2016-17కు 10,900 ఇళ్లు మంజూరు కాగా, 8,026 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని చెప్పారు. సెప్టెంబరు పదో తేదీ నాటికి ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి అందజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పీడీ రమణమూర్తి పాల్గొన్నారు.

ఉత్తర్వులు వారంలోగా ఇవ్వండి

జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించి మంజూరు ఉత్తర్వులు వారంలోగా లబ్ధిదారులకు ఇవ్వాలని కలెక్టరు వివేక్ యాదవ్ ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణం శత శాతం పూర్తి కావాలని ఆదేశాలు జారీ చేశారు. పూర్తి చేసిన మరుగుదొడ్లుకు జియోట్యాగింగ్ చేయాలని చెప్పారు. చెల్లింపుల్లో పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిత, గ్రామీణ మంచి నీటి ఎస్ఈ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

● జేసీ శ్రీకేశ్‌బి లఠ్కర్



విజయనగరం కలెక్టరేట్: ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కామన్ సర్వీసు సెంటర్స్ 2.0 ప్రాజెక్టులో భాగంగా మీ-సేవా కేంద్రాలు లేని గ్రామ పంచాయతీల్లో మీ-సేవ కేంద్రం ఏర్పాటు చేసుకునేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీకేశ్‌బి లఠ్కర్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. దరఖాస్తుదారులు ఇంటర్మీడి యట్ ఉత్తీర్ణత, సదరు గ్రామ పంచాయతీ నివాసి అయి ఉండాలన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం, సర్టిఫికేట్ కలిగి ఉండాలని, జిల్లా యాజమాన్యం నిర్వహించే పరీక్షల్లో ఉత్తీర్ణత అయి ఉండాలని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో మీసేవ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఎక్కడ అవకాశం కలదు అనే సమాచారాన్ని జిల్లా వెబ్‌సైట్ విజయనగరం.ఎన్ఐసీ.ఇన్‌లో పొందుపరచామని ఆయన చెప్పారు.

గోవధకు పాల్పడే వారిపై చర్యలు

● పశువులు తరలించకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలి ● అధికారులకు కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆదేశాలు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): వచ్చే సెప్టెంబర్ 2న బక్రీద్ పండుగ దృష్ట్యా జిల్లా నుంచి ఆవులను కబేళాలకు తరలించకుండా తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ వివేక్ యాదవ్ అధికారులను ఆదేశించారు. జీవో ఎంఎస్ నెం.532 ఎఫ్అండ్ఆర్(ఏహెచ్ -111) తేదీ 21-11-1980 ప్రకారం ప్రభుత్వం గోవధను నిషేధించిందని చెప్పారు. రాష్ట్ర గోవధ నిషేధం జంతు పరిరక్షణ చట్టం, 1977 ప్రకారం ఈ చట్ట నిబంధనలు ఉల్లఘించే వారిపై ఆరునెలలు జైలు, రూ.వెయ్యి జరీమానా వంటి శిక్షలు విధించే అవకాశం ఉందన్నారు. బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని ఏపీ హైకోర్టు డిసెంబర్ 23, 2005లో తీర్పు ఇచ్చిందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని పలు శాఖల అధికారులు తమ పరిధిలో గోవధ నిషేధానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీనిపై కలెక్టర్ జిల్లా అధికారులకు ఒక సర్క్యూలర్ ద్వారా శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఆవులను తరలించకుండా నిరోధించేందుకు తగినన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, వాటిలో తగినంతగా సిబ్బందిని నియమించాలని జల్లా ఎస్పీకి సూచించారు. వారపు సంతల్లో ఆవులను కబేళాలకు విక్రయించకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని, చట్టాన్ని ఉల్లంఘించి గోవధ చేసేవారిని బైండింగ్ చేయడం, నిబంధనలకు విరుద్ధంగా అధిక సంఖ్యలో ఆవులను, కలిగిఉన్న వారిపై చర్యలు చేపట్టడం తదితర అంశాలపై దృష్టి సారించాలని కోరారు. పట్టణాల్లో గోవధ జరగకుండా ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని మున్సిపల్ కమిషనర్లు ఆదేశించారు. అవసరమైన చోట 133సెక్షన్ విధించాలని ఆర్‌డివోలకు సూచించారు. గోవధపై డివిజన్ పిరిధిలోని అన్ని శాఖలతో సమన్వయంతో వ్యవహరించాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఆవులను తీసుకువెళ్లే వాహనాలను సీజ్ చేసి వాటి పై కేసులు నమోదు చేయాలని డిప్యూటీ రవాణా కమిషనర్‌ను ఆదేశించారు. పశువుల అక్రమ తరలింపును అడ్డుకోవాలని పశుసంవర్ధక శాఖ జేడీని కలెక్టర్ ఆదేశించారు.

రెసిడెన్షియల్ పాఠశాల

ప్రిన్సిపాల్ సస్పెన్షన్

కలెక్టరేట్: నెల్లిమర్లలోని ఏపీ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమాదేవిని సస్పెండ్ చేస్తూ ఏపీ సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి కల్నల్ వి.రాములు ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా కో ఆర్డినేటర్ బి.చంద్రావతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇదే పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న నీలిమ ఇటీవల జ్వరంతో మృతి చెందడంతో కలెక్టరు వివేక్ యాదవ్, ఈమెను సంస్థకు సరండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈమె స్థానంలో ఇన్‌చార్జి బాధ్యతలను పాఠశాల సివిక్స్ లెక్చరర్ శ్రీదేవికి అప్పగించినట్లు ఆమె తెలిపారు.

నేషనల్ మీన్స్ కం మెరిట్ ఉపకార వేతనాలకు

దరఖాస్తుల స్వీకరణ

కలెక్టరేట్: నేషనల్ మీన్స్ కం మెరిట్ ఉపకార వేతనాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని డీఈవో అరుణకుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది నవంబరు 5 తేదీన జరగనున్న పరీక్షకు ప్రభుత్వ, మున్సిపల్, ఎయిడెడ్, ఆదర్శ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. బీసీ, జనరల్ విద్యార్థులు 100 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల విద్యార్థులు 50 రూపాయలు చొప్పున రుసుము చెల్లించాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో వచ్చే నెల 18 తేదీలోగా దరఖాస్తు చేయాలన్నారు. పరీక్ష ఫీజు వచ్చే నెల 20 తేదీలోగా చెల్లించాలని తెలిపారు. అలాగే నవంబరు 5న జరగనున్న ఎన్‌టీయూఎస్ పరీక్షకు పదో తరగతి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు చెప్పారు. పరీక్ష ఫీజు రూ.200 చెల్లించాలన్నారు. ఇతర వివరాలను వెబ్‌సైట్‌లో చూడవచ్చని సూచించారు.

బాలికల కళాశాల వసతి గృహం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న సోషల్ వెల్ఫేర్ డీడీ సునీల్ రాజకుమార్

కలెక్టరేట్: పట్టణంలోని దాసన్నపేట పరిధిలో గల సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న బాలికల కళాశాల వసతి గృహాన్ని సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సునీల్‌రాజకుమార్ శనివారం రాత్రి పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టికను, రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మెనూ వివరాలపై అడిగి తెలుసుకున్నారు.

వెల్లివిరిసిన మతసామరస్యం

సాలూరు: వినాయక చవితి సందర్భంగా మతసామరస్యం వెల్లివెరిసింది. పట్టణంలోని వెంకటేశ్వరడీలక్స్ సెంటర్‌లో మెకానిక్ అబ్దుల్ గ్యారేజీలో శుక్రవారం వినాయక పూజలు నిర్వహించారు. కబీర్‌షా ఆర్కెస్ట్రా నిర్వాహకుడు ఎస్.కె.బాషా రిక్రియేషన్ క్లబ్‌లో వినాయకునికి పూజలు చేసి ఆదర్శంగా నిలిచారు.



వినాయకునికి పూజలు చేస్తున్న ఎస్‌కే బాషా


ఆంధ్రజ్యోతి ఆదివారం క్లాసిఫైడ్స్

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS

Available Categories List

AUTOMOTIVE, HOME NEEDS, BUSINESS SERVICES, PROFESSIONAL SERVICES, BUILDING & CONSSTRUCTION, PEOPLE CARE, BEUTY & PERSONAL CARE, REAL ESTATE, COMPUTERS, TO-LET, CELL POINTS, TOURS &TRAVELS, EDUCATION, JOBS, HEALTH CARE, COLOUR CLASSIFIEDS & MORE

AGRICULTURE



FERTILISERS

ధనలక్ష్మి ఫెర్టిలైజర్స్ మావద్ద syngenta వారి పురుగుల మందులు విత్తనములు హోల్‌సేల్ ధరలకే లభించును. VZM,VSP,SKLM అధికృత పంపిణీదారులు,తుపాకుల వీధి,ఎం.ఆర్.కాలేజీ ఎదురుగా,విజయనగరం, 08922-226342,9391223417 AJS-334939

NURSERY

కన్నా నర్సరీగార్డెన్స్ తైవాన్ రెడ్‌లెడి,786 బొప్పాయి,PKM1 మునగ మామిడి 50/- టు 500/- వరకు జీడి మరియు సరుగుడు,నిలగిరి లోన్స్,ఎర్రచందనం,శ్రీగంధం అన్ని రకముల ఎవెన్యు గార్డెన్ మొక్కలు లభించును.సంప్ర॥ కన్నాగారు,రాయపురాజుపేట, కొత్తవలస టు ఎస్.కోట రోడ్,విజయనగరం,8897751412 AJS-337395

ASTROLOGY



శ్రీ లలితా జ్యోతిష్యాలయం శ్రీ విశ్వనాథసాయి శ్రీనివాస్ శాస్త్రి పంచాంగకర్త జ్యోతిష్య,ఆగమ,వాస్తు,సాముద్రిక,శాస్త్రజ్ఞులు 20-18/1 ఫ్లాట్‌నెం.34 శ్రీరామునగర్ కాలనీ, ధర్మపురి రోడ్, VZM 7396017662 AJS-334940

AUTO MOBILES



VEHICLE FOR SALE

కార్తికేయ మోటార్స్. మా వద్ద 2 వీలర్స్ అమ్మబడును. మరియు కొనబడును. ఫైనాన్స్ సదుపాయం కలదు. ఎన్.సి.ఎస్.థియేటర్ ప్రక్కన, విజయనగరం. 9908939988. AJS-334886

సూర్యతేజ ఏజెన్సీ. మా వద్ద మినీ ట్రాక్టర్స్,పవం టిల్లర్స్,వరికోత యంత్రం,స్పేర్స్ మరియు సర్వీసు ఇవ్వబడును.కొత్తఅగ్రహారం,ICICI Bank, Beside,VZM,08922-232733,9866792877 AJS-334877

సిరి ఆటో ఏజెన్సీస్ మావద్ద ఫెర్గుసన్,మహేంద్ర, స్వరాజ్,ఐషర్ అన్నిరకముల ట్రాక్టర్ స్పేర్స్ మరియు ఇంజన్ స్పేర్స్ అమ్మబడును. తిరుమల హాస్పటల్ ఎదురుగా VZM-9676085399-08922278786 AJS-334941

VEHICLE FOR HIRE

సాయి గణేష్ ట్రావెల్స్. మా వద్ద కార్లు,బస్సులు,అద్దెకు కలవు మరియు బస్సు,ట్రైన్,విమాన సర్వీసుల టిక్కెట్లు లభించును. టిటిడి ఆన్‌లైన్ టిక్కెట్స్,షిరిడిలో రూమ్స్ ఆన్‌లైన్ బుకింగ్ చేయబడును.పిఎస్‌ఆర్ కాంప్లెక్స్ మయూరి టిఫిన్స్ ప్రక్కన,VZM,9346424024,08922277444 AJS-360336

BEAUTY CARE



ఐశ్వర్య బ్యూటీపార్లర్ :మావద్ద అన్నిరకముల బ్యూటిషియన్ పరికరములతో,నూతన విధానంతో మేకప్ చేయబడును.ట్రైనింగ్ ఇవ్వబడును.9490377210 AJS-334884

MENS CARE

పవిత్ర హెయిర్‌స్టైల్ A/c, జెంట్స్ బ్యూటీ క్లినిక్. బాడీమసాజ్, ఫేషియల్, హెయిర్‌కటింగ్. అన్ని శుభ కార్యములకు జెంట్స్‌కు మేకప్ వేయబడును. శివాలయంవీధి, విజయనగరం. 9849646974, 9948236774. AJS-360331

TAILORING

సందీప్‌టైలర్స్ మా వద్ద సూట్స్, సఫారీ ప్యాంట్స్, ప్యాంట్స్, షర్ట్స్, ఇంకా మరెన్నో పురుషులకు అన్ని రకముల దుస్తులు కుట్టబడును. సూట్స్ మా ప్రత్యేకత. ఫస్ట్‌ఫ్లోర్, నాని కాంప్లెక్స్, ఎం.జి.రోడ్, విజయనగరం. సెల్: 9912562084. AJS-360330

BUSINESS SERVICESS



AQUARIUM

శ్రీసాయి ఆక్వేరియం: మావద్ద అన్నిరకముల కలర్‌ఫిష్,ఆక్వేరియం బాక్స్,ఇంపోర్టెంట్ బాక్స్ మరియు అన్నిరకముల అక్వేరియం మెటీరియల్ లభించును. శివాలయం వీధి,లవ్‌లీ హెయిర్‌స్టైల్ మేడమేద VZM,8019520127 AJS-334887

☞ **Wanted Town Wise Distributors in** Andhra for FONICS LED LIGHTS with investment 25,000/- with good returns. **Ph : 91334 93344** AJB-398659

LOANS

We Deal All Type of Bank's Home Loans, Mortgage Business Personal, Plot Purchage, Construcation Loans,Take Over Loans BT+Topup Loans Pvt Finance 7995967873 AJS-334883

BUILDING MATERIALS



MARBLE & TILES

రవిరాజ్ మార్బుల్స్, మావద్ద గ్రానైట్,గార్డెన్ టైల్స్,ఫోర్ టైల్స్, నేమ్ ప్లేట్స్ మరియు మెటీరియల్ కాంట్రాక్ట్ చేయబడును. మా ప్రత్యేకత కడప గ్రానైట్స్‌తో కిచెన్ ఫ్లాట్‌ఫాం తయారు చేయబడను. టిటిడి కళ్యాణమండపం ఎదురుగా VZM:08922-222807 NSN.Raju9400@gmail.com AJS-334942

HARDWARE & PAINTS

గాంధీజిమిల్‌స్టోర్స్. మా వద్ద అన్ని రకముల హార్డ్‌వేర్ మరియు సబ్ మెర్సిబుల్ పంపుసెట్లు మరియు అన్ని రకముల మిల్లుల స్పేర్స్ లభించును. కన్యకా పరమేశ్వరి కోవెల దరి, విజయనగరం 08922-227557, 08922-224624 AJS-360332


COMPUTERS



SERVICE CENTER

కంప్యూటర్ సర్వీసింగ్ @200, ల్యాప్‌టాప్ సర్వీసింగ్@350 కాట్రేజ్ రిఫిల్లింగ్ @ 250, మానిటర్,ప్రింటర్,స్కానర్,UPS ఇన్వర్టర్స్ కూడా సర్వీసింగ్ చేయబడును. సెల్:9346424937, 08922-229856, Old BusStand Opp.కొత్తకోవెల,విజయనగరం AJS-337398

CLOTH STORES



మహావీర్ వారి M Square **షోరూమ్** మావద్ద క్లాత్& రెడీమేడ్ Visit For Excusive Veraitees &Branded Items Opp.Indian Bank, M.G.Road, VZM 9112345611-9848145351 AJS-360333

సుదర్శన్ షాఫీ, మెయిన్ రోడ్,పార్వతీపురం, విజయనగరం,ఫోన్:08963-220666, ప్రొ॥కె.కుమార్‌రాజ,సెల్:9490663659, జి.సాయిష్,90320 833981 AJS-360654

HOME NEEDS



ELECTRICAL & ELECTRONICS

భాను ఎలక్ట్రానిక్స్. మా వద్ద సోలార్ ఇన్వర్టర్స్, రూఫ్‌టాఫ్ & పవర్ ప్రాజెక్ట్స్, స్ట్రీట్‌లైట్స్ అమ్మబడును. మరియు సర్వీసింగ్ సదుపాయం కలదు. సెల్:9885874564 AJS-334888

FURNITURE & ELECTRONICS

సౌందర్యమాల్:ఎలక్ట్రానిక్స్ & ఫర్నిచర్, కాంప్లెక్స్ దగ్గర,కరూర్‌వైశ్యబ్యాంక్ బిల్డింగ్ ,పార్వతీపురం.ఫోన్:221483 ప్రొ॥ఎస్.కె. విశ్వనాథం, సెల్:9440366013 AJS-360655

Living Comforts Furniture World మావద్ద imported dining,Sofasets,Living Room, Office,Furniture హోల్‌సేల్ ధరలకే లభించును. రింగ్‌రోడ్,దాసన్నపేట ,రైతుబజార్VZM-9490494949 AJS-360339

శ్రీ మలేషియా ఫర్నీచర్స్ మావద్ద అన్నిరకముల ఫర్నీచర్స్, సోఫాసెట్స్,లివింగ్ రూమ్స్,ఆఫీస్ ఫర్నీచర్స్,సేల్స్& సర్వీస్ హోల్‌సేల్ ధరలకే మావద్ద దొరుకును. భాష్యంస్కూల్ ప్రక్కన 100 ఫీట్ రింగ్‌రోడ్,VZM-9441155628,08922-224699 AJS-360334

INTERIOR DECORATORS

బంగారమ్మ ఫర్నీషింగ్ హౌస్ మావద్ద అన్నిరకముల కర్టీన్ క్లాత్,బెడ్‌షీట్స్,పిల్లోకవర్స్,టివి కవర్స్,కార్‌పేట్స్, సోఫాబేక్, కిడ్స్ ఐటమ్స్,టవల్స్ హోల్‌సేల్ ధరలకే లభించును. VZM-9848145323-08922-222716 AJS-334943

REPAIR CENTER

స్వాతి రిఫ్రిజిరేషన్ కంపెనీ. ఎ.సి, ఫ్రిజ్, వాషింగ్‌మెషిన్, ఫ్రీ సర్వీస్, రిపేర్ చేయబడును. స్పేర్ పార్ట్స్, హోమ్ సర్వీస్ చేయబడును. కాంటాక్ట్: 8885046946, 08922-230018. రైల్వే షాపింగ్ కాంప్లెక్స్, విజయనగరం. AJS-337399

PROVISIONS

రాజేష్ జనరల్ స్టోర్స్ మావద్ద అన్నిరకముల కిరాణా,జనరల్స్ సామాన్లు లభించును.డోర్ డెలివెరి సదుపాయం మరియు 500రూ॥,1000రూ॥ కొనుగోలుపై ఆకర్షణీయమైన బహుమతి ఇవ్వబడును.ధర్మపురిరోడ్,రింగ్ రోడ్ జంక్షన్ VZM:9866025178,7032277766 AJS-334944

శ్రీముత్యాలమ్మ డిపార్ట్‌మెంట్‌ల్ స్టోర్స్ మావద్ద అన్నిరకముల కిరాణా,జనరల్స్ హోల్‌సేల్ ధరలకే లభించును. డోర్ డెలివరీ సదుపాయం కలదు. అయ్యన్నపేట రోడ్, పాల్‌నగర్ జంక్షన్, VZM-8897879829,9652560190 AJS-360335

HEALTH



గురుకృప ఆయుర్వేద వైద్యశాల హెల్త్ & యూత్ ప్యాకేజీ, ఒబెసిటీ ప్యాకేజీ, జాయింట్ ప్యాకేజీ, సోరియాసిస్, విజయనగరం. Cont: 8885493487, 08922-233487 AJS_373600

EDUCATION



BOOKS & STATIONERY

రవ్వా అప్పలనర్సింహులు సన్స్ మావద్ద అన్నిరకముల బుక్స్, స్టేషనరీ& గిఫ్ట్ ఆర్టికల్స్ హోల్‌సేల్& రిటైల్ ధరలకే లభించును. MGరోడ్,VZM-9490302200, 08922-225210 AJS-334945

COACHING CENTER

Sri Sai Saraswathi Coaching Center: Our Offering Sainik School, Military School, Navodaya, RIMC (Dehradun), Cell: 7659032186, 7569303075. AJS-334885

భువన్ అకాడమీ 100% ఉత్తీర్ణత డైరెక్ట్‌గా 10వ తరగతి, ఒకే ఏడాదిలో (+2) **ఇంటర్** B.A,B.Com,B.Sc,BCA,B.B.A,CLIS,BLISC,MA, M.Com,M.Sc, MBA,MSW,MLIC,Diploma,P.G. బి.బ్లాక్ పి.యస్.ఆర్.కాంప్లెక్స్ హోటల్ మయూరి వెనుక VZM 939688883, 9392488883 AJS-360337

Qua: **ఇంటర్** 35% Any Category, Fee: 15000/- Per year, Kadapa, A.P. Cont. : 7673998888, 8008458245 AJC-397285

JEWELLERY



శ్రీ సూర్య కంపెనీ జ్యూయలర్స్. మా వద్ద 916 BSI 22 CT ఆభరణములు హోల్‌సేల్ & రిటైల్ ధరలకే లభించును, వెండి నగల వ్యాపారం. అన్ని రకముల శుభకార్యములకు మీ ఆర్డర్‌పై బంగారు, వెండి నగలు తయారు చేయబడును. కన్యకా పరమేశ్వరి కోవెల దరి, ఎం.జి.రోడ్, విజయనగరం. 9490586061, 08922-220224. AJS-334947

REAL ESTATES




PLOT FOR SALE

అంతర జాతీయ విమానశ్రయానికి చేరువలో జాతీయ రహదారికి అనుకొని కమర్షియల్ అనుగుణంగా ప్లాట్స్ అమ్మకమునకు కలవు. మంచి వస్తు,లోన్ సౌకర్యం. సులభ వాయిదాల సౌకర్యం కలదు. Sri Gayathri Infra India PVT.Ltd. Ring RoadBeside, Spencers:Near Bhashyam School,Vizianagaram.Off:Phone:08922-277456 AJS-337396

FLAT FOR SALE

AA-BHOOMI మావద్ద అతి తక్కువ ధరలకే ప్లాట్స్ లభించును VZM కు అతి తక్కువ దూరంలో గల రామనారాణం టెంపుల్,గొట్లాం,నరవ,రోళ్లవాక నందు ప్లాట్స్ కలవు. R&B జంక్షన్,ప్లాట్ నెం.107, C.B కాలనీ,.9912355350 AJS-360338

WEDDING NEEDS



JSM Lighting's & Supplers : A to Z Decorations, D.J & Flying Systems Available.K.L.Puram, VZM. Contact: 9908254155, 9959339958 AJS-334878

శ్రీ లక్ష్మిగణపతి సప్లయర్స్. మీ వివాహాది శుభకార్యాలకు, పెళ్లిళ్లకు,సప్లయర్స్ లభించును. నీటిపారుదల ఆఫీస్ ఎదురుగా,ఎస్.కోట రోడ్, కణపాక,9676339913,8500133898 AJS-334948

FUNCTION HALL

విశ్వశాంతి క్షేత్రం అతీతమైన,మహిమాన్వితమైన, మహోన్నతమైన దైవాన్ని నేనే. నన్నునేనే అపరిమితంగా ప్రేమించుకుంటున్నాను. గురూజీ... అంతరంగ విజ్ఞానజ్యోతి. మీ వివాహాది శుభకార్యలకు సంప్రదించండి. **NSR** ఫంక్షన్‌హాల్.వుడ కాలనీ,దుప్పాడ రోడ్,విజయనగరం. సెల్:9533222278 AJS-337397

WANTED



ప్రముఖ సూర్య Govt సంస్థ నందు పనిచేయుటకు (కన్స్యూమర్ ప్రొడక్ట్స్) 7th, 10th, ITI చదివిన యువతీ/ యువకులు కావలెను. Age: 18 to 26 సం॥రాలు, జీతం: 5 వేలు to 25 వేలు, నోఫీజు, రూంఫ్రీ. సెల్: 9515078436 AJD:382440

NMFTI/ ద ఫిల్మ్ ఇనిస్టిట్యూట్

నటన మీ ప్రాణమా? దర్శకత్వం మీకిష్టమా? అయితే మీకోసమే నటన ,దర్శకత్వంలో ఉత్తమ శిక్షణనిచ్చి, మీ ప్రతిభని ప్రపంచానికి చూపడానికి తొలిసారిగా విజయనగరంలో **NMFTI** స్థాపించబడినది.నేడే చేరండి. సత్తా చాటండి. ఫోన్:9959690034,9573730479 AJS-382906



దివ్యాంగ పిల్లలతో కలిసి క్యారమ్స్ ఆడుతున్న స్వాతీరాణి

దివ్యాంగుల పాఠశాలకు సాయమందిస్తా

● జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి

కొత్తవలస: కొత్తవలసలోని చెవిటి, మూగ, మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలకు తన వంతు సాయమందిస్తానని జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి అన్నారు. టీడీపీ జిల్లా నేత బొబ్బిలి అప్పారావు తన తల్లి శశిరేఖ జ్ఞాపకార్థం ఈ పాఠశాలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులకు పరుపులను స్వాతీరాణి ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె దివ్యాంగ విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థులు తమకు నోట్ పుస్తకాలు, దుస్తులు, క్రికెట్ కిట్లు, షటిల్ బ్యాట్‌లు, క్యారం బోర్డు, చెస్‌బోర్డులు కావాలని కోరగా.. సమకూరుస్తానని హామీ ఇచ్చారు. వీరితో కొద్ది సేపు క్యారంబోర్డు ఆడి అలరించారు. ఈ పాఠశాలకు అవసరమైన నిధులను సమకూర్చడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు బోజంకి సన్యాసిరావు, దాత బొబ్బిలి అప్పారావు పాల్గొన్నారు

బోర్లు మంజూరు చేసిన చైర్‌పర్సన్

కొత్తవలసలోని ఎస్సీ కాలనీ, రాష్ట్ర పించన్‌దారుల సంఘం భవనం వద్ద బోర్లును జడ్పీ చైర్‌పర్సన్ స్వాతీరాణి మంచినీటి బోర్లు మంజూరు చేశారు.

రూ.7.50కోట్లతో అంగన్‌వాడీ భవనాలు

ఐసీడీఎస్ పీడీ రాబర్ట్స్

గజపతినగరం రూరల్: జిల్లాలో అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు రూ.7.50కోట్లు మంజూరైనట్టు ఐసీడీఎస్ పీడీ ఏఈ రాబర్ట్స్ తెలిపారు. శనివారం ఆయన గజపతినగరం దిగువ వీధిలోని బాలసదనం భవనాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విలేఖరులతో ఆయన మాట్లాడారు. జిల్లాలోని ఎస్‌డీపీ నిధులు రూ.3.60 కోట్లతో 144, జిల్లా పరిషత్ నిధులతో 136 భవనాలు నిర్మించనున్నట్టు తెలిపారు. 51 సూపర్‌వైజర్ల పోస్టులను తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేస్తామన్నారు. పనితీరు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు స్మార్ట్‌ఫోన్లను అంగన్‌వాడీ కార్యకర్తలకు అందిస్తామని చెప్పారు. పూసపాటిరేగలోని 15 కేంద్రాలను బ్యాటరీ సంస్థ దత్తత తీసుకుందని తెలిపారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఏ, బీ, సీ, డీగా విభజించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. బాలసదనంలో అపరిశుభ్రతపై సూపరింటెండెంట్, మేట్రిన్‌కు మెమోలు జారీ చేయనున్నట్టు తెలిపారు. ఆయన వెంట సీడీపీవో కె.రమణమ్మ ఉన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ ఏఈ రాబర్ట్స్

పార్ట్‌టైం గ్రామాధికారుల భార్యలకు పింఛను

కొత్తవలస: పార్ట్‌టైం గ్రామాధికారులుగా పనిచేసి మృతిచెందిన వారి భార్యలకు రాష్ట్ర ప్రభుత్వం పింఛను మంజూరు చేసిందని పార్ట్‌టైం గ్రామ పరిపాలనాధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన గోవింద తెలిపారు. శనివారం ఆయన కొత్తవలసలో విలేఖరులతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి జిల్లాకు ఫైల్ చేరిందన్నారు. ఈ ఫైల్ ప్రస్తుతం కలెక్టర్ వద్ద ఉందని చెప్పారు. ఈ విషయమై చర్చించడానికి 28న ఉదయం 11 గంటలకు ఎస్.కోట ఎన్‌జీవో హోంలో సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశానికి ప్రస్తుతం పింఛను తీసుకుంటున్న వారితో పాటు ఇంతవరకు పింఛను మంజూరు కానివారు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. జిల్లాలో 240 మందికి ఇంకా ఈ పింఛను అందాల్సి ఉందన్నారు.


విజయనగరం పట్టణంలో ఆకట్టుకుంటున్న వినాయక మండపం


ఎన్‌సీఎస్ వద్ద ఏర్పాటు చేసిన సెట్


రైల్వేస్టేషన్‌రోడ్డులో జాతీయ జెండా సెట్


తోటపాలెంలో భారీగా ఏర్పాటు చేసిన నెమలిసెట్


విజయనగరం కణపాకలో భారీసెట్


స్టేడియం కాలనీలో కొలువుదీరిన గణపతి

జై జై గణేశా!

- జిల్లాలో ప్రారంభమైన గణపతి నవరాత్రులు
- వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథుడు

జిల్లాలో గణపతి నవరాత్రులు సందడిగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం వివిధ రూపాల్లో గణనాథుడు కొలువుదీరాడు. చాలాచోట్ల ఆకర్షణీయమైన సెట్టింగ్‌లతో మండపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తవలసలో విభిన్నంగా ఏర్పాటు చేసిన సెట్, అందులో ఏర్పాటు చేసిన వివిధ విగ్రహాలు ఆకట్టుకున్నాయి. విజయనగరం పట్టణంలో చాలాచోట్ల భారీ సెట్స్ ఏర్పాటు చేశారు. ఎస్.కోట, పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు తదితర ప్రాంతాల్లో గణపతి నవరాత్రులు ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు.


క్రికెట్ ఆడుతున్న గణనాథులు..


వినాయక బొమ్మల కొలువును ఏర్పాటు చేసిన చైర్‌పర్సన్ అచ్యుతవల్లి

ఒకేచోట 450...


అమెరికా నుంచి తెప్పించిన విగ్రహం


నేపాల్ నుంచి...

బొబ్బిలి : అక్కడక్కడ గణపతులను ఏర్పాటు చేస్తేనే ఎంతో ఉత్సాహం వస్తుంటే... ఒకేచోట 450 వివిధ రకాల గణనాథుల ప్రతిమలు ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందో చెప్పడానికి మాటలు రావు. బొబ్బిలి మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి తన ఇంట్లో దేశవిదేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించిన 450 వివిధ రకాల గణేష్ ప్రతిమలతో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. ఈ బొమ్మల కొలువులో మున్సిపల్ పాఠశాల విద్యార్థుల విద్యాపఠన నమూన, విఘ్నేశ్వర నాట్యాలయం, క్రికెట్ ఆడుతున్న గణపతులు, పొలం పిలుస్తోంది విఘ్నేశ్వరుడు, వ్యాసగృహ గణపతి, మానసరోవరంలో శివుడికి అభిషేకం చేస్తున్న గణపతి నమూనా, ఏపీ అసెంబ్లీ సమావేశాల నమూనా ఏర్పాటు చేశారు. ఇవి చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా అచ్యుతవల్లి మాట్లాడుతూ ఏటా తన ఇంట్లో గణనాథుల బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తానని, గతంలో ఎప్పుడూ 250 మించి ఏర్పాటు చేయలేదని, ఈ సారి గుజరాత్, కేరళ, తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్రలోని పూణేతోపాటు నేపాల్, అమెరికా, సింగపూర్, శ్రీలంక, హాంగ్‌కాంగ్ వంటి వివిధ దేశాల నుంచి అనేక గణపతి విగ్రహాలను సేకరించి 450 ప్రతిమలతో బొమ్మల కొలువు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.


ఏపీ అసెంబ్లీ నమూనాలో...


విజయనగరం : బాలాజీమార్కెట్ వద్ద గణేశ్ మండపంలో భక్తులు


ఆకట్టుకుంటున్న ఎస్.కోట నవగణేష్ వినాయక మండపం

ఎస్.కోటలో ఆకట్టుకునేలా...

శృంగవరపుకోట : స్థానిక ఆకుల డిపో వద్ద నవగణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వినా యక విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. ఇందు కోసం నిర్మించిన మండపం ప్రత్యేకంగా నిలిచిం ది. శుక్రవారం వినాయకచవితి సందర్భంగా నవరాత్రులను తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శోభా హైమావతి, శోభా అప్పలరాజు దంపతులు ప్రారంభించారు. జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి, గుల్లిపల్లి గణేష్ దంపతులు, ఎంపీపీ రెడ్డి వెంకన్న, భవానీ దంపతులు, రాష్ట్రడీలర్ల సంఘ అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు, సత్యలక్ష్మి దంపతులు, సర్పంచ్ అంబటి లక్ష్మి, స్వామినాయుడు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ జిల్లా కార్యదర్శి ఐవీపీ రాజు, టీడీపీ నాయకులు కర్రోతు నర్సింగరావు తదితరులు పూజలు చేశారు. మండపంలో ఏర్పాటు చేసిన మర్రిచెట్టులో ఉన్న ప్రధాన వినాయకుడితోపాటు చెట్టు కొమ్మల్లో 41 వినాయక ప్రతిమలు, పులిపై స్వారీ చేస్తున్న గణనాథుడు, సర్పంతో ఉన్న వినాయకుడు ఆకర్షణగా నిలిచాయి. అష్టలక్ష్మి రూపాలు, కృష్ణుడి విగ్రహం వంటివి చూపరులను కట్టిపడేస్తున్నాయి. పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు చూసేందుకు తరలివస్తున్నారు.


కొలువైన అష్టలక్ష్మి రూపాలు


పూజలు చేస్తున్న హైమావతి, స్వాతీరాణి దంపతులు


ఆకర్షణీయంగా మర్రిచెట్టులో వినాయకుడు



కణపాకలో...


అరుంధతీనగర్‌లో...


తోటపాలెంలో నెమలి సెట్

కొత్తవలసలో విభిన్నంగా...

కొత్తవలస : ఏటా ఏదో ఒక కొత్త ఆలోచనతో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం తుమ్మికాపల్లి రైల్వేగేట్ మెగా యూత్ అసోసియేషన్‌కు అలవాటు. ఈ ఏడాది కూడా విభినంగా గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. తప్పులు చేసిన వారిని గరుడపురాణ ప్రకారం ఎలా శిక్షిస్తారు... మంచి చేసేవారికి ఏ విధంగా చూస్తారు... అనే విషయాలు స్ఫురించేలా వివిధ రూపాలు, పెయింటింగ్స్ ద్వారా తెలియజేసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. భక్తులంతా ఈ విగ్రహాలను చూసుకుంటూ వినాయకుడుని దర్శించుకుంటున్నారు. ఈ



ఆలోచన చేసిన యూత్ సభ్యులను స్థానికులు అభినందిస్తున్నారు.


ఆలోచింపజేసేలా ఏర్పాటు చేసిన బొమ్మలు


పూజలందుకుంటున్న వినాయకుడు



సాలూరు : బాహుబలి అవతారంలో...


పార్వతీపురం : వాయునందనుడితో వినాయకుడు



విజయనగరం ఎన్‌సీఎస్ వద్ద...


బొబ్బిలి అల్లంరాజువారి వీధిలో పసుపు కొమ్ములతో తయారు చేసిన వినాయకుడు


వైఎస్ఆర్ జంక్షన్ వద్ద


సాలూరు : చిన నెయ్యిలవీధిలో సంగీత పరికరాలతో ...



రైల్వేస్టేషన్‌రోడ్డులో



301కేజీల పసుపు కొమ్ములతో...

దాసన్నపేట : పట్టణంలోని తూర్పుబలిజ వీధిలోని వినాయక ఆలయంలో గణనాథుడికి 301 కేజీల పసుపు కొమ్ములతో అలంకరించారు. శనివారం ఆలయ కమిటీ ప్రతినిధులు ఈ అలంకరణ కార్యక్రమం చేపట్టారు. భక్తులు అధిక శాతంలో హాజరై గణనాథుడికి పూజలు నిర్వహించారు. ఏటా గణపతి నవరాత్రులు ముగిసే వరకు స్వామివారిని వివిధ రకాల్లో అలంకరించి పూజలు నిర్వహిస్తుంటామని నిర్వాహకులు తెలిపారు.

తెలుగు తేజానికి ఘన స్వాగతం



ఉపరాష్ట్రపతిగా తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్య బెజవాడలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మానం నిర్వహించిన వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్లకిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. వెంకయ్యనాయుడు ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఈఎల్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్రబాబు, గవర్నర్ నరసింహన్‌లు సచివాలయానికి వెళ్లారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల సేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో ఎక్కడ చూసిన ట్రాఫిక్ స్తంభించింది.



ర్యాలీలో హైలెట్ వినాయక వేషధారణ



వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు



మెమెంటో అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ



డప్పుమేళాలతో స్వాగతం



థింసా నృత్యాలతో స్వాగతం



భారీ జెండాలతో అట్టహాసంగా...

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెస్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝూరియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్‌ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజరా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్సలెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్.రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్జ్ పొడి, ఇసుక, కొన్ని

ఫైబర్ సిమెంట్ బోర్డులు



రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: • నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. • మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. • పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. • ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. • మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. • వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. • శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. • వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: • ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లై ఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. • కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. • గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు • నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. • వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. • రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు • భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. • ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. • భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. • అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటొమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

• పోర్టులాండ్ సిమెంట్ • ఫ్లైయాష్ • రంపపు పొట్టు • ఇసక • సిలికా పొడి • రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122, 244 సెం.మీ)

పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

విస్తరణ బాటలో హైవే

● నిర్మాణ పనులకు ప్రణాళికలు సిద్ధం ● ఆక్రమణల తొలగింపునకు చర్యలు


జాతీయ రహదారిపై పనులు నిర్వహిస్తున్న దృశ్యం

భోగాపురం: జాతీయ రహదారి- 16 నిర్మాణ పనులకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న జాతీయ రహదారి విస్తరణ పనులు ఊపందుకున్నాయి. రహదారి మధ్యలో ఉన్న డివైడర్ మధ్య నుంచి రెండు వైపులా 30 మీటర్లు వరకు రోడ్లను నిర్మించనున్నారు. రహదారులను నాణ్యతగా నిర్మించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కడైతే వంతెన నిర్మించేందుకు అవసరముందో అక్కడ సుమారు 30 మీటర్లు వరకు లోతు తవ్వి భూపటుత్వాన్ని పరిశీలించి నమోదు చేసుకుంటున్నారు. మట్టి పటుత్వం ప్రకారం ఎంత నాణ్యతతో నిర్మించాలో అని నిర్ధారణ చేస్తున్నారు. అయితే అక్టోబరు నుంచి జరగనున్న రహదారి పనులు మూడేళ్లలో పూర్తి చేయనున్నారు. నిర్మాణ పనులకు సంబంధిత కాంట్రాక్టర్లు అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న జాతీయ రహదారికిరువైపులా చాలా ఆక్రమణలు చోటుచేసుకున్నాయి. అయితే ఇటీవల జాతీయరహదారి వారు స్థల సేకరణ చేసి బాధితులకు పరిహారం కూడా అందజేశారు. అయితే జాతీయ రహదారికి చెందిన చాలా వరకు స్థలం ప్రస్తుతం ఆక్రమణలో ఉంది. ఈ ఆక్రమ ణలు తొలగించేందుకు హైవే సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా, విశాఖ జిల్లా పరిధిలో ఉన్న జాతీయ రహదారిలో గల ఆక్రమ ణలు ఇటీవల తొలగించారు. మరో వారం రోజుల్లో విజయనగరం జిల్లా ఎన్‌హెచ్ -16లో ఉన్న ఆక్రమణలు తొలగించనున్నారు. అయితే ఇక్కడ రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని రహదారి విస్తరణ చేయడమే కాకుండా అంతర్జాతీయ విమానాశ్రయంను కూడా దృష్టిలో పెట్టుకుని రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే వచ్చే మూడేళ్లలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు, జాతీయరహదారి-16 విస్తరణ పనులతో మండలం రూపురేఖలు మారుతుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఎయిర్‌పోర్టు భూ సేకరణ వేగవంతం చేయండి

● నిర్వాసితుల పునరావాసానికి లేఅవుట్లు ● పోలిపల్లి లేఅవుట్ నాలుగు రోజుల్లో పూర్తి చేయండి ● కలెక్టర్ వివేక్‌యాదవ్


మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం కలెక్టరేట్ : భోగాపురంలో నిర్మించనున్న అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయా నికి పెండింగ్‌లో ఉన్న 190 ఎకరాల భూసేకరణ పనులు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలె క్టర్ వివేక్‌యాదవ్ రెవెన్యూ అధికారులకు ఆదేశిం చారు. శనివారం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, భూ నిర్మాసితుల పునరావాసానికి ఇంజినీర్లు రూపొందించిన లేఅవుట్లు తదితర అంశా లపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేకరించిన భూములను విమానాశ్రయ అధికారులకు అప్పగించాలన్నారు. భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించడానికి లేఅవుట్లు పనులు పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ కాంతిమతిని ఆదేశించారు. భూసేకరణలో భోగాపురం మండలంలో నాలుగు గ్రామాలు పోతున్నందున, భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించడానికి గూడెపువలస, పోలీపల్లిలో ప్రభుత్వం కేటాయించిన భూములలో ఇళ్ల స్థలాలకు లే అవుట్లుగా తీర్చిదిద్దడానికి చేపట్టిన చర్యలపై కలెక్టర్ ఆరా తీసారు. పోలిపల్లి లే అవుట్‌ను నాలుగు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఆర్‌అండ్‌బి శాఖ రూపొందించి లే అవుట్లును మూడు నెలల్లో అభివృద్ధి పర్చాలన్నారు. సేకరించిన భూములకు సమగ్ర వివరాలతో విమానాశ్రయ అథారిటీకి అప్పగించుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ప్రగతిని రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జేసీ శ్రీకేశ్ బి.లత్కర్, విజయనగరం ఆర్డీవో శ్రీనివాసమూర్తి, భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్లు టి.అనిత, శ్రీలత, బాలత్రిపుర సుందరి, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ కాంతిమతి, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను అక్కున చేర్చుకోండి

● ఎస్పీ పాలరాజు


వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎస్పీ పాలరాజు

విజయనగరం క్రైం : వృద్ధులను అక్కున చేర్చుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలని జిల్లా ఎస్పీ జి. పాలరాజు సూచించారు. శుక్రవారం వినాయక ఉత్సవాల సందర్భంగా పూల్‌భాగ్‌లోని కుసుమహరనాథ్ వాసవీ వృద్ధాశ్రమంలో గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు ఎంతో ఆనందాన్ని వెలిబుచ్చారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ వృద్ధుల మధ్య కొంత సమయాన్ని గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. వృద్ధులకు వృద్ధమిత్ర పోలీసుశాఖ ఏ విధంగా సహాయపడు తుందనే విషయాన్ని వివరించారు. వృద్ధులు సమాజానికి వారసత్వ సంపదని వారి నుంచి రాబోయే తరాలు ఎన్నో మంచి విషయాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. నేటి సమాజంలో మానవత్వ విలువలు నానాటికీ తగ్గిపోతున్నాయన్నారు. వృద్ధులు వారి వారసులకు ఆస్తులు బహుమతుల రూపంలో ఇచ్చేకంటే వీలునామా రూపంలో ఇవ్వడం శ్రేయస్కరమని తెలిపారు.

వీలునామా రూపంలో ఇచ్చిన ఆస్తులను అవసరమైతే వీలునామాలో మార్పులు చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కమిటీ అధ్యక్షుడు దుర్గాబాలాజీ, ఉపాధ్యక్షుడు నారాయణం శ్రీనివాస్, వి.వి. కాశీవిశ్వనాథ్. చెన్నయ్యశెట్టి, దాలయ్యశెట్టి, ఎం.వి.జగన్నాథరాజు, ఎస్‌బి సీఐ బి.వి. జె.రాజు, టూటౌన్ సీఐ నర్సింహమూర్తితో పాటు ఎస్‌బి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అలక్‌నారాయణ జయంతి


మొక్కలు నాటుతున్న దృశ్యం

డెంకాడ (చింతలవలస) : మండలంలోని చింతలవలస వద్ద గల ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం మహారాజా అలక్‌నారాయణ గజపతిరాజు 115 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్. సత్యనారాయణ పాల్గొన్నారు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ బ్లాక్ నిర్మాణ శంకుస్థాపనకు మాన్సాస్ ఛైర్మన్, కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు సతీమణి సునీలాగజపతిరాజు పాల్గొన్నారు. ఈ జయంతి వేడుకలను పురస్కరించుకుని కళాశాల యాజమాన్యం వివిధ కార్యక్రమాలు చేపట్టింది. అదేవిధంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యనారాయణ మాట్లాడుతూ మాన్సాస్‌డే సందర్భంగా ప్రస్తుత విద్యావిధానాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. రెండు దశాబ్దాల క్రితం దేశంలో కేవలం ఐదు ఐఐటీ విద్యాలయాలు మాత్రమే ఉండేవని ప్రస్తుతం 23 విద్యాలయాలున్నాయని తెలిపారు. ఈవిషయాన్ని విద్యార్థులు గ్రహించాలని కోరారు. సాంకేతిక విద్యతో పాటు ఆర్ట్స్, మెకానికల్ విభాగానికి సంబంధించిన నూతన కట్టడాలు, అభివృద్ధిపై ప్రసంగించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాన్సాస్ కరస్పాండెంట్ కె.వి.ఎల్.రాజు, మాన్సాస్ మెంబరు బి.ఆర్.కె.రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

28న జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక

పార్వతీపురం టౌన్ : ఈ నెల 28వ తేదీన స్థానిక ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి ఆర్చరీ స్కూల్ గేమ్స్ సెలక్షన్‌లను నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు డీటీ గాంధీ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అండర్-14, అండర్-17 కేటగిరీల్లో ఎంపిక కార్యక్రమం ఉంటుందన్నారు. అండర్-14 కేటగిరీలో పోటీ పడే క్రీడాకారులు 8వ తరగతిలోపు, అండర్-17 కేటగిరీలో పోటీ పడే క్రీడాకారులు 10వ తరగతి లోపు విద్యనభ్యసిస్తూ ఉండాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జరిగే ఎంపికకు వచ్చే క్రీడాకారులు తమతో విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో పాటు, ఆధార్ నకళ్లను తీసుకురావాలన్నారు.

నేడు బొబ్బిలిలో టీడీపీ సమావేశం

● హాజరు కానున్న కేంద్ర, రాష్ట్ర ప్రముఖులు

బొబ్బిలి: జిల్లా టీడీపీ కార్యవర్గ సమావేశం ఆదివారం బొబ్బిలి కోటలో నిర్వహించనున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షుడు రాంబార్కి శరత్ తెలిపారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రి పూసపాటి అశోకగజపతి రాజు, రాష్ట్ర మంత్రి సుజయకృష్ణరంగారావులు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పథకాల పనితీరుతో పాటు వివిధ సమస్యలపై పార్టీ నాయకత్వం చర్చిస్తుందని తెలిపారు. అలాగే సెప్టెంబర్ 3 నుంచి చేపట్టనున్న ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమంపై చర్చించి పార్టీ కార్యకర్తలు, నాయకులక దశ, దిశా నిర్దేశం చేస్తారన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు పేద ప్రజల వద్దకు క్షేత్రస్థాయిలో కార్యకర్తలు తీసుకువెళ్లేలా మార్గదర్శకం చేయనున్నారని తెలిపారు.

రేపు పార్వతీపురంలో కలెక్టర్ గ్రీవెన్స్

కలెక్టరేట్ : పార్వతీపురంలోని ఐటీడీఏ గిరిమిత్ర సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ గ్రీవెన్స్ నిర్వహించనున్నారు. మొదట డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి హాజరవుతారు. 08963 - 220044 నెంబరుకు ఫోన్ చేసి ప్రజలు తమ వినతులను తెలియజేయవచ్చు,

ప్రగతి రథానికి మహిళే చోదకశక్తి

● ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర కోఆర్డినేటర్ అరుణకుమారి


విజయలలిత, శారదలను సత్కరిస్తున్న క్లబ్ ప్రతినిధులు

దాసన్నపేట : ప్రగతి రథానికి మహిళే చోదకశక్తి అని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ తుమరాడ అరుణకుమారి అన్నారు. శనివారం ప్రపంచ మహిళా సమానతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ - 105 ఆధ్వర్యంలో భాష్యం పాఠశాలలో సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ మహిళే సృష్టికి మూలమని, కుటుంబం, సమాజం, జాతి, దేశం అన్నీ మహిళల పైనే ఆధారపడి ఉన్నాయన్నారు. లింగవివక్షత లేకుండా చూడాలన్నారు. ప్రముఖ సాహితీ వేత్త, రచయిత్రి టేకుమళ్ల విజయలలిత మాట్లాడుతూ దేశ సంస్కృతిలో మహిళల పాత్ర కీలకమని తెలిపారు. గాయని, భౌతిక శాస్త్ర లెక్చరర్ ఎన్.పి. శారద మాట్లాడుతూ మహిళలకు గౌరవం ఉన్నచోటే దేవతలు నివసిస్తారన్నారు. అనంతరం టేకుమళ్ల విజయలలిత, ఎస్.పి. శారదలను క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, ఛైర్‌పర్సన్ కె.విమలారాణి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ ఛైర్‌పర్సన్ గోటేటి హిమబిందు, వనితాక్లబ్ అధ్యక్షురాలు ఎం.సుభద్రాదేవి, పాఠశాల హెచ్‌ఎం టి.వి.ఎల్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు తోడ్పడే మొబైల్ ప్రయోగశాల

● సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి లక్ష్మణరావు

దాసన్నపేట: బడిపిల్లలకు తోడ్పడే మొబైల్ ప్రయోగశాలను అందరికీ అందుబాటులోకి తెచ్చారని సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి లక్ష్మణరావు అన్నారు. రామనారాయణంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని గణిత మేధావి నారాయణం నిశ్చల్ నేతృత్వంలో రూపొందించబడిన ఎన్‌సిఇఆర్‌టి వారిచే ఆమోదం పొందబడి సూక్ష్మస్థాయిలో ప్రయోగశాలను తయారుచేసి పాఠ్యాంశాలకు అనుగుణంగా ప్రయోగాత్మక బోధనా విధానాన్ని ప్రవేశపెట్టబడిందని తెలిపారు. కార్యక్రమంలో తొలుత జిల్లాలో సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నడుస్తున్న కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలకు మొబైల్ ప్రయోగశాలలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిశ్చల్ స్మార్ట్ లెర్నింగ్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ డైరక్టర్ నిశ్చల్, అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి గోపీచంద్, ఎం.సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

జీతాల్లేని సాక్షరభారత్ కో ఆర్డినేటర్లు

గుమ్మలక్ష్మీపురం: మండలంలో 54 మంది సాక్షర భారత్ గ్రామ కో ఆర్డినేటర్లకు గత ఎనిమిది నెలలగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. సాక్షరభారత్ విధులతో పాటు పెన్షన్లు పంపిణీలో సహాయకులుగా, సర్వేలు, తదితర ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని, అయినా సకాలంలో జీతాలు రావడం లేదని వీరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్చరీ అకాడమీ ఏర్పాటు చేయండి

గుమ్మలక్ష్మీపురం: ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన యువతకు ఆర్చరీ అకాడమి ఏర్పాటు చేయాలని ఆదివాసీ చైతన్య సేవా సంస్థ అధ్యక్షుడు ఆరిక సూర్యనారాయణ కోరారు. ఈమేరకు ఏపీ స్పోర్ట్స్ అధారిటీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌లకు లేఖ రాస్తున్నట్టు తెలిపారు. గిరిజన యువత ఆర్చరీపై ఆసక్తి చూపుతున్నారన్నారు.

పెద్ద చెరువుకు గండి

కొమరాడ: కోటిపాం సమీపంలో ఉన్న పెద్ద చెరువుకు శుక్రవారం గండి ప డింది. శుక్రవారం వేకువ జామున కురిసిన భారీ వర్షాలకు చెరువుకు వరద ఎక్కువ కావడంతో చెరువు గండి పడింది. చెరువులో పెంచుతున్న చేపలు మొత్తం పోయినట్టు మాజీ సర్పంచ్ ఎజ్జు గుంపస్వామి చెప్పారు. సుమారు వంద ఎకరాలకు సాగునీరు అందే పరిస్థితి లేదు. గండిని యుద్ధప్రాతిపదికన పూడ్చకపోతే రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. తక్షణమే నీటి పారుదలశాఖ అధి కారులు గండిని పూడ్చే ఏర్పాట్లు చేయాలని రైతుకూలీ సంఘంనాయకులు శ్రీను నాయుడు డిమాండ్ చేశారు.

పరిశీలన: ఇన్‌చార్జి తహసీల్దార్ ఆవాల సూర్యనారాయణ గండి పడిన చెరువును పరిశీలించారు. చెరువులో నీరు పూర్తిగా పోవడంతో చేపలు పోయినట్టు చేపల పెంపకందారులు ఫిర్యాదు చేసినట్టు ఆయన చెప్పారు. గండి పడిన విష యం నీటి పారుదలశాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్టు చెప్పారు.


చెరువుకు గండి పడటంతో చేపల కోసం వల వేస్తున్న రైతులు

అధ్వానంగా అంతర్ రాష్ట్ర రహదారి

● మరమ్మతులు చేపట్టాలని రాస్తారోకో

కొమరాడ: పార్వతీపురం నుంచి కూనేరు మధ్య ఉన్న అంతర్ రాష్ట్ర రహదారిపై ప్రయాణం ప్రమాదభరితంగా ఉందని సీపీఎం నాయకులు కె.సాంబమూర్తి అన్నారు. శనివారం కొమరాడలో అంతర్ రాష్ట్ర రహదారిపై ఆయన రాస్తారోకో నిర్వహించారు. అంతర్ రాష్ట్ర రహదారిపై ఎక్కడపడితే అక్కడ స్పీడ్ బ్రేకర్లు పెద్దవి వేయడంతో వాహనాలు దెబ్బతింటున్నాయన్నారు. కొమరాడలో అంతర్ రాష్ట్ర రహదారిపై పెద్ద పెద్ద గోతులు పడ్డాయన్నారు. వీటితో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కొమరాడ పోలీసులు ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి గోతులు పూడ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



రహదారిపై రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

తోటపల్లిలో ప్రత్యేక పూజలు

తోటపల్లి (గరుగుబిల్లి): తోటపల్లి శ్రీవేంకటేశ్వర, కోదండ రామస్వామి ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి అధికంగా భక్తులు తరలివచ్చిర స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా ఉభయ దేవాలయాల్లో ఆలయ అర్చకులు వీవీ అప్పలాచార్యులు, పీవీ గోపాలకృష్ణమాచార్యులు, కె.శ్రీనివాసాచార్యులు సుప్రభాత సేవ, నిత్యారాధన, విశేష హోమాలు, పుణ్యహవాచనం, శాత్తుముర్రై, విశ్వక్సేన పూజలు, చరిత్ర పఠనం నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఉచిత ప్రసాదాలు, అన్న సమారాధనను ఆలయ ఈవో వి.ప్రకాశరావు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది మార్కొండ మురళీనాయుడు, మరిశర్ల బలరాంనాయుడు, జి.శ్రీధర్, సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.


స్వామివారిని దర్శించుకొనేందుకు బారులుతీరిన భక్తులు

వాడవాడలా వినాయకుని కొలువు


కురుపాం పైనలవీధిలో నెలకొన్ని గణనాథుడు

గరుగుబిల్లి: మండలంలో శుక్రవారం ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వాడవాడలా గణనాథుడిని ప్రతిష్ఠించారు. కొన్ని గ్రామాల్లో మూడు రాత్రులు, మరికొన్ని గ్రామాల్లో 5 రాత్రులు, మరికొన్ని గ్రామాల్లో నవరాత్రులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆకర్షణీయంగా విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు. ఈ ఏడాది ఉత్సవాలను అధికంగా యువత నిర్వహిస్తున్నారు. అలాగే గ్రామ పరిధిలో ప్రతి ఇంటిలో వినాయకునికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

గ్రామాల్లో అన్నసమారాధన

వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలో శనివారం ముమ్మరంగా అన్నసమారా ధన కార్యక్రమాలు నిర్వహించారు. నాగూరులో సర్పంచ్ అక్కేన మధుసూదనరావుతో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు. అలాగే గొట్టివలస, తదితర ప్రాంతాల్లో అన్న సమారాధన నిర్వహించారు. వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

గ్రామ గ్రామాన ఏకదంతునికి పూజలు

కొమరాడ: మండలంలో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రతీ గ్రామాన ఏకదంతుని విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తులు పూజలు నిర్వహించారు. పల్లెలతో పాటు పెద్ద గ్రామాల్లో కూడా వీధి వీధికి గుణనాథుని విగ్రహాలు ప్రతిష్ఠించి పూజలు చేపట్టారు.

ఘనంగా వినయక చవితి

కురుపాం రూరల్: వినాయక చవితి పర్వదినాన్ని మండల ప్రజానీకం ఘనంగా నిర్వహించుకున్నారు. ధర్మలక్ష్మీపురం, మొండెంఖల్, శివ్వన్నపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు పలువురుని ఆకర్షిస్తున్నాయి. గుమ్మ, పి.లేవిడి, నీలకంఠాపురం, పెదగొత్తిలి, వలసబల్లేరు, చప్పగొత్తిలి, ఒబ్బంగి, గుజ్జుపాడు, గోళ్లవలస, సీతంపేట, సంగెడ్డ గ్రామాల్లోని యువత వినాయకుని విగ్రహాలు ప్ర తిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. కొన్ని గ్రామాల్లో 7 రోజులు, మరి కొన్ని చోట్ల 9 రాత్రులు వినాయకుని కొలవనున్నారు. అన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠ శాలల్లో బాలబాలికలకు ప్రత్యేక పిండి వంటలు చేసి పెట్టారు.

కురుపాంలో వినాయ చవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రధాన రహదారిలో వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అలాగే పైనలవీధి, బ్యాంకు, తదితర వీధుల్లో వినాయకుని మండపాలను నెలకొల్పారు.


గుమ్మలక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన ప్రతిక

ప్రతీ వీధిలో పండుగ వాతావారణం కనిపిస్తోంది.

వీధికో వినాయకుడు

గుమ్మలక్ష్మీపురం: గ్రామాల్లో వీధి వీధినా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా చేసుకుంటున్నారు. యువత పెద్ద ఎత్తున వినాయక ఉత్సవాల్లో పాల్గొవడం విశేషం. పెద్ద గ్రామాల్లో వీధి వీధిన పోటీ పడి పెద్ద పెద్ద విగ్రహాలు పెడుతూ, కను విందైన దీపాలు ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాల్లో కులాలు, మతాల తేడా లేకుండా పాల్గొని చేస్తున్నారు. గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్ పేట, తదితర గ్రామాల్లో వందకు పైగా వినాయక మండపాలు ఏర్పాటు చేశారు.

వీధుల్లో ప్రవహిస్తున్న మురుగు నీరు

అప్పయ్యపేట (సీతానగరం): అప్పయ్యపేటలో పూర్తిస్థాయిలో పక్కా కాలువలు నిర్మించకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ గ్రామం అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. గ్రామంలో చాలా వీధుల్లో పక్కా కాలువలు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. దీంతో వాడుక నీటితో పాటు వర్షపు నీరు రహదారిపైనే చేరిన పరిస్థితి ఏర్పడింది. మరి కొన్ని చోట్ల తాగునీటి కుళాయిలు, మంచినీటి బోర్లు వద్ద మురుగు నీరు నిల్వ ఉండడంతో కలుషితమై తరచూ రోగాల బారీన పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ ఆధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


బోరు వద్ద నిలిచిపోయిన మురుగునీరు

వాహనదారునికి బీమా ఉండాలి

సంతోషపురం (గరుగుబిల్లి): వాహనాలకు విధిగా బీమా ఉండాలని ఏఎస్‌ఐ ఆర్.సత్యంనాయుడు సూచించారు. శనివారం సంతోషపురం ప్రాంతంలో వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్, లైసెన్స్, బీమా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. రెండు సార్లు కేసులు నమోదైతే వాహనం సీజ్‌తో పాటు అరెస్టులు తప్పవన్నారు. నిషేధించిన గుట్కాలు, ఖైనీలు తరలించినా, విక్రయించినా చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీలో హెచ్‌సీ టీవీ రమణ ఉన్నారు.


వాహనపత్రాలను పరిశీలిస్తున్న ఏఎస్ఐ సత్యంనాయుడు

ఉపాధ్యాయునిపై దాడి దారుణం

గరుగుబిల్లి: విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయునిపై దాడులకు పాల్పడ్డ వారిపై చర్యలు చేపట్టాలని శనివారం ఎంపీడీవో జి.పార్వతికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా గౌరవధ్యక్షుడు బంకురు జోగినాయుడు మాట్లాడుతూ పెద్దూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బి.రవికుమార్‌పై గురువారం పాఠశాలలో శ్రీకాకుళం జిల్లా ఖజానా అధికా రిగా పనిచేస్తున్న గునాన నిర్మలమ్మ, పార్వ తీపురం ఉప ఖజానాలో పనిచేస్తున్న కొంత మంది అధికారులతో కలిసి దాడి చేశారన్నారు. వీరి మధ్య వ్యక్తిగత భేదాభిప్రాయాలు ఉంటే బయట చూసుకోవాలి తప్ప పాఠశాల ని ర్వహణ సమయంలో ఉన్న ఉపాధ్యాయునిపై దాడులు చేయడం మంచిదికాదన్నారు. దాడుల కు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవోతో పాటు తహసీల్దార్, ఎస్‌ఐకు వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు గొట్టాపు ప్రభాకరరావు, ఎం.రామారావు, యూటీ ఎఫ్ నాయకులు కె.సింహాచలం, పి.శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ నాయకులు ఎం.మహేష్, ఎస్‌వీఎస్ ప్రసాద్, పీఆర్‌టీయూ నాయకులు కె.రవీంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న ప్రతినిధులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పించన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వేధింపుల మంటల్లో..

(నెల్లిమర్ల)

పెళ్లయిన ఆర్నెళ్లకే ఓ కోడలు అగ్నికి ఆహుతి అయింది. కన్నవారింటి నుంచి అత్తవారింటికి వచ్చిన రెండు గంటల్లోపే మంటల్లో చిక్కుకుని మసైపోయింది. ఇంటి వెనుక వైపున ఉన్న బాత్‌రూం ఈ దారుణానికి మౌన సాక్షిగా మిగిలిపోయింది. అత్తవారి వేధింపులు భరించలేక నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిందా ? లేక అత్తింటి వారే హత్య చేసి నిప్పంటించారా? అనేది పోలీసు విచారణలో తేలాల్సి ఉంది. నెల్లిమర్ల అలబాన వీధిలో శనివారం చోటుచేసుకున్న ఈ సంఘటన సంచలనంగా నిలిచింది.

నెల్లిమర్ల అలబాన వీధికి చెందిన కారుకొండ రామారావు, చీపురుపల్లి మండలం కుమరాం గ్రామానికి చెందిన పల్ల రాజేశ్వరిల(19) వివాహం ఈ ఏడాది ఫిబ్రవరంలో జరిగింది. ఈ సమయంలో రాజేశ్వరి తల్లి దండ్రులు రామారావుకు రూ4.50 లక్షల కట్నంతో పాటు ఇతర లాంఛనాలు కూడా అందజేశారు. వివాహం జరిగిన తర్వాత రాజేశ్వరి తల్లిదండ్రులు ఉపాధి రీత్యా విశాఖపట్నం వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. దీంతో రాజేశ్వరి తన తల్లిదండ్రుల వద్దకు తరచూ విశాఖపట్నం వెళ్లి వస్తుండేది. ఈ క్రమంలో అత్తింటి వారు అనుమానం పెంచుకుని తనను తీవ్రంగా వేధిస్తున్నారంటూ తల్లిదండ్రులకు తెలియపరిచింది. కొత్త కాపురం కావడంతో ఆమెకు నచ్చజెప్పి, సంసారం చక్కదిద్దుకోవాలని సూచించిన ఆమె తల్లిదండ్రులు వినాయకచవితి పండగ అనంతరం తమ రెండో కుమార్తెను తోడుగా ఇచ్చి శనివారం ఉదయం నెల్లిమర్ల పంపారు. అక్క రాజేశ్వరిని ఆమె అత్తింటి వద్ద దించేసిన ఆమె చెల్లెలు తను గ్రామంలోనే ఉన్న బంధువుల ఇంటికి వెళ్లి వస్తానని వెళ్లింది. ఉదయం 10 గంటలకు అత్తింట అడుగుపెట్టిన రాజేశ్వరి 12 గంటల సమయంలో బాత్‌రూంలోకి వెళ్లి ఒంటికి నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిందం టూ ఆమె అత్త బంధువులకు సమాచారం ఇచ్చింది. ఈ వార్త దావానలంలా వ్యాపించడంతో గ్రామస్థులు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. అప్పటికే మంటల్లో కాలిపోతున్న రాజేశ్వరిని చూసి చలించిపోయారు. కాగా ఆ సమయంలో ఆమె కేకలు వేయడం గానీ, బాధతో అరవడం గానీ చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.



సంఘటన జరిగిన ఇంటి వద్ద గుమిగూడిన జనం, మృతురాలి తల్లి వద్ద వివరాలు సేకరిస్తున్న డీఎస్పీ రమణ

అత్తవారింటి పనేనా...?

రాజేశ్వరి అత్తవారింటి చేతిలో హత్యకు గురై ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు ఒకవేళ ఆత్మహత్యకు పాల్పడి ఉంటే మంటల బాధతో అరవడం, లేదంటే బయటకు పరుగులు పెట్టడం చేసి ఉండేదని భావిస్తున్నారు. రాజేశ్వరి శరీరం పూర్తిగా కాలిపోయే వరకు విషయం బయటకు పొక్కలేదంటే అత్తింటివారే హత్య చేసి... ఆ తర్వాత నిప్పంటించి ఉంటారనే అనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవం ఏమిటనేది పోస్టుమార్టంలో వెలుగుచూసే అవకాశముందని అంటున్నారు.

హత్య చేసి కాల్చేశారు

రాజేశ్వరిని అత్త, ఆడపడుచు, భర్త కలసి హత్య చేసి, అనంతరం కాల్చేశారని తల్లి తవుడమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెళ్లైన తరువాత ఈ ఆరునెలల్లో తన కుమార్తెను తీవ్రస్థాయిలో బాధించారని ఆమె పోలీసులకు వివరించింది. తమ కుమార్తె ఆత్మ హత్యకు పాల్పడేటంత పిరికిది కాదని ఆమె పోలీసులకు వివరించింది.

పరిశీలించిన డీఎస్పీ

సంఘటనా స్థలాన్ని విజయనగరం డీఎస్పీ ఏవీ రమణ పరిశీలించారు. సంఘటన వివరాలపై అత్త, భర్త, ఆడపడుచులు, మృతురాలి తల్లిదండ్రులతోనూ మాట్లాడి ఆరా తీశారు. విజయనగరం రూరల్ సీఐ దాసరి లక్ష్మణరావు, నెల్లిమర్ల ఇన్‌చార్జి ఎస్.ఐ ఎస్.రవి విచారణ చేపట్టారు. మృతురాలు రాజేశ్వరి అత్త, భర్తను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని డిప్యూటీ తహసీల్దార్ షేక్ ఇబ్రహీం, వీఆర్వో జగదీష్ సందర్శించారు.

బడుగులపై పిడుగు

(మొదటిపేజీ తరువాయి)

నాగమణి, కుమారుడు సాయి వున్నారు. శనివారం గ్రామంలోని వెంకటరాయుడు చెరువుకింద పొలం పనులకు వెళ్లాడు. మధ్యాహ్నం మూడుగంటల సమయంలో పార పనిచేస్తుండగా వర్షం కురవకుండానే మెరుపులు మెరిశాయి. ఆ వెంటనే పిడుగు పడటంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ఇదే మండలం రంగాపురం పంచాయతీ శివారు కుర్మవరం గ్రామానికి చెందిన కెల్ల దాలమ్మ పొలం పనులు చేస్తున్న కుమారులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు చవిటివాని బంద సమీపంలోని పొలంవద్దకు వెళ్లింది. వారికి భోజనం పెట్టి తిరిగి వస్తుండగా పిడుగు పడి చనిపోయింది. ఖాసాపేటకు చెందిన ఎర్నాయుడుది నిరుపేద కుటుంబం. కుటుంబానికి పెద్ద దిక్కైన ఎర్నాయుడు కాయకష్టంతోనే ఇల్లు గడిచేది. ఇప్పుడు కుటుంబపెద్ద చనిపోవడంతో దిక్కులేనిదిగా మారింది. వారిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. రెండురోజుల వ్యవధిలో పిడుగు పాటుకు మండలంలోని ఐదుగురు మృత్యువాత పడటంతో రైతులు భయపడిపోతున్నారు. పొలం పనులకు వెళ్లడానికి జంకుతున్నారు. ఎప్పుడు ఎలా ప్రమాదం ముంచుకొస్తుందో తెలియక హడలిపోతున్నారు.

శోకసంద్రంలో ఖాసాపేట

మూడురోజులవ్యవధిలో పిడుగుపాటుకు ముగ్గురు రైతులు మరణించడంతో ఖాసాపేట శోకసంద్రంగా మారింది. ఎప్పుడూ లేని విధంగా గ్రామంలో వరుసగా ప్రమాదాలు జరుగుతుండటంతో పొలం పనులు చేస్తున్న రైతులు బెంబేలెత్తున్నారు. జామి మండలం కలగాడకు చెందిన బాదిరెడ్డి సన్యాసినాయుడు(51) శనివారం ఉదయం పశువులు మేపేందుకు వెళ్లాడు. సాయంత్రం 4గంటల సమయంలో వర్షంతో పాటు పిడుగుపడి సన్యాసినాయుడుతో పాటు అతడి పాడిగెదె అక్కడిక్కడే మృతిచెందారు. ఇతనికి భార్య సన్యాసమ్మ, కుమార్తెలు గౌరి, ఇందిర, కుమారుడు వెంకటరావు ఉన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

పిడుగుపాటుకు మృతిచెందిన కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. వీరికి చంద్రన్న బీమా పథకం ద్వారా ఆర్థిక సాయం అందే లా చూస్తామని కాకినాడ నుంచి 'ఆంధ్రజ్యోతి'కి ఫోన్‌లో వివరించారు.

సెస్.. తుస్

(మొదటిపేజీ తరువాయి)

నడుస్తున్నాయి. నిర్వహణ ఖర్చులు తప్పితే ప్రభుత్వం నుంచి పెద్దగా నిధులు రావడం లేదు. గ్రంథాలయాల నిర్వాహణకు ప్రధాన ఆధారం గ్రామ పంచాయతీల నుంచి వచ్చే ఎనిమిది శాతం చెస్. ఈ నిధులను గ్రామ పంచాయతీలు అందివ్వడం లేదు. జిల్లా గ్రంథాలయ సంస్థ నుంచి ఎన్ని విన్నపాలు వెళ్లినా సంబంధిత నిధులు అందించేందుకు జిల్లా పంచాయతీ అధికారులు ముందుకు రావటం లేదు. ఫలితంగా గ్రంథాలయాలు మూత పడే స్థాయికి చేరుకుంటున్నాయి. గ్రంథాలయాల్లో చదువుకుని ఉద్యోగాలు సాధించిన వారెందరో ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 456 మంది గ్రంథాలయాల్లోనే చదువుకుని పోటీ పరీక్షలకు సిద్ధమై ఉద్యోగాలు సాధించారని గ్రంథాలయ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. నిరుపేద విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతుంటారు. ఇక్కడుండే పుస్తకాలే వారికి ఆధారం. అయితే నిధుల లేమితో చాలా గ్రంథాలయాల నిర్వహణే భారంగా మారింది.

సర్పంచులు ఆలోచించాలి

గ్రామ పంచాయతీల నుంచి గ్రంథాలయాలకు కేటాయించాల్సిన నిధులను ఏటా అందిస్తే గ్రంథాలయాలకు ఎంతో ఆసరా కానున్నాయి. గ్రామ పంచాయతీలు వసూలు చేసే ఇళ్ల పన్నుల నుంచి కొంత శాతం వీటికి కేటాయించాలి. గ్రంథా లయాలకు ప్రతి రూ.100 వద్ద రూ.8 చెల్లించాలి. 2007-08 నుంచి అంటే నేటికి పదేళ్లుగా గ్రంథాలయ పన్ను గ్రామ పంచాయతీలు చెల్లించడం లేదు. ఇళ్ల పన్నులను వసూలు చేసేటపుడే గ్రంథాలయ పన్నును కూడా కలిపి వసూలు చేస్తారు. అంటే ప్రజల నుంచి వసూలు చేస్తున్నప్పటికీ గ్రంథాలయ సంస్థకు గ్రామ పంచాయతీలు సెస్ చెల్లించడం లేదు. గ్రంథాలయ పన్ను రావాలంటే ఈఓపీఆర్‌డీలు, డీఎల్‌పీవో, డీపీవో సహకారం కావాలి. వీరు పెద్దగా పట్టించుకోని కారణంగా సర్పంచులూ ముందుకురావడం లేదు. గ్రామ పంచాయతీలకు ఇటీవల ఇళ్ల పన్నులు ఆశాజనకంగా వసూలవుతున్నాయి. ఇవి కాకుండా 14వ ఆర్థిక సంఘ నిధులు, స్థానికంగా ఉన్న ఆదాయ వనరుల్లో భాగంగా సీనరైజ్, మార్కెట్, వినోదపన్నులు ఇలా వేర్వేరు మార్గాల్లో ఆదాయం సమకూరుతుంటుంది. కాని ఇళ్ల పన్నుల నుంచి మాత్రమే ఎనిమిది శాతం గ్రంథాలయ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. పదేళ్లుగా చెల్లించిన పరిస్థితి లేదు.

దీంతో నిధులు లేని గ్రంథాలయ సంస్థగా మిగిలింది. ఫలితంగా జిల్లాలోని 40 శాఖా గ్రంథాలయాలు, ఒక జిల్లా గ్రంథాలయం నిధుల కోసం అల్లాడిపోతోంది. ఇదిలా ఉండగా



జిల్లా గ్రంథాలయ భవనం మరమ్మతులకు గురైంది. కార్యదర్శి/జిల్లా గ్రంథాలయ అధికారి గది శ్లాబ్ పెచ్చులు ఊడిపోతున్నాయి. మరమ్మతులు చేయటం లేదు. నూతనంగా భవనం నిర్మించే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో పంచాయతీలు చెల్లించాల్సిన నిధులు కేటాయించేలా కలెక్టర్ చర్యలు తీసుకుంటే గ్రంథాలయాలకు మళ్లీ జీవం పోషినట్లవుతుంది.

పేదళ్లుగా బకాయిలు ఇలా...

ఏడాది	డిమాండ్	వసూలు	గ్రంథాలయ పన్ను
2012-13	10..00	8కోట్లు	64 లక్షలు
2013-14	12.00	9.02 కోట్లు	72.16 లక్షలు
2014-15	14.50	10.10 కోట్లు	80.8 లక్షలు
2015-16	16.97	12.21 కోట్లు	96 లక్షలు
2016-17	18.06	14.69 కోట్లు	1.17 కోట్లు
2017-18	20 (కోట్లు ఉంటుందని అంచాన)		

రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wrist-watch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో గెలవలేని దాన్ని, చిరునవ్వుతో గెలవగలం.

- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▶ ....
2. BSTE ▶ ....
3. TYCI ▶ ....
4. KTEI ▶ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▶ ....
2. నంపీడ ▶ ....
3. విర్ణంస్తీ ▶ ....
4. ర్లనిక్ష్యం ▶ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి కైరోస్- ద పర్‌సెప్షన్ అని పేరు పెట్టింది. కైరోస్ అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చారు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే కైరోస్- ద పర్‌సెప్షన్. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ



పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in

నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి

i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, brook, cloak, cottage, grandma, hood
hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : పాలన
జంతర్‌మంతర్ : 1. స్వభావం 2. పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

క్రీడా సంబరం



హ్యాండ్‌బాల్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

నవోదయలో ఐదు రాష్ట్రాల హ్యాండ్‌బాల్ పోటీలు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి: జడ్పీ చైర్‌పర్సన్

శృంగవరపుకోట రూరల్: కిల్తంపాలెం నవోదయ విద్యాలయంలో రీజనల్ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు శనివారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. పోటీలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు కేరళ, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలు ప్రారంభించారు. అనంతరం చైర్‌పర్సన్ జాతీయ, క్రీడా పతాకాలు అవిష్కరించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ప్రిన్సిపాల్ దామ అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో స్వాతీరాణి మాట్లాడుతూ, పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. క్రీడాస్ఫూర్తితో పాల్గొని, శక్తి సామర్థ్యాలను చాటాలని ఆకాంక్షించారు. అనంతరం నవోదయ విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. స్కిప్పింగ్ రోప్ నృత్యం, శ్రీకృష్ణ లీలా కళా రూపకం ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి వెంకన్న, జడ్పీటీసీ సుకూరు రామలక్ష్మి, తలారీ సర్పంచ్ రెడ్డి భవానీ, కొత్తవలస ఏఎంసీ వైస్ చైర్మన్ ఇందుకూరి సావిత్రి, టీడీపీ నాయకులు యనమదల అనంతయ్య, కమలకుమారి, శ్రీకాకుళం నవోదయ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, కిల్తంపాలెం నవోదయ వైఎస్ ప్రిన్సిపాల్ సత్యవతి, అధ్యాపకులు రాఘవేంద్రరావు, త్రినాథరావు, మూర్తి, రవిరాజా తదితరులు పాల్గొన్నారు.

● హోరాహోరీగా పోటీలు

ఈ పోటీల్లో ఐదు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా తలపడ్డారు. రీజినల్ పరిధిలో ఉన్న 64 నవోదయ విద్యాలయాలకు చెందిన సుమారు 450 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ముఖ్యంగా అండర్-14, 17, 19 విభాగాల్లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.



ఆకట్టుకున్న శ్రీకృష్ణ లీలా నృత్య రూపకం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న స్వాతీరాణి



క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న అతిథులు



క్రీడా జ్యోతి వెలిగిస్తున్న క్రీడాకారులు

నైపుణ్యాన్ని పెంపొందించుకోండి

● సాంకేతిక అంశాలపై దృష్టి తప్పనిసరి: ట్రైనీ ఐజీ సంజయ్





కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐజీ సంజయ్, హాజరైన అధికారులు, శిక్షణార్థులు

విజయనగరం క్రైం: శిక్షణలో ఇస్తున్న నైపుణ్యాలపై అవగాహన పెంపొందించుకుని విధి నిర్వహణలో అనుసరించాలని ట్రైనీ ఐజీ ఎన్.సంజయ్ సూచించారు. పోలీసు శిక్షణ కళాశాలలో శనివారం ఆయన మాట్లాడుతూ, సాంకేతికపరంగా శిక్షణ సమయంలో ఇస్తున్న అంశాలపై ప్రతీ ఒక్కరూ దృష్టిసారించాలన్నారు. కంప్యూటర్, డ్రైవింగ్, స్విమ్మింగ్ తదితర రంగాల్లో నిపుణుల్లా తయారవ్వాలన్నారు. కళాశాలలో శిక్షణ పొందుతున్న వారంతా ఇక్కడ అందుబాటులో ఉన్న టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. శిక్షణ సమయంలో శారీరక దారుఢ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. శిక్షణలో ఇస్తున్న అంశాలను విధుల్లో ఉన్నంతకాలం ఆచరించాలని సూచించారు. ఎస్పీ పాలరాజు మాట్లాడుతూ, ప్రతీ అధికారి సాంకేతిక రంగంలో నిష్ణాతులై నేర పరిశోధనలో ఆంధ్రాను దేశంలో మొదటి స్థానంలో ఉండేలా చూడాలన్నారు. పోలీసు శిక్షణ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజశిఖామణి అనుభవజ్ఞుడని, కిందస్థాయి నుంచి అధికారి వరకు శిక్షణ ఇచ్చి, వారిని మంచి అనుభవజ్ఞులుగా తయారు చేస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రాజశిఖామణి మాట్లాడుతూ, కళాశాలలో శిక్షణ పొందుతున్న కానిస్టేబుల్ నుంచి అధికారి వరకు శిక్షణాంశాలపై దృష్టి సారించాలన్నారు. డీజీపీ, ఐజీపీ ఆశయాలు, ఆలోచనలకు దీటుగా శిక్షణ ఇస్తున్నామన్నారు. తొమ్మిది నెలలపాటు శిక్షణ ముగిసే వరకు సాంకేతికపరమైన పద్ధతుల ప్రకారం శిక్షణ ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్తిరాజు, డీఎస్పీలు, సీఐలు, శిక్షణా సిబ్బంది పాల్గొన్నారు.

టేబుల్ టెన్నిస్ పోటీలకు జరజాపుపేట విద్యార్థులు

నెల్లిమర్ల: జరజాపుపేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్ -14 విభాగంలో సముద్రపు శ్రీనివాసరావు, హరి శివశంకర్, అండర్-17 విభాగంలో కనకల సతీష్, ఎర్నింటి శ్యామ్‌నవీన్, కొత్తపల్లి సాయి ఎంపికైనట్టు హెచ్ఎం రాధాకృష్ణ తెలిపారు. వీరు సెప్టెంబరు నెలలో కృష్ణా జిల్లాలో జరగనున్న పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు.

విద్యార్థులను గ్రామ నాయకులు అవనాపు సత్యనారాయణ, నల్లి శేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ మద్దిల గౌరి, వ్యాయామ ఉపాధ్యాయుడు నడిపేన సూర్యనారాయణ తదితరులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

మెరకముడిదాం: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఉత్తరావల్లి జడ్పీ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బొమ్మి దిలీప్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.గౌరీప్రసాద్ దిలీప్‌ను అభినందించారు. జిల్లాస్థాయిలో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో దిలీప్ మంచి ప్రతిభ కనబర్చడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో ఒంగోలులో జరగనున్న పోటీల్లో దిలీప్ పాల్గొంటాడు. పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపికపై పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజశేఖర్‌నాయుడు, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పూసపాటిరేగలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పూసపాటిరేగ: పూసపాటిరేగ జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు గురజాపు లోకేష్, పతివాడ ధనలక్ష్మి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. శనివారం విజయనగరం అయోధ్య మైదా నంలో జరిగిన జిల్లాస్థాయి అండర్- 14 ఖోఖో పోటీల్లో విశేష ప్రతిభ చూపారు. వీరిని హెచ్ఎం ఎం.వెంకటాచారి, ఉపాధ్యాయుడు శేషు తదితరులు అభినందించారు.

కొత్తవలస: గుంటూరులో అక్టోబరు నెలలో జరగనున్న అండర్-14 క్రికెట్ పోటీలకు కంటకాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి చంటి ఎంపికైనట్టు హెచ్ఎం వి.అరుణ్‌కుమార్ తెలిపారు. ఈనెల 23న విజయనగరం ఎంఆర్ కళాశాలలో జరిగిన క్రికెట్ పోటీలో చంటి ప్రతిభ కనబరిచాడు.

కొత్తవలస: మండలంలోని లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలకు చెందిన పది మంది విద్యార్థులు తైక్వాండో సబ్ జూనియర్స్ పోటీలకు ఎంపికైనట్టు కోచ్ ములపర్తి ప్రకాష్ తెలిపారు. వీరు ఆదివారం విజయనగరం భాష్యం పాఠశాలలో జరగనున్న పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.





నెల్లిమర్ల, మెరకముడిదాంలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సమస్యల పరిష్కారానికే సదస్సులు

తెర్లాం: రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమిటి, లోచర్ల గ్రామాల్లో సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కె.సుభాష్ బాబు ఆయా గ్రామాల రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పట్టాదారు పాసు పుస్తకాలు, అడంగల్, భూములు ఆన్‌లైన్ చేయాలంటూ వినతులు వచ్చినట్టు తెలిపారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ, ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బి.సంతోషి కుమారి, మండల సర్వేయర్ పోలిపల్లి, వీఆర్వోలు బి.శ్రీని వాసరావు, పాపారావు, రైతులు పాల్గొన్నారు.

కషాయాల దుకాణాలు ఏర్పాటు

బొబ్బిలి రూరల్: మెట్టవలసలో శనివారం ప్రకృతి వ్యవసాయంలో వివిధ పంటలకు ఉపయోగించే కషాయాల దుకాణాలు ఏర్పాటు చేస్తున్నట్టు ఏవో ఎం.శ్యాంసుందరరావు తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు అవసరమయ్యే బ్రహ్మాస్త్రం, సీమాస్త్రం తయారు చేసి, అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఎన్.జోగినాయుడు, సీఆర్‌పీలు మోహనరావు, సీఏ వి.లక్ష్మి, ప్రభాకరరావు, రైతులు పాల్గొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



మద్యం బాటిల్స్, పట్టుబడిన నిందితుడుతో పోలీసులు

బొబ్బిలి: ప్రభుత్వం బెల్టుషాపులను నిషేధించిందని, అయినా కొంతమంది అక్రమంగా విక్రయిస్తున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి పట్టణ సీఐ వై.రవి హెచ్చరించారు. శుక్రవారం ఆయన బొబ్బిలి పోలీసు స్టేషన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ, నరసింహునిపేటలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఈశ్వరరావు ఇంటిపై దాడి చేసి, 29 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని, అలాగే దిబ్బగుడివలస కొల్లి కృష్ణ ఇంట్లో దాడి చేసి 19 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వీరిరువురిపై కేసులు నమోదు చేసి, పోలీసు స్టేషన్‌కు తరలించామన్నారు. గ్రామాల్లో తనిఖీలు చేస్తున్నామని, బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఒకటి, రెండుసార్లు సాధారణ కేసులు నమోదు చేసి, మూడోసారి దొరికితే రౌడీషీటర్ ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు.

రైతుల సంక్షేమానికి పెద్దపీట

పార్వతీపురం/టౌన్: రైతు సంక్షేమానికి ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నట్టు ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ 2022కి రైతుల ఆదాయాన్ని పెంచాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సంక ల్పస్ సిద్ధి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. సోమవారం గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర సమీపంలో ఉద్యానవన విశ్వవిద్యాలయంలో కృషి విజ్ఞాన కేంద్రం రస్తా కుంటుబాయి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు, రాష్ట్ర మంత్రి సుజయకృష్ణ రంగారావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారన్నారు. వ్యక్తిగత గోప్యత ప్రాథమిక హక్కు అని అత్యున్నత ధర్మాసనం తీర్పును ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఆధార్ కార్డు అనుసంధానం అనేది మంచిదే కానీ, మన సమాచారం భారతదేశ హద్దులు దాటకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఓబీసీ వర్గీకరణతో సామాజిక, ఆర్థిక, రాజకీయ పరంగా న్యాయం జరుగు తుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువనున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలను అందజేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దొగ్గ మోహన్, టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు కోలా వెంకటరావు, జి.రామ్మూర్తి, ఎఎంసీ మాజీ చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు బార్నాల సీతారాం, రెడ్డి రవికుమార్, చొక్కాపు వెంకటరమణ, మండల టీడీపీ యువజన సంఘ నాయకులు జాగాన రవిశంకర్ పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న ద్వారపురెడ్డి

జైజై గణేశా!

- గ్రామాల్లో కొలువుదీరిన గణనాథుడు
- సర్వంగా సుందరంగా మండపాలు



నారాయణప్పవలస ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పూజలు చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



జగన్నాథపురంలో పూజలు చేస్తున్న మహిళలు

తెర్లాం: వినాయక చవితి సందర్భంగా శుక్రవారం తెర్లాంలో ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామగ్రామాన గణపతి విగ్రహాలు ప్రతిష్ఠించి, ప్రత్యేక పూజలు చేశారు. గణనాథుడికి ఇష్టమైన కుడుములు, ఉండ్రాళ్లు, అటుకులు ప్రసాదంగా సమర్పించారు. పలు గ్రామాల్లో మండపాలు ఏర్పాటు చేసి, నవరాత్రి ఉత్సవాలు నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు.

బొబ్బిలి రూరల్: మండల వ్యాప్తంగా శుక్రవారం వినాయక నవరాత్రులు ప్రారంభమయ్యాయి. మెట్టవలస, నారాయణప్పవలస, కొత్తపెంట తదితర గ్రామాల్లో మండపాలు ఏర్పాటు చేసి, గణనాథుడిని కొలువుదీర్చారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ, వినాయకునికి 21 పత్రాలతో పూజలు చేస్తే విద్యార్థులకు ఆయురారోగ్యం, చదువు, సంస్కారం వస్తుందన్నారు. విఘ్నాలు తొలగించేందుకు విఘ్నేశ్వరునికి భక్తితో పూజలు చేయాలన్నారు. వినాయకునికి అత్యంత ప్రీతికరమైన గరికెలు, పత్రాలతో పూజలు చేస్తే సర్వ శుభాలు కలుగుతాయని అర్చక స్వామ శేఖర్ శాస్త్రి తెలిపారు.

రామభద్రపురం: మండల కేంద్రంతోపాటు 22 పంచాయతీల్లో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో మండపాలు సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలు, రకరకాల వేషధారణలతో అలంకరించారు.

బొబ్బిలి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వాడవాడలా విఘ్నగణపతులు కొలువుదీరాయి. ఉదయం నుంచి గణపతులను మండపాల్లోకి ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. జగన్నాథపురంలో దుర్గాసమేతా వినాయక ప్రతిమలు ప్రతిష్ఠించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని అల్లంరాజువారి వీధిలో 52 కేజీల పసుపుకొమ్ములతో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. దీన్ని చూసేందుకు పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



రామభద్రపురంలో కొలువుదీరిన గణనాథుడు

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి





బొబ్బిలి, నారాయణప్పవలసలో థెరిస్సా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

బొబ్బిలి రూరల్: విద్యార్థి దశ నుంచే విద్యార్థులు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని విశ్రాంత తహసీల్దార్ ఆర్.స్వామినాయుడు తెలిపారు. నారాయణప్పవలస ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం జేసీ రాజు ఆధ్వర్యంలో శనివారం మదర్ థెరిస్సా జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామినాయుడు మాట్లాడుతూ, మదర్ థెరిస్సా సేవా కార్యక్రమాలు ప్రపంచానికి ఆదర్శమన్నారు. హెచ్‌ఎం జేసీ రాజు మాట్లాడుతూ, సర్వ మానవాళికి అమ్మగా ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. 123 దేశాల్లో 610 సంస్థలు స్థాపించి, హెచ్ఐవీ, ఎయిడ్స్, కుష్టు, క్షయ వ్యాధిగ్రస్థులకు ఆశ్రయం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రమణమ్మ, నాగరాజు, మురళీ, రాజు, సూర్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

బొబ్బిలి: సంఘ సేవకురాలు మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బేబినాయన అన్నారు. శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి స్వగృహంలో మదర్ థెరిస్సా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి అచ్యుతవల్లి, బేబినాయనలు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం బేబినాయన మాట్లాడుతూ, మదర్ థెరిస్సా భారతదేశంలోని పేదలకు విశేష సేవలు అందించారన్నారు. ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం దేశ పౌరసత్వం ఇవ్వడమే కాకుండా ప్రతిష్టాత్మకమైన భారతరత్న బిరుదు ప్రదానం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి తూములు భాస్కరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రాంబార్కి శరత్, కౌన్సిలర్‌లు రౌతు రామ్మూర్తినాయుడు, పువ్వల శ్రీనివాసరావు, సుంకరి సాయిరమేష్, ఏగిరెడ్డి శ్రీధర్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి తెంటు శివప్పలనాయుడు, బొబ్బాది తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పనకు ప్రత్యేక చర్యలు

తోటపల్లి (గరుగుబిల్లి): గిరిజన మత్స్యకార కుటుంబాలు ఉపాధి కల్పనకు చర్యలు చేపడుతున్నామని మత్స్యశాఖ అదనపు డైరెక్టర్ కోటేశ్వరరావు అన్నారు. శనివారం తోటపల్లి ప్రాజెక్టు పరిధిలోని కుడి మట్టికట్ట ప్రాంతంలో సుమారు 200 మంది గిరిజన కుటుంబాలకు ఈత, వల విసరడం, వలలు అల్లికలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపల పట్టడంపై మెలకువల, పరీక్షలు నిర్వహించి అర్హులకు సంఘం ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించనున్నట్టు చెప్పారు. ఈ ప్రాంతంలో వనరులు అధికంగా ఉన్నాయని, ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఇప్పటికే 72 కుటుంబాలకు సంబంధించి తెప్పలు, వలలు, లైఫ్ జాకెట్లు అందించామన్నారు. వీటి కొనుగోలుకు ఒక్కొక్కరికి రూ.30 వేలు చొప్పున వెచ్చించినట్టు చెప్పారు. ప్రభుత్వం 80 శాతం, లబ్ధిదారులు 20 శాతం వెచ్చించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డీడీ కె.కనకరాజు, ఏడీలు దివాకర్, శ్రీనివాసరావు, ఎఫ్‌డీవో మురళీ పాల్గొన్నారు.

ఫ్లెక్సీ తొలగింపు

పార్వతీపురం టౌన్: పట్టణంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి వేసిన శిలా ఫలకంపై ఉన్న ఫ్లెక్సీని మున్సిపల్ అధికారులు శనివారం తొలగించారు. గురవారం టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే రహదారిలో శిలాఫలకంపై ఫ్లెక్సీలు ఏర్పాటుపై 'వాడుకున్న వారికి.. వాడుకున్నంత' అన్న కథనం ఆంధ్రజ్యోతిలో వెలువడింది. ఈ కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించి ఫ్లెక్సీని తొలగించారు. మళ్లీ ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తే జరిమానా విధించడం తప్పదని సంబంధింత యజమానికి హెచ్చరించారు.

ఒప్పంద కార్మికుల సమస్యలు పట్టవా?

పార్వతీపురం టౌన్: మున్సిలిటీలో ఒప్పంద కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జీవీ రమ ణ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద 151 జీవో ప్రకారం జీతాలు చెల్లించాలని కోరుతూ ఒప్పంద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దారుణమన్నారు. 2016 ఆగస్టు నుంచి కార్మికులకు బకాయిలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు గాంధీ పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

ఈనెల 23న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 24న బుక్ చేసిన బొబ్బిలి పట్టణ వినియోగదారులకు ఆదివారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- ఆనందో బ్రహ్మ
శ్రీవాసవి	- జయ జానకి నాయక
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- ప్రేమించే పనిలో ఉన్నా
శ్రీలక్ష్మి	- నేనే రాజు నేనే మంత్రి

గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

గుర్ల: పాడి పశువులకు వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు తెట్టంగి పశువైద్య శాల వైద్యాధికారి సీహెచ్ సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం గోషాడ గ్రామంలో పశువైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే నెల 10వ తేదీ వరకు గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. లేగదూడలు, ఆవులు, గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూరి నాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనం'పై కన్నేయండి!

- ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే
- విద్యార్థులకు అన్యాయం చేయొద్దు
- హెచ్‌ఎంలకు ఎమ్మెల్యే మృణాళిని సూచన




సమావేశానికి హాజరైన హెచ్ఎం, మాట్లాడుతున్న ఎమ్మెల్యే మృణాళిని

చీపురుపల్లి: పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనం కొలతలపై ఓ కన్నేసి ఉంచాలని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని హెచ్‌ఎంలకు సూచించారు. శనివారం మండల పరిషత్ సమావేశ భవనంలో నియోజకవర్గ స్థాయి ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కొన్ని చోట్ల మధ్యాహ్న భోజనంలో అక్రమాలు జరుగుతున్న విషయాన్ని గమనించానని, వంట సరుకుల వాడకంలో కొలతలు సక్రమంగా ఉన్నాయో లేదో చూడాలని అన్నారు. ఒక్కో విద్యార్థికి రోజుకు 150 గ్రాముల బియ్యం, 30 గ్రాముల కందిపప్పు, 75 గ్రాముల ఆయిల్ తప్పకుండా వినియోగించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. కొంతమంది ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని తెలిపారు. కొలతల ప్రకారం పప్పు ఇతర దినుసులు వంటకు వాడుతున్నారో లేదో గమనించాలన్నారు. ప్రైవేటు సంస్థల్లో విద్యార్థులతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల ఎదుగుదల తక్కువగా ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు.

చీపురుపల్లి నియోజక వర్గంలో 34 ఉన్నత, 36 ప్రాథమికోన్నత పాఠశాలలు, 4 కేజీబీవీలు, ఒక ఆదర్శ పాఠశాల ఉన్నాయి. విద్యతోపాటు ఆయా పాఠశాలల పరిధిలోని అన్ని అంశాల్లో శతశాతం సక్సెస్‌కు కృషి చేయాలని హెచ్‌ఎంలకు సూచించారు. తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, వసతులు సక్రమంగా ఉన్నాయో లేదో చూడాల్సిన బాధ్యత హెచ్‌ఎంలపై ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. డస్ట్ బిన్ సంస్కృతిని ప్రాథమిక స్థాయి నుంచే అలవాటు చేస్తే, క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. డిజిటల్ తరగతులను ప్రోత్సహించాలని, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాఠశాలలను, అంగన్‌వాడీలను సందర్శించాలని ఆమె సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. కేజీబీవీల్లో మధ్యాహ్న భోజన బాధ్యతలు ఆయా ఎస్‌వోలే నిర్వహిస్తున్నట్టు తెలిసిందని, అటువంటి వారిని తప్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అవసరమైన పాఠశాలలకు అదనపు గదులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ బలగం కృష్ణమూర్తి, జడ్పీటీసీలు మీసాల వరహాలనాయుడు, తిరుమలరాజు పద్మిని, ఎంపీపీలు పైల సింహాచలం, తాడ్డి సన్యాసినాయుడు, రెస్కో చైర్మన్ దన్నాన రామచంద్రుడు, ఎంఈవోలు జమ్ము మహలక్ష్మునాయుడు, రామారావు, సంజీవరావు, ప్రకాష్, తహసీల్దార్లు టీడీపీ నాయకుడు పైల బలరాం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు టై, బెల్టులు అందజేస్తున్న ఎంపీపీ

సేవా దృక్పథం అవసరం

మెరకముడిదాం: సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక సేవా దృక్పథం కలిగి ఉండాలని, యువత యువజన సంఘాలు ఏర్పాటు చేయాలని ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు పిలుపునిచ్చారు. భగీరథ యువజన సేవా సంఘం సమకూర్చిన టై, బెల్టులు, ఐడీ కార్డులు, బ్యాగులు శనివారం కొండలావేరు పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, భవిష్యత్‌లో భగీరథ సంఘం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్ పైడితల్లి, సర్పంచ్‌లు సీహెచ్ బంగారునాయుడు, ఉపాధ్యాయులు అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

మెరకముడిదాం: రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు తెలిపారు. శనివారం గర్భాం గ్రామంలో ఏర్పాటు చేసిన గాలికుంటి వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించి, మాట్లాడారు. మండలంలో నెల రోజులపాటు షెడ్యూల్ వారీగా పశువులకు గాలికుంటి వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్టు తెలిపారు. పశువైద్యాధికారి సతీష్ మాట్లాడుతూ, మండలంలోని దాదాపు 12000 పశువులకు టీకాలు వేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వై.మణి, పల్లి సతీష్‌కుమార్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథుడు

చీపురుపల్లి: పట్టణంలో వినాయక నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. విజయకాలనీ, గొల్లవీధి, గులివిందాడ అగ్రహారం, వంగపల్లిపేట, పిల్లపేట, కొత్త అగ్రహారం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో స్వామివారిని కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆయా ప్రాంతాల్లో ఊరేగింపు చేపట్టారు. విజయకాలనీ, గులివిందాడ అగ్రహారంలో జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, ఎంపీపీ రౌతు కాంతమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు ప్రత్యేక పూజలు చేశారు.

చీపురుపల్లి రూరల్: మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం గణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలకు సెలవు ప్రకటించినప్పటికీ, విద్యార్థులు, కొంతమంది ఉపాధ్యాయులు ఉదయాన్నే పాఠశాలకు చేరుకొని, గణనాథునికి పూజలు చేశారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

బొబ్బిలి: ప్రభుత్వం బెల్టుషాపులను నిషేధించిందని, అయినా కొంతమంది అక్రమంగా విక్రయిస్తున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి పట్టణ సీఐ వై.రవి హెచ్చరించారు. శుక్రవారం ఆయన బొబ్బిలి పోలీసు స్టేషన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ, నరసింహునిపేటలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఈశ్వరరావు ఇంటిపై దాడి చేసి, 29 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. శనివారం ఉదయం దిబ్బగుడివలస కొల్లి కృష్ణ ఇంట్లో దాడి చేసి 19 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని, వీరిరువురిపై కేసులు నమోదు చేశామన్నారు.



మద్యం బాటిల్స్, పట్టుబడిన నిందితుడితో పోలీసులు

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

చీపురుపల్లి: వైసీపీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్ స్వగృహంలో శనివారం మదర్ థెరిస్సా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రెడ్డి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

గరివిడి: గరివిడి అవంతీ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వై.శ్రీనివాసరావు మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి, మాట్లాడారు. మదర్ థెరిస్సా పలు మిషనరీ స్కూల్స్ ఆశ్రమాలు ప్రారంభించి, విశేష సమాజ సేవ చేశారని కొనియాడారు. ఆమె విదేశీయులు అయినప్పటికీ, భారతదేశంలో స్థిరపడి, పేదలకు సేవ చేసి, భారతరత్న పురస్కారం పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.శంకరప్రసాద్, ఏవో అనిల్‌కుమార్, విభాగాధిపతులు ఎం.ప్రసాదరావు, కె.కళ్యాణి, ఎం.మాధవి, ఎం.శ్రీనివాసరావు, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



గరివిడిలో మదర్ థెరిస్సా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కళాశాల సిబ్బంది

ఉపాధ్యాయులకు సన్మానం

చీపురుపల్లి: పట్టణంలోని రిక్షా కాలనీ పాఠశాలలో పనిచేసి, బదిలీపై వెళ్తున్న నడిపేన బలరాంను శనివారం ఎంఈవో మహలక్ష్మునాయుడు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, సమాజం అభివృద్ధిలో ఉపాధ్యాయ పాత్ర కీలకమని అన్నారు. విద్యార్థులకు గుణాత్మకమైన విద్యనందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వలిరెడ్డి రవీంద్రనాయుడు, ఎస్ఎంసీ చైర్మన్ జగన్నాథం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరకముడిదాం: భైరిపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు ఎం.సింహాద్రి, ఎస్.రామకృష్ణలను గ్రామస్థులు శనివారం సన్మానించారు. విద్యార్థులకు ప్రాథమిక దశలో మంచి విజ్ఞానాన్ని అందించిన ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు అల్లి రాంబాబు, సర్పంచ్ కెంగువ ధనుంజయ, ఎంపీటీసీ పప్పల కృష్ణమూర్తి, జడ్పీ పాఠశాల హెచ్ఎం ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్ల: గుర్ల, కెల్ల జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలల్లో పనిచేసి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, కె.నాగరాజులను గ్రామస్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి చేసిన కృషి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎస్.నాగరాజు, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



మెరకముడిదాంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్థులు

6 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

చీపురుపల్లి: విజయనగరంలోని రాజీవ్ స్పోర్ట్స్ మైదానంలో అక్టోబరు 6 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్టు తహసీల్దార్ ఆర్ఆర్ఎల్ పాత్రో శనివారం తెలిపారు. ర్యాలీ అక్టోబరు 17 వరకు ఉంటుందని, సెట్విజ్ ఆధ్వర్యంలో యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.

చంద్రన్న బీమా చెక్కు అందజేత

గుర్ల: పాలవలస గ్రామంలో శనివారం పొందరంకి సన్యాసప్పడు మృతిచెందడంతో.. ఆయన భార్య పైడమ్మకు గ్రామ సర్పంచ్ తాడ్డి సత్యవతి చంద్రన్న బీమా చెక్కు అందజేశారు. పేదల కుటుంబాలను చంద్రన్న బీమా పథకం భరోసా ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గేదెల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



బాధితురాలికి చెక్కు అందిస్తున్న దృశ్యం

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- జయ జానకీ నాయక
అమోఘ్	- నేనే రాజు నేనే మంత్రి
వంశీ	- వివిపి - 2
విష్ణు	- వివేకం
నటరాజ్	- ప్రతి క్షణం

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

గంట్యాడ: పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నట్లు పశుసంవర్థక శాఖ ఏడీ రెడ్డి కృష్ణ అన్నారు. శనివారం జగ్గాపురం, నందాం గ్రామాల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 వేల పశువులు ఉన్నాయిని, వీటికి ఈ టీకాలు ఉచితంగా వేయనున్నట్లు చెప్పారు. వర్షకాలంలో టీకాలు వేస్తే పశువులకు గాలి కుంటు వ్యాధి రాకుండా నివారించవచ్చని అన్నారు. రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం ద్వారా వచ్చే నెల 29 తేది వరకు వ్యాక్సినేషన్ కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లతో రోగాలు దూరం



నెలివాడలో మరుగుదొడ్ల నిర్మాణాలకు శంకుస్థాప చేస్తున్న ఎంపీపీ

బొండపల్లి: మరుగుదొడ్ల వాడకంతో వ్యాధులు దరి చేరవని ఎంపీపీ పిరిడి ఎల్లమ్మ అన్నారు. శనివారం నెలివాడ ఎస్సీ కాలనీలో ఆమె మరుగుదొడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి మరుగుదొడ్డి మంజూరు చేస్తోందన్నారు. గ్రామంలో పార్టీలకు అతీతంగా అందరూ మరుగుదొడ్ల నిర్మాణానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రవికుమార్, మాజీ సర్పంచ్‌లు బడిబట్ల శివాజి, వనపర్తి ఆది చంద్రశేఖర్, గ్రామ కార్యదర్శి డి. శంకర్రావు పాల్గొన్నారు.

బొండపల్లి: గొట్లాం గ్రామంలో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణాలకు కృషి చేయాలని తహసీల్దార్ డి. బాపిరాజు కోరారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో మరుగుదొడ్ల నిర్మాణాల ప్రగతిపై క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షించారు.ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ గ్రామంలో అందరూ మరుగుదొడ్లను నిర్మించాలన్నారు. గ్రామ కార్యదర్శి నారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, క్షేత్రసహాయకులున్నారు.

చెట్లతోనే మనుగడ



మొక్కలు నాటుతున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు

బొండపల్లి: చెట్లతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందని జడ్పీటీసీ సభ్యులు బండారు బాలాజీ అన్నారు. శనివారం వేంద్రాం గ్రామ సముదాయం వద్ద ఎంపీడీవో ఎం. ప్రకాశరావు ఆధ్వర్యంలో రోడ్డుకిరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఎంపీపీతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ నేడు నాటిన మొక్కలు భావితరాలకు ఉపయోగపడతాయన్నారు. చెట్లు మానవాళికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఏపీఎం పెంటంనాయుడు , ఏపీవో రవిబాబు, ఆ త్మ కమిటీ చైర్మన్ కోరాడ కృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మేరీవనిత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ నాగేశ్వరరావు, వేంద్రాం, ఒంపల్లి సర్పంచ్‌లు వెంకట రామారావు, ఇల్లాపు కృష్ణ వేంద్రాం ఉపసర్పంచ్ సంతోషి పాల్గొన్నారు.

కాకినాడ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే



టీడీపీ అభ్యర్థుల తరుపున ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేఏ నాయుడు

గజపతినగరం రూరల్: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచా రంలో స్థానిక ఎమ్మెల్యే కె.ఎ. నాయుడు పార్టీ ఇన్‌చార్జిగా పాల్గొంటున్నారు. శనివారం 21వ వార్డులో సుల్తాన్ బేగం, 20వ వార్డులో కె. నాగసత్యానా రాయణ అభ్యర్థుల తరుపున ప్రచారం చేసినట్లు ఆయన ఇక్కడి విలేఖరులకు ఫోన్‌లో తెలిపారు. అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ గెలుపుకోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. తాను ఇన్‌చార్జిగా ఉన్న వార్డుల్లో అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే పార్టీ అభ్యరుల విజయానికి దోహదపడతాయని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు గంట్యాడ మండలపార్టీ అధ్యక్షుడు కె. భాస్కరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు న్నారు.

తోణాంలో వైద్య శిబిరం



వైద్య పరీక్షల దృశ్యం

సాలూరు రూరల్: తోణాం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠ శాలలో శనివారం మువ్వగోపాల మెడికల్ టెస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రెండు వందల మంది వి ద్యార్థులతోపాటు తోణాం సంతకు వచ్చిన వివిధ గ్రామాలకు చెందిన గిరిజనులకు వైద్యులు పవన్, గోపాలరావు ఆరోగ్యతనిఖీలు నిర్వహించారు. హెచ్‌ఎం ఆర్. నాగభూషణరావు ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ సాయిరాం పాల్గొన్నారు.







గజపతినగరంలో నెలకొల్పిన వివిధ రూపాల్లో వినాయక విగ్రహాలు.. దత్తిరాజేరులో విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు

ఉండ్రాళ్లయ్యా.. దండాలయ్యా..

- ఉత్సాహంగా నవరాత్రి ఉత్సవాలు
- యువత, చిన్నారుల్లో సందడి

గజపతినగరం రూరల్: వినాయక నవరాత్రులు సందర్భంగా గజపతినగరంలోని పలు ప్రాంతాల్లో గణనాథుడు కొలువు దీరారు. కోవెల వీధిలో నెమలి పింఛంతో ఉన్న విగ్రహన్ని ఏర్పాటు చేశారు. దిగువవీధిలో వేపచెట్టువద్ద మత్స్య సహిత వినాయక ప్రతిమను నెలకొల్పారు. దిగువవీధిలోని మాజీ సర్పంచ్ కందుల చిన్నయ్యస్వామి మిల్లువద్ద బ్రహ్మ, విష్ణు, శివ సహిత విగ్రహన్ని ఏర్పాటు చేశారు. మేదరవీధిలో డాల్ఫిన్ రూపంలో, కుమ్మరి వీధిలో పులులు సహిత విగ్రహన్ని, పురిటిపెంట మండలవారి కాలనీలో లంబోదర విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఆయా ఉత్సవ కమిటీల సభ్యులు భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లి మండపాల వద్ద ప్రతిష్ఠించారు.



దేవుపల్లిలో కొలువుదీరిన విజయగణపతి

బొండపల్లి వాడవాడలా వినాయక చవితిని ఘనంగా నిర్వహించారు. ఇళ్లలో వినాయకుడిని ప్రతిష్ఠించి స్వామివారికి ఇష్టమైన ఉండ్రాళ్ళు, పత్రులు నైవేద్యంగా ఉంచారు. బొండపల్లి, గెద్దపేట, కనిమెరక, దేవుపల్లి, గొట్లాం, ఒంపల్లి ,వేంద్రాం, గరుడబిల్లి, నెలివాడ, అంబటివలస, ముద్దూరు, కొత్తపాలెం తదితర గ్రామాల్లో విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి మండపాల వద్ద ప్రతిష్ఠించారు.భక్తులు స్వామివారికి వివిధ ఫలాలు, పుష్ప మాలలతో అలంకించారు. దేవుపల్లిలోని శ్రీరాజ రాజేశ్వరి దేవి ఆలయంలో విజయ గణపతి విగ్రహన్ని ప్రతిష్ఠించారు. ఆలయ అర్చకుడు దూసి శ్రీధర్ శర్మ విశేషపూజలు నిర్వహించారు. సందర్భంగా గ్రామస్థులతోపాటు పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త ఆదుర్తి రామకృష్ణ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా వినాయకచవితి వేడుకలు

దత్తిరాజేరు:మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణపతి విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి మండపాల వద్ద ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత మండపాలను ప్రత్యేక ఆకర్షణగా అలంకరించారు. నవరాత్రుల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నారు.

బీఎస్ఎన్ఎల్‌తో తీవ్ర ఇబ్బందులు



మాట్లాడుతున్న హెల్ప్‌లైన్ కన్వీనర్ దేవర ఈశ్వరరావు

గజపతినగరం రూరల్: నియోజకవర్గ పరిధిలో బీఎస్ఎన్ఎల్ సేవలు సక్రమంగా లేక పోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందికి లోనవుతున్నారని వినియోగదారుల హెల్త్‌లైన్ కన్వీనర్ దేవర ఈశ్వరరావు అన్నారు. శనివారం తన స్వగృహంలో విలేఖర్లతో ఆయన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంస్థ బీఎస్ఎన్ఎల్ సేవలు వినియోగదారులకు అందుబాటులోకి లేకవడంపై విచారం వ్యక్తంచేశారు. గజపతినగరం, బొండపల్లి, టి. బూర్జివలస స్టేషన్‌లకు సంబంధించి ల్యాండ్ లైన్లు సక్రమంగా పని చేయక పోవడంతో ప్రభుత్వ కార్యాలయాల్లో సమస్యలను తెలపలేక పోతున్నామని పలువురు వినియోగదారులుతమ దృష్టికి తీసుకువస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ ఎన్ రాజు , వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన వరి నాట్లు



పురిటిపెంటలో నీట మునిగిన వరి చేను

గజపతినగరం రూరల్: వారం రోజుల కిందట వర్షాలు లేక ఉభాలు చేయలేని పరిస్థితి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు నిండిపోవడంతో వాటి లోతట్టు ప్రాంతాల్లోని పొలాలు నీట మునిగాయి. నీటిలో నాట్లు మునిగి పోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొద్దిరోజుల పాటు ఇదేపరిస్థితి కొనసాగితే, చేను కుళ్లి పోయే ప్రమాదం ఉందని గగ్గోలు పెడుతున్నారు. మొన్నటి వరకు అనావృష్టి.. ఇప్పుడు అతి వృష్టి అని రైతులు వాపోతున్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ప్రజారోగ్యం



కూరగాయలు కొనుగోలు చేస్తున్న తహసీల్దార్ రామారావు

మక్కువ (సాలూరు రూరల్): ప్రకృతి వ్యవసాయంతో ప్రజాఆరోగ్య పరిరక్షణ సాధ్యమని జన్మభూమి కమిటీ సభ్యుడు పెంట తిరుపతిరావు అన్నారు. శనివారం మక్కువలో ప్రకృతి వ్యవసా యంతో పండిన వంకాయల స్టాల్‌ను, ప్రకృతి సాగు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏవో కొల్లి తి రుపతిరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ లాభాలను వివరించారు. దుగ్గేరు రైతు దుర్గారావు ప్రకృతి సాగు ద్వారా పండిన వంద కిలోల వంకాయలను కిలో కేవలం రూ.20 చొప్పున విక్రయించారు. వాటిని తొలుత తహ సీల్దార్ కేవీ రామారావు, హౌసింగ్ ఏఈ అప్పారావు తదితరులు కొనుగోలు చేశారు.

శంబర పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తీళ్ల పోలినాయుడు, చొక్కాపు బుచ్చి నాయుడు, ఆదర్శ రైతులు వీరబాబు, హరినాథ్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ఆక్రమణల తొలగింపు

భోగాపురం: జాతీయరహదారి విస్తరణలో భాగంగా జాతీయరహదారి కిరువైపులా ఉన్న ఆక్రమణదారులు ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న జాతీయరహదారిని విస్తరించనుండటంతో గతంలో ఎన్‌హెచ్ 16 తీసుకున్న స్థలం వరకు ఆక్రమణలను ఖాళీ చేయిస్తున్నారు. రహదారి కిరువైపుల చాలా మంది చిరువ్యాపారులు వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారు. రహదారి విస్తరణతో వీరంతా ఉపాధి కోల్పోతున్నామని వాపోతున్నారు. తమకు ప్రభుత్వమే ప్రత్యామ్నాయం చూపించి ఆదుకోవాలని వ్యాపారులంతా కోరుతున్నారు.

సందడిగా ఫ్రెషర్స్ డే

భోగాపురం: స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో శనివారం ప్రిన్సిపాల్ సీహెచ్ సంధ్య ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే సందడిగా సాగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి ఏడాది విద్యార్థులను ద్వితీయ సంవత్సర విద్యార్థులు సోదర భావంతో ఆహ్వానించాలన్నారు. ఒకరికొకరు సహకరించుకుని పాఠ్యాంశాల సమస్యలను నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు రకాల నృత్యాలతో సందడి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దచెరువు ఆక్రమణపై ఫిర్యాదు


ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తున్న సత్యనారాయణరాజు

పూసపాటిరేగ: స్థానిక పెద్ద చెరువు ఆక్రమణలపై ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడికి ఆయకట్టు సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ రాజు ఫిర్యాదు చేశారు. జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా దుకాణాలను తొలగిస్తున్నారని, తొలగించిన దుకాణాలను పెద్ద చెరువు గర్భాన్ని, గట్టును ఆక్రమించి ఏర్పాటు చేసుకుంటున్నారని, దీనిని అడ్డుకోవాలని కోరారు. ఈ పరిస్థితిలో చెరువు గర్భం తగ్గిపోవడంతో పాటు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తహసీల్దార్‌కు ఫిర్యాదును అందజేయాలని, ఆక్రమణలపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయనకు ఆదేశిస్తానని తెలిపారు.

కొండచిలువ హతం


భక్తుల చేతిలో హతమైన కొండచిలువ

నెల్లిమర్ల: రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం పక్కన ఉన్న బోడికొండపై భారీ కొండచిలువను స్థానికులు శనివారం చంపారు. కొండపై ఉన్న కోదండ రామస్వామి ఆలయ పరిసరాల్లో ఈ కొండచిలువ గత కొంత కాలంగా సంచరిస్తోందని స్థానికులు చెబుతున్నారు. కొండపైకి భక్తులు శనివారం ఎక్కువ మంది వెళ్లడం, ఆ కొండచిలువ వారికి తారసపడటంతో దాన్ని చంపినట్టు స్థానికులు చెబుతున్నారు. ఈ పాము సుమారు 20 అడుగులు పొడవు ఉందన్నారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి


మదర్ థెరిసా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నెల్లిమర్ల: మండలంలోని సతివాడ ఆదర్శ పాఠశాలలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మదర్ థెరిస్సా చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఆర్.రామకృష్ణారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మదర్ థెరిసా గొప్పతనాన్ని, సేవాతత్పరతను తెలుసుకోవాలన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి సాధించండి

నెల్లిమర్ల: సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధన దేశానికి, రాష్ట్రానికి చాలా అవసరమని దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు అన్నారు. స్థానిక కార్మిక సంఘ కార్యాలయంలో ప్రజాపర్యవేక్షక కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజల అభివృద్ధి, పర్యావరణ, భవిష్యత్తు తరాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రకటించిందన్నారు. దీన్ని కేంద్రం కూడా ఆమోదించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా పర్యవేక్షక కమిటీ జిల్లా కోకన్వీనర్ దాసరి హరిబాబు, దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు బీవీ రమణ, దళిత బహుజన యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రాయి మహేష్, రాయి ఈశ్వరరావు, కింతాడ రామకృష్ణమ్మ, ఆర్.సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా కొలువుదీరిన గణేషుడు

భోగాపురం: మండల గ్రామాల్లో వినాయక చవితిని ప్రజలందరూ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నల నుంచి పెద్దల వరకు అందరూ గణేషుని పూజల్లో నిమగ్నమయ్యారు. వినాయక శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాలు దేనికదే పోటీపడ్డాయి. విద్యుత్ దీపాలంకరణ చూపరులను ఆకట్టుకున్నాయి. అలాగే పోలీసుల నిబంధనలను ఉత్సవ కమిటీలూ పాటిస్తుండడంతో ప్రస్తుతం శరన్నవరాత్రులు ప్రశాంతంగా సాగుతున్నాయి.

డెంకాడలో : మండల గ్రామాల్లో వినాయక నవరాత్రులకు సంబంధించి మండపాలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. అనేక రూపాలతో గణేషుని విగ్రహాలు కొలువుదీరాయి. చిన్న, పెద్దా తేడా లేకుండా ఈ ఉత్సవాల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. చింతవలస ఐదో బెటాలియన్ డీఐజీ సూర్యచంద్ శుక్రవారం గణపతిపూజ చేశారు. వినాయకోత్సవాల్లో ఊరేగింపులో చిన్నారులు, పెద్దలు పాల్గొన్నారు. ఎక్కువగా భక్తులు పర్యావరణానికి హానీ కలగకుండా మట్టి వినాయక ప్రతిమలకు పూజాదికాలు నిర్వహించారు.


భోగాపురం పెద్దవీధిలో..


ఎస్సీ, బీసీ కాలనీలో..


పోస్టాఫీసు సమీపంలో ..


డెంకాడ ఉత్సవాల్లో పాల్గొన్న డీఐజీ సూర్యచంద్

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి


వనం-మనం కార్యక్రమంలో ఎంపీపీ బంగారాజు

భోగాపురం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీపీ కర్రోతు బంగారాజు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం వనం మనం కార్యక్రమంలో నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలతో మానవ మనుగడ ముడిపడి ఉందన్నారు. మొక్కలు నాటేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఉద్యమంలా కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమాదేవి, ఈవోపీఆర్డీ రామారావు, ఏపీవో ఆదిబాబు పాల్గొన్నారు.

పసుపాం(పూసపాటిరేగ)లో: పసుపాం ఉన్నత పాఠశాలలో శనివారంనాడు అటవీ శాఖ ఆధ్వర్యంలో వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో అటవీశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వర్మ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున మొక్కలు నాటాలన్నారు. అటవీశాఖ అధికారులు యు.సమత, పి.అప్పలనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో..


మొక్క నాటుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

డెంకాడ (పెదతాడివాడ)లో: మండలంలోని పెదతాడివాడ జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి డెంకాడ ఎంపీపీ కంది చంద్రశేఖర్‌రావు, జెడ్పీటీసీ సభ్యుడు పతివాడ అప్పలనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, అంతే కాకుండా సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలందరికీ పక్కా ఇళ్లు

నెల్లిమర్లకు తొలివిడత 2,250 మంజూరు

ఎమ్మెల్యే నారాయణస్వామినాయుడు


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పతివాడ

నెల్లిమర్ల: పేదలందరికీ పక్కా ఇళ్ల సమకూర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పతివాడ నారాయణ స్వామినాయుడు అన్నారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా నెల్లిమర్ల నగర పంచాయతీకి 2250 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. అందుకు సంబంధించి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద దరఖాస్తుదారులకు శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. నగర పంచాయతీ కమిషనర్ టి.జయరామ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పతివాడ మాట్లాడుతూ 2022 నాటికి పేదలందరికీ గృహయోగం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయన్నారు. ఇళ్ల నిర్మాణ విలువలో సగం సొమ్మును ప్రభుత్వం రాయితీగా భరిస్తుందని చెప్పారు. తొలి విడతలో 2250 ఇళ్లు మంజూరయ్యాయని, మిగిలిన వారందరికీ మలి విడతలో మంజూరు చేస్తామన్నారు. నెల్లిమర్లలో ఇళ్ల కాలనీ నిర్మాణానికి సంబంధించి సర్వే నం.368లో 25 ఎకరాల స్థలాన్ని గుర్తించామన్నారు. సభలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సువ్వాడ వనజాక్షి, సువ్వాడ రవిశేఖర్, టీడీపీ మండలాధ్యక్షుడు గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, చిక్కాల సాంబశివరావు, బయిరెడ్డి నాగేశ్వరరావు, అవనాపు సత్యనారాయణ, తహసీల్దార్ కె.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర :	లై
శ్రీనివాస :	జయ జానకి నాయక

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ :	జయ జానకి నాయక

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ :	జయ జానకి నాయక



తక్షణసాయం సొమ్ము అందజేస్తున్న ఏపీఎం

చంద్రన్న బీమా తక్షణసాయం అందజేత

వేపాడ : పెదదుంగాడ గ్రామానికి చెందిన వరపల సూర్యనారాయణ(54) శుక్రవారం మృతిచెందగా, ఆయన భార్య లక్ష్మికి చంద్రన్న బీమా తక్షణసాయం రూ.5,000 అందజేసినట్టు ఏపీఎం ఎ.వెంకటరమణ తెలిపారు. మిగతా సొమ్మును ఆమె బ్యాంకు ఖాతాకు జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద కొప్పల అప్పారావు, బీమా మిత్ర పాల్గొన్నారు.



విశాలాంధ్ర సంచార పుస్తకశాలను ప్రారంభిస్తున్న శోభా హైమావతి

విజ్ఞాన సంపదను పెంపొందించుకోండి

శృంగవరపుకోట : ప్రతి ఒక్కరూ విజ్ఞాన సంపదను పెంపొందించుకోవాలని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శోభా హైమావతి అన్నారు. శనివారం ఆమె ఎస్.కోటలో విశాలాంధ్ర సంచార పుస్తకశాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐ లక్ష్మణమూర్తి, రాష్ట్ర డీలర్ల సంఘ అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరావు, సీపీఐ నేత మద్ది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



దయానంద్‌ను సన్మానిస్తున్న ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

విశ్రాంత ఎస్ఐకు సన్మానం

శృంగవరపుకోట : ఎస్.కోట ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత ఎస్ఐ దయానంద్‌కు శనివారం సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అబ్దుల్‌మారూఫ్ మాట్లాడుతూ దయానంద్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ దయానంద్ ఈ ప్రాంతవాసులతో కుటుంబసభ్యునిలా వ్యవహరిస్తూ ఎంతో చక్కటి సేవలనందించారన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీపై సంతృప్తి

శృంగవరపుకోట రూరల్ : కొట్టాం పీహెచ్‌సీ పరిధిలో నిర్వహించిన ఎంఆర్ వ్యాక్సిన్ తీరుపై జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి కిశోర్‌కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఆయన కొట్టాం పీహెచ్‌సీని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట సీహెచ్‌వో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కిశోర్‌కుమార్

గణపతి బప్పా మోరియా

● వీధి.. వీధినా, గ్రామ.. గ్రామాన కొలువు దీరిన గణనాథులు

● ఆధ్యాత్మిక సందడితో పులకించిన పల్లెలు



ధర్మవరంలో చిన్నారుల పూజలు



వేపాడలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం

వేపాడ : వేపాడ మండల ప్రజలు వినాయక చవితిని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. వీధి.. వీధినా గణనాథుని విగ్రహాలు ఏర్పాటు చేసి, పూజలు చేశారు. వేపాడ, వల్లంపూడి, బొద్దాం, సోంపురం తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన భారీ విగ్రహాలు చూపరులను ఆకట్టుకున్నాయి. నవ రాత్రులు సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. పాటూరులో నిలిపిన 11 విగ్రహాలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

కొత్తవలస రూరల్: వినాయక చవితి పురస్కరించుకుని కొత్తవలస మండలంలోని వివిధ గ్రామాల్లో గణేషుడి విగ్రహాలు కొలువుదీరాయి. ప్రతీ వీధిలోనూ మండపాలను ఏర్పాటుచేయడంతో సందడి వాతావరణం నెలకొంది. మంగళపాలెంలో పెదరామ



మంగళపాలెంలోని బాహుబలి-2 గణేషుడు

స్వామివారి సంఘం ఆధ్వర్యంలో బాహుబలి-2 చిత్రంలోలా ఏనుగు పైనుంచి బాణం సంధిస్తున్నట్టు, శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో త్రిమూర్తులును వినాయకుడు భుజంపై తీసుకొస్తున్నట్టు, కుమ్మరబంజరిలో చెట్లను, జంతువులను సంరక్షించే గణపతిగా, కృష్ణమూర్తి అపార్ట్‌మెంట్ వద్ద భక్తగణపతిని మెచ్చి పరమేశ్వరుడు దర్శనమిచ్చినట్టు విగ్రహలు నెలకొల్పారు. ఇవి పులువురిని ఆకర్షిస్తున్నాయి. మంగళపాలెంలో శ్రీలక్ష్మీ గణపతి సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. కమిటీ నిర్వాహకుడు ఐతంశెట్టి శ్రీనివాస్, గ్రామపెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శృంగవరపుకోట రూరల్ : ధర్మవరంలోని గణేష్ మండపం వద్ద శనివారం చిన్నారులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సాకు ఘన నివాళి



మదర్‌థెరిస్సా చిత్రపటానికి నివాళుర్పిస్తున్న విద్యార్థులు

సోంపురం (వేపాడ) : సోంపురం జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయుడు రవిశంకర్ సారథ్యంలో శనివారం మదర్ థెరిస్సా జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని చాటిచెప్పిన మహనీయురాలు మదర్‌థెరిస్సా అన్నారు. ఆమెను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శృంగవరపుకోట/ శృంగవరపుకోటరూరల్: ఎస్.కోట బాపూజీ సేవా సంఘ భవనం, ధర్మవరం జిల్లా పరిషత్ పాఠశాల, వీరనారాయణంలోని మదర్‌థెరిస్సా సంఘంలో శనివారం మదర్‌థెరిస్సా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె దేశానికి అందించిన సేవలను కొనియాడారు.



ధర్మవరం ఉన్నత పాఠశాలలో మదర్‌థెరిస్సా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పైప్‌లైన్ నిర్మాణంతో పూడుకుపోయిన కాలువ

● రైతుల ఆందోళనతో సరిచేసిన కాంట్రాక్టర్

శృంగవరపుకోట : పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎస్.కోటలో నిర్మిస్తున్న పైప్‌లైన్‌తో కుల్లికోనేరు నుంచి పొలాలకు వెళ్లే సాగునీటి కాలువ పూడికపోవడంతో శనివారం రైతులు ఆందోళనకు దిగారు. కాలువ సరిచేసిన తర్వాతే పైప్‌లైన్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఎంపీపీ రెడ్డి వెంకన్న, వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కాంట్రాక్టర్ శేషు పైప్‌లైన్ నిర్మాణం వద్దకు వచ్చారు. సాగునీరు వెళ్లకుండా అడ్డుకున్న ప్రదేశాన్ని పరిశీలించారు. పొలాలకు సాగునీరు వెళ్లేలా జేసీబీతో సరి చేశారు. కార్యక్రమంలో రైతులు కొటాన రాము, దామోదర సూరిబాబు, గనివాడ లక్ష్మణ, మోపాడ కృష్ణంరాజు పాల్గొన్నారు.



జేసీబీతో కాలువను సరిచేస్తున్న దృశ్యం

తెరుచుకోని ఇరిగేషన్ సెక్షన్ కార్యాలయం

● అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం

● కొద్ది నెలలకే భవనానికి బీటలు

(శృంగవరపుకోట రూరల్)

గోపాలపల్లి ఇరిగేషన్ సెక్షన్ కార్యాలయం నిరుపయోగంగా మారింది. గతేడాది రూ.10 లక్షల పైబడి వ్యయంతో ఈ కార్యాలయం నిర్మించారు. అయితే అప్పుడే పలుచోట్ల బీటలు వారింది. ఇన్ని లక్షలు పోసి నిర్మించిన ఈ భవనాన్ని ఇప్పటివరకు తెరిచిన దాఖలాలు లేవు. ఇదిలా ఉంటే కొంతమంది అసాంఘిక కార్యకలాపాలకు ప్రతిరోజూ వినియోగిస్తున్నారని స్థానికులు ఆరోపించారు.రాత్రయితే చాలు ఇక్కడ మందుబాబులు పార్టీలు చేసుకుంటున్నారని వారు వాపోతున్నారు. ఈ భవనం నిర్వహణ లేక అడవిని తలపిస్తోంది. ఈ విషయమై గ్రామస్థులు మాట్లాడుతూ ప్రజాధనంతో నిర్మించిన ఈ భవనం వినియోగించకుండా వదిలేయడం దారుణమన్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ నాసిరకంగా కట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ భవనం చుట్టూ చాలాచోట్ల పగుళ్లు ఏర్పడ్డాయని తెలిపారు. ఇప్పటికెనా ఉన్నతాధికారులు స్పందించి దీనిని నిర్వహణలోకి తేవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ అధికారుల వివరణ కోరగా ఇక్కడి ఏఈని వేరే ప్రాంతానికి బదిలీ చేయడంతో కార్యాలయం తెరవడం లేదని తెలిపారు.



తుప్పలు,డొంకల మధ్య గోపాలపల్లి ఇరిగేషన్ భవనం

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------------------వివేగం
శ్రీవెంకటేశ్వర -----జయజానకినాయక

కొత్తవలస

శ్రీజయ-------నేనే రాజు..నేనే మంత్రి
శ్రీరాజా------------------------లై
శ్రీలక్ష్మీనరసింహ---జయజానకినాయక

జామి

జ్యోతి-----------------ఆనందోబ్రహ్మ

పరిసరాల పరిశుభ్రత అవసరం

పాచిపెంట: అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.చిట్టెమ్మ తెలిపారు. శనివారం కోడికాళ్లవలసలో అంగన్‌వాడీ కార్యకర్తలకు వంటపాత్రలు పంపిణీ చేశారు. పిల్లలకు వేడినీరు ఇవ్వాలని సూచించారు. మండలంలోని ఐదు అంగన్‌వాడీలు, నాలుగు మినీ కేంద్రాలకు వంటపాత్రలు అందజేశారు. సర్పంచ్ అంబురాజు, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వంటపాత్రలు అందిస్తున్న సూపర్‌వైజర్

ఆది దేవునికి వందనం..

- ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం
- వాడవాడలా వినాయక విగ్రహాల ప్రతిష్ఠ







సాలూరులో వెంకటేశ్వరుని రూపంలో వినాయకుడు.. సినీ సెట్టింగ్‌లను తలపిస్తున్న మండపం, పాచిపెంటలో విగ్రహ ఊరేగింపులో యువకులు

సాలూరు: పట్టణంలో వినాయక ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం చవితి పురస్కరించుకుని వాడవాడలా వినాయక విగ్రహాలను నెలకొల్పారు. ముస్లిం సోదరులు విఘ్నేశ్వరునికి పూజలు చేసి మతసామరస్యాన్ని చాటారు. రైల్వేస్టేషన్ రోడ్డు, మంగళవీధిలో ఏర్పాటు చేసిన షోడశ గణపతి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. డబ్బివీధి, నెయ్యిలవీధి, గాంధీనగర్, వడ్డీవీధి, తదితర ప్రాంతాల్లో వివిధ రూపాల్లో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవ విగ్రహాలు విభిన్న రూపాల్లో దర్శనమిచ్చాయి. చిననెయ్యిలవీధిలో సంగీత వాయిద్య పరికరాల రూపంలో ఏర్పాటు చేసిన విగ్రహం భక్తులకు కనువిందు చేసింది.

సాలూరు రూరల్: మామిడిపల్లి, మరిపల్లి, కూర్మరాజుపేట, బాగువలస, బోరబంద, పురోహితునివలస, న.పెదపథం, కొత్తవలస, ఖరాసవలస, తోణాం, దండిగాం, కురుకూటి, దేవుబుచ్చింపేట, వల్లాపురం తదితర గ్రామాల్లో గణనాథుని విగ్రహాలను ప్రతిష్ఠించారు. గ్రామాల్లో యువత ఏకతాటిపై నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. మామిడిపల్లిలో పలుచోట్ల మండపాలను ఏర్పాటుచేశారు.

పాచిపెంట: గ్రామాల్లో వినాయక విగ్రహాలను వివిధ రూపాల్లో ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలకేంద్రంలో చినబజార్ సెంటర్, తులసీనాయుడువీధి, బాలివీధి, బీసీకాలనీ, దాసరివీధి, తదితర వీధుల్లో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.





దేవుబుచ్చింపేటలో పూజలందుకుంటున్న బొజ్జ గణపయ్య షోడశ గణపతిని దర్శించుకుంటున్న భక్తులు

సంఘ సంస్కర్త మహాకవి గురజాడ



కన్యాశుల్కం నాటకం వివరిస్తున్న ఉపాధ్యాయుడు

సాలూరు: మూఢ విశ్వాసాలను పారదోలేందుకు మహాకవి గురజాడ అప్పారావు ఎంతగానో కృషి చేశారని వెంకట విద్యాగిరి స్కూల్ కరస్పాండెంట్ కె.సాయిశ్రీనివాస్ అన్నారు. కన్యాశుల్కం నాటిక రచించి 125 ఏళ్లు గడిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సాంఘిక దురాచారాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న సమయంలో గురజాడ కన్యాశుల్కాన్ని రచించారన్నారు. ఈ నాటకం దేశవిదేశాల్లో ఎంతో పేరుగాంచిందన్నారు. విద్యార్థులకు గురజాడ శైలి, రచనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్తమ బోధన



డిజిటల్ తరగతులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

సాలూరు: విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యాధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయకుమారి అన్నారు. శనివారం స్థానిక గాదివీధి మున్సిపల్ హైస్కూల్‌లో డిజిటల్ తరగతులను చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో అత్యాధునిక పరిజ్ఞానాన్ని వినియోగించే రాష్ట్రాల్లో మనదొకటి అన్నారు. సాంకేతిక పరిజ్ఞానానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఎప్పటికప్పుడు కొత్త సమాచారాన్ని సేకరిస్తూ విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులను కోరారు. కమిషనర్ ఎంఎంనాయుడు, హెచ్ఎం ఆర్.శంకరరావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మదర్‌థెరిసా సేవలు స్ఫూర్తిదాయకం



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

సాలూరు రూరల్: మదర్ థెరిసా సేవాభావం అందరికీ స్ఫూర్తిదాయక మని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బోడేల విజయ కుమార్ అన్నారు. శనివారం మరిపిల్లి ప్రాథమి కోన్నత పాఠశాలలో ఆమె జయంత్యుత్సవాలను నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మదర్‌థెరిసా రోగులకు, పేదలకు, చిన్నారుల సేవ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయురాలన్నారు.. అందుకే అందరి హృదయాల్లో నిలిచి పోయారన్నారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డి.తిరుపతి, డి.శ్యాం, కె.ఆనంద్, ఈశ్వరరావు, సూర్య నారాయణ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మొక్కలు నాటుతున్న దృశ్యం

పాచిపెంట: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక పారెస్టు బీట్ ఆఫీసర్ బి.ఉద్ధంగి అన్నారు. శనివారం స్థానిక హరిజనవీధిలోని ప్రాథమిక పాఠశాల వద్ద వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని తెలిపారు. ఏపీవో ఐ.రామకృష్ణ, సిబ్బంది, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

కాపులకు రిజర్వేషన్ ప్రకటించాలి

సాలూరు రూరల్: కాపులకు రిజర్వేషన్‌ను తక్షణం ప్రకటించాలని ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర డిమాండ్ చేశారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి వెళ్లిన ఆయన కాపు రిజర్వేషన్ కోసం ఉద్యమిస్తున్న ముద్రగడ పద్మనాభాన్ని కలిసి తన సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఇక్కడి విలేఖరులతో ఫోన్ లో మాట్లాడారు. ముద్రగడ ఉద్యమాన్ని ప్రభుత్వం అణచివేయడానికి చూడడం సరికాదన్నారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతినివ్వాలన్నారు. ఎన్నికల్లో టీడీపీ ప్రకటించిన రిజర్వేషన్లనే ముద్రగడ కోరుతున్నారన్నారు. సీఎం చంద్రబాబు సైతం బీసీలకు నష్టం లేకుండా రిజర్వేషన్లు ఇస్తామని చెబుతున్న నేపథ్యంలో తక్షణమే ముద్రగడ కోర్కెను తీర్చాలన్నారు. రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, వైసీపీ నేత జోల బాబ్జిలు న్నారు.



కిర్లంపూడిలో ముద్రగడకు సంఘీభావం తెలుపుతున్న ఎమ్మెల్యే రాజన్నదొర

అలీబాబా 40 దొంగలతో రాష్ట్రానికి కీడు

అలీబాబా 40 దొంగలు వల్ల రాష్ట్రానికి కీడు అని ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర అన్నారు. నంద్యాల, కాకినాడ ప్రచారాలకు పప్పు ముద్ద (లోకేష్‌ను పరోక్షంగా ఉద్దేశించి) ఎందుకు రాలేదని ప్రశ్నించారు. శనివారం కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో సినీనటి ఆర్కే రోజారెడ్డితో కలిసి ఆయన ప్రచారం చేశారు.

రెవెన్యూ సదస్సుకు 7 వినతులు

సాలూరు రూరల్: మండలంలోని కొదమ పంచాయతీ పరిధి మోనంగిలో రైతు సేవలో రెవెన్యూ సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సదస్సుకు 7 వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆర్ఐ గణేష్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చోడిపల్లి కుంబులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికి పెద్దపీట



జాబ్‌మేళాలో మాట్లాడుతున్న మేనేజర్ రవికెన్నడి

సాలూరు రూరల్: ఉద్యోగ, ఉపాధికి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు పెద్దపీట వేయాలని ఎంపీపీ బోను ఈశ్వరమ్మ అన్నారు. శనివారం మామిడిపల్లిలో ఒక ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చి ఈజాబ్‌మేళా నిర్వహించడం ఆనందదాయకమన్నారు. జాబ్‌మేళా నిర్వహించిన ప్రైవేట్ కంపెనీ మేనేజర్ రవి కెన్నడి మాట్లాడుతూ 100 మంది పాల్గొనగా, 20 మందిని శిక్షణకు ఎంపిక చేశామన్నారు. దొర లక్ష్మణరావు, కోడికాళ్ల ఎరకయ్య, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈనెల 19న గ్యాస్ బుక్ చేసుకున్న సాలూరు పట్టణం, పాంచాలి, మోసూరు, గురివినాయుడుపేట, మాతుమూరు వినియోగదారులకు నేడుగ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు


లక్ష్మి..	నేనే రాజు నేనే మంత్రి
శ్రీలక్ష్మి..	ఆనందో బ్రహ్మ
శ్రీరామ..	జయ జానకి నాయక
వెంకటేశ్వర..	ఫిదా
సూర్యమహల్ ...	ప్రతిక్షణం

వృద్ధులకు గుర్తింపు కార్డులు పంపిణీ

దాసన్నపేట : పట్టణంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శనివారం అప్పిలేట్ ట్రిబ్యునల్ ప్రతినిధులు టి.బలరాం నాయుడు, జి.గౌరినాయుడు, జి.సుభద్రమ్మ తదితరులకు సీనియర్ సిటిజన్ ప్రతినిధి చదలవాడ ప్రసాద్, పేనల్ అడ్వకేట్ పి.వి. వరలక్ష్మిలు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మానవనరుల శాఖ వారి ఆదేశాల మేరకు వయోవృద్ధులకు ఆధార్‌కార్డు అనుసంధానం చేస్తూ స్మార్ట్ గుర్తింపు కార్డులు పంపిణీ చేసి వయోవృద్ధుల ఆరోగ్య నిమిత్తమై ఈ కార్డులు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్డుల్లో ఉపయోగించుకునేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రచారం నిర్వహించి ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

వాడవాడలా మండపాల్లో కొలువుదీరిన గణనాథులు


భార్గవ అపార్టుమెంట్సు వద్ద ఊయల ఊగుతున్న వినాయకుడు

విజయనగరం టౌన్: ఆది దేవుడు.. వినాయక చవితి ఉత్సవాలు విజయనగరం పట్టణంలో శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో స్వచ్ఛంద సంస్థలు, పలు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపాలలో గణనాథులు కొలువుదీరారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు వ్యాపార, వాణిజ్య సంస్థలు ఇలా అన్నింటా వినాయకుని పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. విజయనగరం మున్సిపాలిటీ, స్పార్క్స్, పర్యావరణ పరిరక్షణ సమితితో పాటు పలు సంస్థలు విస్తృతంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడంతో పాటు, మట్టి విగ్రహాలను వినియోగించాలని పిలుపునివ్వడంతో పట్టణంలోని 80 శాతం మంది మట్టి వినాయక విగ్రహాలనే వినియోగించారు.

● ప్రభుత్వ సంగీత కళాశాలలో..

మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాలలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కళాశాల ప్రిన్సిపాల్ బి.అనురాధ పరుశురాం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. నాదస్వరం, డోలు విద్యార్థులచే నాదస్వర కచేరి ఆకట్టుకుంది. విజయనగరం బ్రదర్స్ గాత్ర సంగీతంతో పాటు వంకాయల శృతి సారణి, ఎం.రమ్య, ఎం.సూర్యప్రసాద్‌రావు, పప్పు జ్ఞానదేవ్, జి.వెంకటరావు, బిడి శ్రీనివాస్ శర్మల కచేరి అలరించింది.

● పలు వార్డులలో..

కొత్తపేట, యాదవవీధిలో సిద్ధివినాయక యూత్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వామి వారికి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు చేయనున్నారు. అరుంధతి నగర్ యువజన సేన ఆధ్వర్యంలో అరుంధతి నగర్‌లో గణపతి నవరాత్రులు ప్రారంభమయ్యాయి. సేన అధ్యక్షుడు టి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుంకుమార్చన, దీపారాధన, అన్న సమారాధన జరిగింది. శనివారం స్వామి వారికి ఐదు రకాల ప్రసాదాలతో నివేదన చేశారు. వీటీ అగ్రహారం బీసీ కాలనీలో మజ్జులవీధిలో కాటవీధి బెస్తాకాలనీలో, చవితి వేడుకలు ప్రారంభమయ్యాయి. శనివారం కుంకుమార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు పి.వరప్రసాద్‌తో పాటు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.


సిఎంఆర్ ప్రాంగణంలో ఏర్పాటైన గణపతి

● బాలాజీ మార్కెట్‌లో..

బాలాజీ హోల్‌సేల్ వస్త్ర మార్కెట్‌లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 21 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

● ఆలయాల్లో ప్రత్యేక పూజలు

సిటీ బస్టాండ్ వద్ద వినాయక స్వామి ఆలయం, అయ్యన్నకోనేరు దక్షిణ గట్టు, కంటోన్మెంట్‌తో పాటు, పలు వినాయక ఆలయాల్లో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు పూజాది కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

● మట్టి గణపతికి ప్రత్యేక పూజలు

దాసన్నపేట : మట్టి గణపతికి పూజలు చేయడం శ్రేష్టమని రింగురోడ్డు నారాయణ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్. చంద్రమౌళి అన్నారు. శనివారం ఉదయం పాఠశాలలో విద్యార్థులచే ప్రత్యేక పూజలు చేయించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సముద్రాల గిరిజా ప్రసన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర రాయల్ అపార్ట్‌మెంట్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఏరాక్షౌటు చేసిన సినీ సంగీత విభావరిలో చిన్నారుల నృత్యప్రదర్శన అలరించింది. ఈ సందర్భంగా ఎస్‌విడి ఆర్కెస్ట్రా నిర్వాహకుడు ఎంఎన్‌డి ప్రసాద్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే కళలపట్ల శ్రద్ధ కనబరిస్తే ఆయా రంగాల్లో రాణిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, విజయరామకృష్ణ, వేణు, బాల బ్రహ్మానందం లతో పాటు, సినీ సంగీత విభావరి ప్రతినిధులు పుష్ప, సంధ్య, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని గుంటూరు వారి వీధిలోని బృందావనం అపార్టు మెంటు వాసులు శుక్రవారం గణనాథునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




బాలాజీ మార్కెట్‌లో గణనాథుడు


రైల్వే కాలనీలో గణపతికి పూజలు చేస్తున్న దృశ్యం


తోటపాలెంలో పూజలందుకుంటున్న వినాయకుడు


అమ్మవారి ప్రతిమతో సెట్


ఇందిరానగర్ వద్ద తపస్సు చేస్తున్న వినాయకుడు

గురజాడ కుటుంబీకుల సమస్యలను పరిష్కరించండి

● లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి

దాసన్నపేట : గురజాడ కన్యాశుల్కం 125ఏళ్ల ఉత్సవం జరపడం అభినందనీయమని, అయితే గురజాడ జయంతి, వర్ధంతి సభల్లో పాలకులు ఇచ్చిన హామీలు మరచి కుటుంబీకులు సమస్యలు పరిష్కరించడం లేదని లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ డిమాండ్ చేశారు. కుంటుంబీకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురజాడ ఇంటిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా టీడీపీ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన గురజాడ పేరు పైన ఆడిటోరియం, గురజాడ ఇంటిని మ్యూజియంగా మారుస్తామని టీడీపీ నాయకులు చెప్పిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. నేటికి కుటుంబీకులు సమస్యలు పరిష్కరించలేదని మంచి విలువైన స్థలం వారి నుంచి తీసుకుని పిచ్చిమొక్కలతో ఉన్న పనికిరాని స్థలం వారికి కట్టబెట్టారని విమ ర్శించారు. ఈ నెల 28న రజిత పలక ప్రతి ష్టాపన ఉత్సవం మేళా అవుతుందని కన్యాశుల్కం 125 ఏళ్ల సందర్భంగా పూర్తిస్థాయి నాటకాన్ని ప్రదర్శిస్తునే అనేక కార్యక్రమాలు విజయనగరంలో ఏర్పాటు చేయకుండా రజిత పలక పెట్టడాన్ని ఉత్సవం అని ప్రకటించడం విచిత్రంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానిక చేతగాక పోతే గురజాడ సాహిత్య సంస్థలకు చెప్పిన చేసి పెడతారని అన్నారు. ఇప్పటికైనా కేంద్రమంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పి.కోటేశ్వరావు, అప్పారావు, ఆదేశ్వరరావు, రాజారావు, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


గురజాడ ఇంటి వద్ద నిరసన తెలియజేస్తున్న భీశెట్టి

హుద్‌హుద్ బాధితులకు ఇళ్లు ఇవ్వండి

● సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు

దాసన్నపేట: హుద్‌హుద్ తుఫాన్‌లో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. శనివారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 30ఏళ్లుగా 22 మంది నివాసం ఉంటున్నారని ఆధార్, రేషన్‌కార్డులు ఉన్నాయని అన్నారు. వీరంతా రోజుకూలీ చేసుకుని బతుకుతున్నారని, ప్రస్తుతం ప్రభుత్వ ఎన్టీఆర్ పథకంలో ఆరు లక్షలకు ఇళ్లు కట్టించి ఇస్తామని నెలకి రూ.3వేల చొప్పున 20ఏళ్లు కట్టమని చెప్పారన్నారన్నారు. రోజు కూలీ తెచ్చుకునే వారు నెలకు మూడువేల ఎలా రూపాయలు కడతారని ప్రశ్నించారు. సొంతిళ్లు ఉచితంగా కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం ప్రతినిధులు , బాధితులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న సీపీఎం ప్రతినిధులు

రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన

గుడివాడ (వేపాడ) : గుడివాడ, వీలుపర్తి గ్రామాల్లో శనివారం నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సులకు స్పందన లభించింది. రైతుల భూ సమస్యల పరిష్కారానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రెవెన్యూ అధికారులు తెలిపారు. గుడివాడలో 10, వీలుపర్తిలో 10 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో తహసీల్దార్ వి.పద్మావతి, సర్వేయర్ సూర్యప్రకాశరావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ, వీర్రాజు, సూరిబాబు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాడుతాం

● 29న కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష
● రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాం



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

దాసన్నపేట : కంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దు చేసే వరకు పోరాడతామని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జోగారావు, డి.శ్యాంలు అన్నారు. శుక్రవారం అమర్‌భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈనెల 29న కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపడతామ న్నారు. సీపీఎస్ అంతం ఎస్టీయు పంతం అనే నినాదంతో పోరాటం చేస్తామని అన్నారు. రాష్ట్రంలో లక్షా 50వేల మంది ఉద్యోగులు ఉద్యోగ భద్రత లేకుండా ఉన్నారన్నారు. కేరళ, త్రిపుర రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం అమ లవుతుందని, తమిళనాడు, తెలంగాణా రాష్ట్రాలు సీపీఎస్ రద్దుకోరుతూ శాసనసభలో తీర్మాణాలు కూడా చేపట్టారన్నారు. సిపిఎస్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు ప్రతినిధులు ఎస్.ఎస్. దొర, ఎం.మురళీ, ఆర్. బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

థెరిస్సా సేవలు ప్రశంసనీయం

● మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ
● ఘనంగా థెరిస్సా జయంతి

(విజయనగరం టౌన్) : సేవే పరమావధిగా భావించి, అత్యున్నత సేవా కార్యక్రమాలు నిర్వహించిన మదర్ థెరిస్సా సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ తెలిపారు. శనివారం కస్పా హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సంఘం (1989 బ్యాచ్) ఆధ్వర్యంలో థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ విదేశీయురాలైనప్పటికీ ఆమె భారత దేశాన్ని తన సొంత దేశంగా భావించి సేవలందించిన మహనీయురాలు థెరిసా అని కొనియాడారు. థెరిసా జీవితం ఆదర్శప్రాయమని, ప్రతి ఒక్కరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకుని సేవా తత్పరతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కస్పా హైస్కూల్ హెచ్ఎం అప్పలనాయుడు మాట్లాడుతూ థెరిస్సా జీవితం సేవా సాగరమన్నారు. థెరిస్సాను నేటి యువత ఆదర్శంగా తీసుకుని సమాజానికి సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, కస్పాస్కూల్ గణిత ఉపాధ్యాయుడు రాజు, పీఆర్‌టీయూ నాయకుడు ఆర్ఎస్ ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు గోపాల్, కస్పా పూర్వవిద్యార్థుల సంఘం ప్రతినిధులు ఎం.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, చంద్రశేఖర్, మహేష్, లక్ష్మీనారాయణతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



కస్పా హైస్కూల్‌లో థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

● థెరిస్సా జీవితం ఆదర్శప్రాయం

రింగురోడ్డు : సేవ చేసేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమని మహారాజా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ వి.ఎస్. ప్రసాద్ అన్నారు. శనివారం మదర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకుని మదర్‌థెరిస్సా ప్రజా సేవాసఘం, బ్లడ్‌డోనర్స్ క్లబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవలతో పాటు అవయవ దానం గురించి అవగాహన కల్పించాల్సినవసరం ఉందన్నారు. అనంతరం సంస్థ ఆశయ లక్ష్యాలతో కూడిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 40 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు త్యాడ వేణుగోపాలం, ప్రెసిడెంట్ ప్రసాద్ పట్నాయక్, ఉదయ్, రమేష్, శ్రావణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు. కాగా పట్టణంలో పద్మావతీనగర్‌లో ఉన్న హిమానీ కిడ్స్ ప్రీస్కూల్‌లో థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కరస్పాండెంట్ డి.సతీష్ మాట్లాడుతూ థెరిస్సా జీవితం సర్వమానవాళికి ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	44-00
టమోటా(హైబ్రిడ్)	42-00
వంకాయలు	27-00
బీరకాయలు	22-00
బెండకాయలు	24-00
కాకర కాయలు	22-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	30-00
క్యారెట్	34-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	23-00
బంగాళదుంపలు	10-00
అల్లం	58-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	52-00
కీర దోస	20-00
వెల్లుల్లి	50-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	30,150-00
22 క్యారెట్లు	27,740-00
వెండి కిలో	40,500-00

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: అర్జున్ రెడ్డి
శ్రీకృష్ణ	: జయజానకి నాయక
న్యూపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
రంజని	: ఫిదా
శివరంజని	: ఆనందో బ్రహ్మ
హిమగిరి	: వివేకం
సప్తగిరి	: వివిపి-2
లీలామహల్	: జయజానకి నాయక
ఎన్‌సీఎస్	: అర్జున్ రెడ్డి

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3
నేనే రాజు నేనే మంత్రి, అర్జున్ రెడ్డి, వివేకం, జయజానకి నాయక, లై, ఆనబెల్, ఆనందో బ్రహ్మ, ఎ జెంటిల్‌మెన్, వివిపి - 2

గ్రామ పంచాయతీలకు..

కార్యాలయాలు మంజూరు చేయండి

● పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి



మాట్లాడుతున్న మామిడి అప్పలనాయుడు

దాసన్నపేట: గ్రామ పంచాయతీలకు కార్యాలయాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు వెంటనే గ్రామ పంచాయతీ కార్యాలయాలను మంజూరు చేయాలని పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం చాంబర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ నిధులు మ్యాచింగ్‌తో గ్రామ పంచాయతీలకు కార్యాలయాలు లేని అన్ని గ్రామాలకు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. జిల్లాల్లో 928 గ్రామ పంచాయతీలకు గాను 400 గ్రామాలకు కార్యాలయాలు లేక పంచాయతీ పాలనకు ఇబ్బంది అవుతుందన్నారు. గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. గతంలో మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు చాంబర్ నుంచి వినతి పత్రం ఇవ్వగా అన్ని గ్రామాలకు కార్యాలయాలు మంజూరు చేయడానికి హామీ ఇచ్చారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి నిధులతో రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలు చేస్తే కార్యాలయ మంజూరులో రాజకీయాలు చేయడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి రంగారావు తక్షణమే అన్ని గ్రామాలకు రాజకీయాలకు అతీతంగా పంచాయతీ కార్యాలయం మంజూరు చేయాలని లేని పక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈసమావేశంలో చాంబర్ ప్రతినిధులు రాంబాబు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు అధికార పార్టీ వెన్నుదన్ను

● వైసీపీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల ధ్వజం



సమావేశంలో మాట్లాడుతున్న కోలగట్ల

దాసన్నపేట : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ రౌడీషీటర్లను ప్రోత్సహిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తుందని వైసీపీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల, కాకినాడలో అధికారపార్టీ ధనాన్ని ఖర్చుచేసి ఎన్నికల్లో నెగ్గాలని ప్రయత్నిస్తుందన్నారు. నంద్యాలలో ఎ.వి.కృపారెడ్డి అరాచకాలను నియంత్రించకపోతే ప్రశాంతమైన కర్నూలు జిల్లాలో ఫ్యాక్షన్ పడగ విప్పే ప్రమా దం ఉందని తెలిపారు. అభిరుచి మధు కత్తితో రోడ్డు మీద అలజడి చేసినప్పటికీ అతనిని అరెస్టు చేయకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాల్సిన ప్రభుత్వం రౌడీషీటర్లుకు, దుర్మార్గులకు అండగా ఉంటుందన్నారు. జూలై, ఆగస్టు నెలలో ప్రభుత్వ పరిపాలనను గాలికి వదిలి ముఖ్యమంత్రి, మంత్రులు నంద్యాల, కాకినాడ ఎన్నికల పైనే దృష్టి కేంద్రీకరించి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. సోమవారం నంద్యాలలో జరిగే ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాల న్నారు. ఈసమావేశంలో వైసీపీ నాయకులు బొద్దాన అప్పారావు, ఆశపువేణు, నడిపేన శ్రీని వాసరావు, బంగారు నాయుడు, బాలబ్రహ్మారెడ్డి, బోడిసింగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూతనందించండి

మోసానిక్ నికోపాలిస్ బ్రదరన్ వర్షిపుల్ మాస్టర్ మాటూరు మురళీకృష్ణ

దాసన్నపేట: పేద విద్యార్థులు చేయూత నందిస్తే విద్యావంతులై దేశపురోభివృద్ధికి దోహదపడతారని మోసానిక్ నికోపాలిస్ బ్రదరన్ వర్షిపుల్ మాస్టర్ మాటూరు మురళీ కృష్ణ తెలిపారు. పట్టణంలోని మెసానిక్ నికో పాలిస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం పట్టణం లోని ఎరుకల పేటలో ఉన్న పురపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు, బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాటూరు మురళీకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛంధ సంస్థలు అందజేస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతిభగల విద్యార్థులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెసానిక్ ప్రతినిధులు బ్రదరన్ ఎఆర్ నరసింగరావు, బి సూర్యకాళీరావు, కాపుగంటి రవి, జిఎస్ గుప్త, గాడె ప్రభాకర్, ఎ శ్రీనివాస్‌లతో పాటు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులు స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యనందించడమే మాన్సాస్ ట్రస్ట్ లక్ష్యం

● సునీలాగజపతిరాజు

దాసన్నపేట : పేద విద్యార్థులకు విద్యనందించడమే మాన్సాస్ ట్రస్ట్ లక్ష్యమని మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు సతీమణి సునీలా గజపతి రాజు అన్నారు. శనివారం పూల్‌భాగ్‌లోని ఎంఆర్‌పిజి కళాశాలలోని బాలుర వసతి గృహానికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై సునీలా ఆనందగజపతి, మాన్సాస్ ట్రస్ట్ సభ్యురాలు అధితి గజపతిరాజులు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. తమ ట్రస్ట్ అందిస్తున్న సేవలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంతో మంది విద్యార్థులు తమ విద్యా సంస్థలలో చదివిన విద్యార్థులు ఎంతో మంది ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు. వారిని అనుసరించి ప్రతి ఒక్కరూ ఆ స్థాయికి వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాన్సాస్ విద్యా సంస్థల కరస్పాండెంట్ డి.ఆర్.కె. రాజు, కళాశాల డైరెక్టర్ భాస్కరరెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్‌శంకర్, లక్ష్మిపతిరాజు, పి.ఎల్‌పి. రాజు, అసిస్టెంట్ ఇంజినీర్ పి.వి.ఎన్ రాజుతో పాటు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాలుర వసతి గృహానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

వృద్ధులకు గుర్తింపు కార్డులు పంపిణీ

దాసన్నపేట : పట్టణంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శనివారం అప్పిలేట్ ట్రిబ్యునల్ ప్రతినిధులు టి.బలరాం నాయుడు, జి.గౌరినాయుడు, జి.సుభద్రమ్మ తదితరులకు సీనియర్ సిటిజన్ ప్రతినిధి చదలవాడ ప్రసాద్, పేనల్ అడ్వకేట్ పి.వి. వరలక్ష్మిలు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మానవనరుల శాఖ వారి ఆదేశాల మేరకు వయోవృద్ధులకు ఆధార్‌కార్డు అనుసంధానం చేస్తూ స్మార్ట్ గుర్తింపు కార్డులు పంపిణీ చేసి వయోవృద్ధుల ఆరోగ్య నిమిత్తమై ఈ కార్డులు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్డుల్లో ఉపయోగించుకునేందుకు గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రచారం నిర్వహించి ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

వాడవాడలా మండపాల్లో కొలువుదీరిన గణనాథులు


భార్గవ అపార్టుమెంట్సు వద్ద ఊయల ఊగుతున్న వినాయకుడు

విజయనగరం టౌన్: ఆది దేవుడు.. వినాయక చవితి ఉత్సవాలు విజయనగరం పట్టణంలో శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో స్వచ్ఛంద సంస్థలు, పలు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపాలలో గణనాథులు కొలువుదీరారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు వ్యాపార, వాణిజ్య సంస్థలు ఇలా అన్నింటా వినాయకుని పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. విజయనగరం మున్సిపాలిటీ, స్పార్క్స్, పర్యావరణ పరిరక్షణ సమితితో పాటు పలు సంస్థలు విస్తృతంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడంతో పాటు, మట్టి విగ్రహాలను వినియోగించాలని పిలుపునివ్వడంతో పట్టణంలోని 80 శాతం మంది మట్టి వినాయక విగ్రహాలనే వినియోగించారు.

● **ప్రభుత్వ సంగీత కళాశాలలో..**

మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాలలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కళాశాల ప్రిన్సిపాల్ బి.అనురాధ పరుశురాం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. నాదస్వరం, డోలు విద్యార్థులచే నాదస్వర కచేరి ఆకట్టుకుంది. విజయనగరం బ్రదర్స్ గాత్ర సంగీతంతో పాటు వంకాయల శృతి సారణి, ఎం.రమ్య, ఎం.సూర్యప్రసాద్‌రావు, పప్పు జ్ఞానదేవ్, జి.వెంకటరావు, బిడి శ్రీనివాస్ శర్మల కచేరి అలరించింది.

● **పలు వార్డులలో..**

కొత్తపేట, యాదవవీధిలో సిద్ధివినాయక యూత్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వామి వారికి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు చేయనున్నారు. అరుంధతి నగర్ యువజన సేన ఆధ్వర్యంలో అరుంధతి నగర్‌లో గణపతి నవరాత్రులు ప్రారంభమయ్యాయి. సేన అధ్యక్షుడు టి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కుంకుమార్చన, దీపారాధన, అన్న సమారాధన జరిగింది. శనివారం స్వామి వారికి ఐదు రకాల ప్రసాదాలతో నివేదన చేశారు. వీటీ అగ్రహారం బీసీ కాలనీలో మజ్జులవీధిలో కాటవీధి బెస్తాకాలనీలో, చవితి వేడుకలు ప్రారంభమయ్యాయి. శనివారం కుంకుమార్చన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు పి.వరప్రసాద్‌తో పాటు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.


సిఎంఆర్ ప్రాంగణంలో ఏర్పాటైన గణపతి

● **బాలాజీ మార్కెట్‌లో..**

బాలాజీ హోల్‌సేల్ వస్త్ర మార్కెట్‌లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 21 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

● **ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

సిటీ బస్టాండ్ వద్ద వినాయక స్వామి ఆలయం, అయ్యన్నకోనేరు దక్షిణ గట్టు, కంటోన్మెంట్‌తో పాటు, పలు వినాయక ఆలయాల్లో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు పూజాది కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

● **మట్టి గణపతికి ప్రత్యేక పూజలు**

దాసన్నపేట : మట్టి గణపతికి పూజలు చేయడం శ్రేష్టమని రింగురోడ్డు నారాయణ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్. చంద్రమౌళి అన్నారు. శనివారం ఉదయం పాఠశాలలో విద్యార్థులచే ప్రత్యేక పూజలు చేయించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సముద్రాల గిరిజా ప్రసన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ వెంకటేశ్వర రాయల్ అపార్ట్‌మెంట్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఏరాక్షాటు చేసిన సినీ సంగీత విభావరిలో చిన్నారుల నృత్యప్రదర్శన అలరించింది. ఈ సందర్భంగా ఎస్‌విడి ఆర్కెస్ట్రా నిర్వాహకుడు ఎంఎస్‌డి ప్రసాద్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే కళలపట్ల శ్రద్ధ కనబరిస్తే ఆయా రంగాల్లో రాణిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, విజయరామకృష్ణ, వేణు, బాల బ్రహ్మానందం లతో పాటు, సినీ సంగీత విభావరి ప్రతినిధులు పుష్ప, సంధ్య, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని గుంటూరు వారి వీధిలోని బృందావనం అపార్టు మెంటు వాసులు శుక్రవారం గణనాథునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




బాలాజీ మార్కెట్‌లో గణనాథుడు


రైల్వే కాలనీలో గణపతికి పూజలు చేస్తున్న దృశ్యం


తోటపాలెంలో పూజలందుకుంటున్న వినాయకుడు


అమ్మవారి ప్రతిమతో సెట్


ఇందిరానగర్ వద్ద తపస్సు చేస్తున్న వినాయకుడు

గురజాడ కుటుంబీకుల సమస్యలను పరిష్కరించండి

● **లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి**

దాసన్నపేట : గురజాడ కన్యాశుల్కం 125ఏళ్ల ఉత్సవం జరపడం అభినందనీయమని, అయితే గురజాడ జయంతి, వర్ధంతి సభల్లో పాలకులు ఇచ్చిన హామీలు మరచి కుటుంబీకులు సమస్యలు పరిష్కరించడం లేదని లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ డిమాండ్ చేశారు. కుటుంబీకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురజాడ ఇంటిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా టీడీపీ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన గురజాడ పేరు పైన ఆడిటోరియం, గురజాడ ఇంటిని మ్యూజియంగా మారుస్తామని టీడీపీ నాయకులు చెప్పిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. నేటికి కుటుంబీకులు సమస్యలు పరిష్కరించలేదని మంచి విలువైన స్థలం వారి నుంచి తీసుకుని పిచ్చిమొక్కలతో ఉన్న పనికిరాని స్థలం వారికి కట్టబెట్టారని విమ ర్శించారు. ఈ నెల 28న రజిత పలక ప్రతి ష్టాపన ఉత్సవం మేళా అవుతుందని కన్యాశుల్కం 125 ఏళ్ల సందర్భంగా పూర్తిస్థాయి నాటకాన్ని ప్రదర్శిస్తునే అనేక కార్యక్రమాలు విజయనగరంలో ఏర్పాటు చేయకుండా రజిత పలక పెట్టడాన్ని ఉత్సవం అని ప్రకటించడం విచిత్రంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానిక చేతగాక పోతే గురజాడ సాహిత్య సంస్థలకు చెప్పిన చేసి పెడతారని అన్నారు. ఇప్పటికైనా కేంద్రమంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పి.కోటేశ్వరావు, అప్పారావు, ఆదేశ్వరరావు, రాజారావు, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


గురజాడ ఇంటి వద్ద నిరసన తెలియజేస్తున్న భీశెట్టి

హుద్‌హుద్ బాధితులకు ఇళ్లు ఇవ్వండి

● **సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు**

దాసన్నపేట: హుద్‌హుద్ తుఫాన్‌లో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. శనివారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 30ఏళ్లుగా 22 మంది నివాసం ఉంటున్నారని ఆధార్, రేషన్‌కార్డులు ఉన్నాయని అన్నారు. వీరంతా రోజుకూలీ చేసుకుని బతుకుతున్నారని, ప్రస్తుతం ప్రభుత్వ ఎన్టీఆర్ పథకంలో ఆరు లక్షలకు ఇళ్లు కట్టించి ఇస్తామని నెలకి రూ.3వేల చొప్పున 20ఏళ్లు కట్టమని చెప్పారన్నారన్నారు. రోజు కూలీ తెచ్చుకునే వారు నెలకు మూడువేల ఎలా రూపాయలు కడతారని ప్రశ్నించారు. సొంతిళ్లు ఉచితంగా కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం ప్రతినిధులు , బాధితులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న సీపీఎం ప్రతినిధులు